ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక

Regd. No. M 4479



4 అణాలు 25-7-'51

శ్రీమద్భగవద్గీత

వ్యాఖ్యాత: శ్రీ కాశీనాధుని నాగేశ్వరావుగారు



ఆరవ ముద్రణము

సంస్కృతమూలము, తెలుగున టీకాతాత్పర్య విశేషార్థ
వివరణములు గల 400 పుటల గ్రంథము గీతాధ్యయన
పరులకు మిక్కిలి ఉపయుక్తమైనది



★

ఖద్దరు బైండు

వెల రు:4-0-0 లు.

తపాలాఖర్చు రు 0 10 0

★

ఆంధ్రగ్రంధమాల

పోస్టుబాక్సు **212,** మదరాసు **1.**

ఆంధ్రపత్రిక

సంవత్సరచందా రు. 12-0-0 విడిపత్రిక 4 అణాలు	ప్రతి బుధవారము ప్రకటింపబడును **Founder: K. NAGESWARA RAO**	సంపుటము **43** సంచిక **45** **25-7-51**

ఖర సంవత్సర ఆషాఢ బహుళ సప్తమి బుధవారము

విషయానుక్రమణిక

25 జూలై 1951

ముఖచిత్రం: "కాలీఘట్" చిత్రంలో బీనారాయ్

కిద్వాయ్ రాజీనామా!

★

కేంద్ర ప్రభుత్వ తంతి తపాలా శాఖా మంత్రిగా ఉంటున్న రఫీ అహమ్మద్ కిద్వాయి 18 తేదీన తమ మంత్రిత్వానికీ కాంగ్రెసు సభ్యత్వానికీ రాజీనామా ఇచ్చారు ఈయనతోపాటే కాందిశీక శాఖామంత్రి అజిత్ ప్రసాద్ జైన్ కూడా తమ మంత్రిపదవికీ, కాంగ్రెసు సభ్యత్వానికీ రాజీనామా ఇచ్చారు

కాంగ్రెసు ప్రతిపక్షీయులైన కృపలానీ ప్రభృతులతో ఏనాడో చేరిన కిద్వాయ్ ఇవాళ కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా ఇవ్వటంలో ఆశ్చర్యంఏమీ లేదు ఇన్నాళ్లు రాజీనామా ఇవ్వక పోవటమే అందరినీ ఆశ్చర్యపరిచింది బెంగుళూరు నిర్ణయాలు తన రాజీనామాకు ప్రత్యామ్నాయం సూచిస్తాయనే విశ్వాసంతోనే కిద్వాయ్ ఆగారన్నది స్పష్టం అటువంటప్పుడు బెంగుళూరు సమావేశంనుంచి ఆయన ఏమి ఆశించారు? ఆయనకు ఏవిధమైన ఆశాభంగం కలిగింది? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకున్నట్టయితే కాంగ్రెసులోనుంచి విడిపోయేవారి మనస్తత్వం వెల్లడికావటమేగాక, వీరిపట్ల ప్రజలకు సానుభూతికూడా లేకుండా పోయే అవకాశం ఉన్నది

నెహ్రూ కోరికపై తమ మంత్రిత్వ పదవులకు చేసిన రాజీనామాలను ఉపసంహరించుకొంటూ కిద్వాయ్ జైన్‌లు 21 తేదీన చేసిన సంయుక్త ప్రకటనలో, కాంగ్రెసు ప్రజాస్వామిక విధానాలను అనుసరించటం లేదనీ, కాంగ్రెసు సిద్ధాంతాలన్నిటికీ వ్యతిరేకి అయిన టాండన్ అధ్యక్షుడుగా ఉండటమే అందుకు నిదర్శనమనీ అన్నారు టాండన్‌పట్ల అసంతృప్తి గలవారు కాంగ్రెసు వర్గాలలో చాలామంది ఉండవచ్చు ఆయన అధ్యక్షతపట్ల తీవ్రమైన అసమ్మతి కాంగ్రెసు వర్గాలలో చెలరేగినట్లయితే నాసిక కాంగ్రెసు సమావేశంలోనే కల్లోలం సాగిఉండేది అటువంటి దేమీ జరగలేదు కాంగ్రెసు సంస్థలో ప్రజాస్వామిక శక్తులుండబట్టే టాండన్ అధ్యక్షుడైనా, మరొకరు అధ్యక్షుడైనా పార్టీ జీవితం సాఫీగా జరిగిపోతున్నది కాంగ్రెసు అనుసరించే ప్రజాస్వామిక విధానాలకు అధ్యక్షుడి మనస్తత్వాన్ని కొలతబద్దగా ఉపయోగించటం బంగారంమీద గీటురాయిని పరీక్షించటం లాటిది

ఒకవేళ బెంగుళూరులో కార్యవర్గం మార్పు చెందిఉండి, టాండన్ తన అధ్యక్ష పదవికి రాజీనామా ఇవ్వటం జరిగి, ఆ పదవి నెహ్రూ స్వీకరించటం సంభవించినట్లయితే కిద్వాయ్‌వంటివారు కాంగ్రెసు కార్యవర్గంలో ప్రజాస్వామిక పద్ధతులు అమలు జరుగుతున్నట్టు భావించి ఉండేవారేమో కాని ఇంతకంటె హాస్యాస్పదం మరొకటి ఉండదు కార్యవర్గంలోనూ, కేంద్ర ఎన్నికల సంఘంలోనూ మార్పులు చేసే ఆలోచన విరమించుకుని, కాంగ్రెసునుండి వెళ్ళిపోయినవారిని తిరిగి రమ్మని ఆహ్వానించే నిర్ణయం బెంగుళూరులో జరిగిన మీదట, కిద్వాయ్ ఆ నిర్ణయాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ దాన్ని పాటించి వెళ్లేవారుకూడా మానుకోరని చెప్పారు తన పక్షానా, తన అనుయాయుల పక్షానా ఆయన ఆ మాట చెప్పిఉంటారు

ఇంతకూ కిద్వాయ్ రాజీనామాకు గల ఆదర్శయుత కారణాలేవో తెలియరాలేదు అందుచేత అవి వ్యక్తిగతమైన కారణాలే అయిఉండాలి ఇటువంటి రాజీనామాలు కాంగ్రెస్ దౌర్బల్యాన్ని రుజువు చేయజాలవు కనకనే బెంగుళూరు సమావేశం ఎట్టి వడిదుడుకులు లేకుండా నాసిక మహాసభలాగే ప్రశాంతంగా ముగిసింది

కిద్వాయ్, జైన్‌లను మంత్రి పదవులను నిర్వహించమని కోరటంలో నెహ్రూ దౌర్బల్యం గాని, కాంగ్రెస్ దౌర్బల్యం గాని, ద్యోతకం కావడం లేదు సమర్థులైన కాంగ్రెసేతరులను బాధ్యతగల స్థానాలలో ఉంచటానికి నెహ్రూ గాని, కాంగ్రెసు అధిష్ఠానవర్గంగాని ఎన్నడూ ఎట్టి అభ్యంతరము చెప్పియుండలేదు

పాకిస్తాను ఆత్మరక్షణ!

పాకిస్తానుకు ఘోర ప్రమాదం ఏర్పడింది! ఇండియా సేనలు ఇండియా సరిహద్దుకు పది మైళ్ల దూరంలో ఉన్నట్లు పాకిస్తాను అధికారులు పసికట్టారు! పాకిస్తాను సేనలు పాకిస్తాను సరిహద్దులో కేంద్రీకరించబడినా అవి రెండువందల అరవై ఒక్కసారి తమ సరిహద్దులు దాటి వచ్చినా అందులో ఏమీ లేదు అదంతా పాకిస్తాను ఆత్మరక్షణార్థమే ప్రస్తుతం పాకిస్తాను గొప్ప రాజ్యాలతో పొత్తుచేస్తున్నది గనక, వాటివలెనే పాకిస్తాను కూడా తన ఆత్మను ఇతర దేశాల పొలిమేరలలో రక్షించవలసిన అవసరం ఏర్పడటం జరుగుతూ ఉంటుంది దానితోబాటు ఇండియా తన పొలిమేరలలోనే తన్ను తాను రక్షించుకోవటానికి వీల్లేకపోవటంకూడా-పాకిస్తాను పెద్దల దృష్టిలో- తప్పనిసరి అవుతుందని మనం ఊహించాలి!

పాకిస్తానుకు ఇండియా మొదటినుంచీ ప్రమాదాలు కలగజేస్తూనే ఉన్నదని పాకిస్తాను ప్రధాని నెహ్రూకు వ్రాసినలేఖలో వెల్లడి చేశాడు నేపాల్, జునాగడ్, హైద్రాబాదు మొదలైన చోట్ల పాకిస్తానుకు తృప్తి కలిగించే పాటి అరాజకాన్ని ఇండియా ఉండనివ్వలేదు కాశ్మీరును పాకిస్తాను కబళించి తద్వారా, పాకిస్తానుతో చేరాలన్న కాశ్మీరు ప్రజలవాంఛ ప్రపంచానికి చాటింపు కావటానికి ఇండియా అడ్డబడింది! కాశ్మీరురాజ్యాంగ పరిషత్తు ద్వారా కాశ్మీరు ప్రజల స్వయం నిర్ణయాన్ని ఇండియా ఆహ్వానించడం కూడా బహుశా ఈ తరగతికి చెందిన ద్రోహమే అవుతుందేమో!

ఇండియా రక్షణవ్యయం కిందటేడు కన్న ఈ యేడు పెరగటం పాకిస్తానుకుగల ప్రమాదానికి మరొక తార్కాణం! ఇండియా పాకిస్తానును మింగేస్తుందన్న భయం వారికి లేకుండా తొలగించాలంటే మనం చెయ్యవలసిందల్లా ఏమిటంటే

ముందు మన సైన్యాలను సరిహద్దునుంచి ఉపసంహరించి, పాకిస్తాను సైన్యాలు మన సరిహద్దులలోకి వచ్చి ఆత్మరక్షణచేసుకునే అవకాశం ఇవ్వాలి మన రక్షణవ్యయాన్నీ, రక్షణ బలాలనూ పాకిస్తానుకు తృప్తికలిగే ప్రమాణానికి తగ్గించుకోవాలి కాశ్మీరు గురించిన వివాద ఇండియా పాకిస్తానుల మధ్య పరిష్కారం కాని పక్షాన-కాకుండా చూసే పూచీవారిదే! - మధ్యవర్తికి - అనగా, ప్రస్తుతం పాకిస్తానకు మద్దతుగా ఉన్న అమెరికా, బ్రిటను, తదితర కామన్వెల్తు రాజ్యాలవారి నియామకులకు వదలాలి పాకిస్తానులో "జహాద్" నినాదం ఎందుకు మారు మోగుతున్నదని మనం అడగరాదు తిండివేళకు తిండి దొరక్కపోతే "జూ"లో పులులూ, సింహాలూ అరిచినట్టుగా, కాశ్మీరు సమస్య తమకు అనుకూలంగా పరిష్కారమయేదాకా పాకిస్తాను ప్రజలు అట్లాగే అరుస్తూఉంటారు మీ దేశంలో విదేశీసైనిక సలహాదార్లు - ఆకిన్లెక్ మొదలైనవారు - చేస్తున్న తతంగమంతా ఏమిటని మనం ప్రశ్నించరాదు ఈపనులన్నీ మనం చెయ్యకపోయినామో ఇండియా పాకిస్తానుల మధ్యగల శాంతీ, తద్వారా ప్రపంచ శాంతీ భగ్నమవుతాయి!

డైరీ

ఆదివారం, జూలై 15

కాంగ్రెసు ఆదర్శాలతో ఏకీభవించే వారెవరైనా ఆ సంస్థలో చేరవచ్చునని, ఇటీవల రాజీనామాలిచ్చిన సభ్యులుకూడా తిరిగి చేరవచ్చునని బెంగుళూరు ఏ ఐ సి సి సమావేశం తీర్మానించింది కాంగ్రెస్ కార్యవర్గాన్ని పునర్నిర్మించే యత్నాలు విరమింప బడినవి

—ఐక్యరాజ్య ప్రతినిధులు, కమ్యూనిస్టు ప్రతినిధులు, కేసాంగ్‌లో తిరిగి యుద్ధవిరమణ చర్చలు ప్రారంభించారు కేసాంగ్‌కు చుట్టూ 5 మైళ్ళ ప్రాంతాన్ని తటస్థంచేయడానికి కమ్యూనిస్టు లంగీకరించారు

—ఆంగ్లో-పర్షియన్ పెట్రోలు తగాదాపై చర్చలు జరపడానికి ట్రూమన్ ప్రతినిధియైన ఎవరెల్ హారిమన్ టెహరాన్‌కు వచ్చారు ఆయన రాక సందర్భంలో టెహరాన్‌లో బ్రహ్మాండమైన ఆంగ్లో-అమెరికన్ వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి

—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు తమ రాజీనామాను ఉపసంహరించుకున్నారు

పాకిస్తాను ఇండియాతో మాట్లాడే భాష చూసినట్లయితే అది అల్పదేశాలు పెద్ద దేశాలపట్ల వాడే భాషకాదు, అవతల ఇంకొక బలమైన దేశం ఉండి పలికిస్తే పలికే భాషే కొంత కాలంక్రితం జర్మనీ అండచూసుకుని ఫిన్లాండు రష్యాపట్ల ఇట్లాగే ప్రవర్తించింది పాకిస్తాను అచ్చగా స్వశక్తిమీదే ఆధారపడి ఇండియాపైకి కాలు దువ్వుతున్నదనటం కలలో విషయం అదీకాక తమ జీవితాలతో పూర్తిగా అసంతృప్తులైఉన్న పాకిస్తాను ప్రజలకు బాహ్య శత్రువులను చూపే బాధ్యత పాకిస్తాను అధికారులపై ఉన్నది ఆ ధర్మాన్నే వారు నిర్వర్తిస్తున్నారు ★

—భారతదేశానికి గల సైన్యంలో నూటికి 90 వంతులు పాకిస్థాన్ సరిహద్దుల్లో కేంద్రీకరింప బడినట్లు పాకిస్తాన్ ప్రధాని లియాకతాలీఖాన్ ఆరోపించారు ఈ సమాచారాన్ని తాను భద్రతామండలికి, ఇతర మిత్రదేశాలకు తెలిపాననీ, భారత ప్రధానికికూడా ఆక్షేపణ తెలిపాననీ కూడా ఆయన చెప్పారు

—కాశ్మీర్‌లో జనవాక్య నిర్ధారణ జరిపేముందు కాశ్మీర్ సంస్థానాన్ని ఏకఖండంగా చేసి తీరాలని షేక్ అబ్దుల్లా బెంగుళూరులో పునరుద్ఘాటించారు

—రష్యన్ సోషలిస్టు రిపబ్లిక్ ప్రజలు యుద్ధానంతర పంచవర్ష ప్రణాళికను అనుకున్న దానికంటె ఎక్కువ పూర్తిచేశారని, అయితే వస్త్రపరిశ్రమ మాత్రం ప్రణాళిక పరిమితి నందుకోలేక పోయిందని, ప్రజోపయోగ వస్తువులు అధికంగా తయారైనా వాటి నాణ్యత ప్రజలకు నచ్చలేదని మాస్కో రేడియో ప్రకటన

—కొరియాలో యుద్ధవిరమణ జరిగితే వియట్‌నాంకు ప్రమాదం ఏర్పడుతుందనే భయంతో వియట్‌నాం అధిపతి బావోడై రక్షణ కవసరమైన సర్వ సన్నాహాలు చేయడానికి తన ప్రభుత్వాని కనుమతి ఇచ్చాడు

—మహారాష్ట్ర, బొంబాయి ప్రాంతాలకు చెందిన రైతు కార్మికపార్టీ, కమ్యూనిస్టులు, వామపక్ష సోషలిస్టులు పూనాలో సమావేశమై రాబోయే ఎన్నికల్లో ఏకమై కాంగ్రెసుతో పోటీచెయ్యాలని నిశ్చయించారు

సోమవారం, జూలై 16

లెబనాన్ మాజీప్రధాని రియద్ ఎల్ సోల్‌ను సిరియన్ జాతీయపార్టీసభ్యులెవరో జోర్డన్‌రాజధానియైన అమ్మాన్‌లో హత్యచేశారని వార్త

—ఐక్యరాజ్య సమితి అధ్యక్షుడు నస్రుల్లా ఎంతెజామ్ కొరియన్ పరిస్థితిపై భారతప్రతినిధి బి ఎన్ రావుతో సంప్రదించారు

—రైల్వే సమ్మె జరిగేపక్షంలో రాకపోకలకు, రవాణాకు ఆటకం జరుగకుండా తగినకట్టుదిట్టాలు చెయ్యవలసిందని రైల్వే శాఖమంత్రి గోపాలస్వామి అయ్యంగార్ వివిధరైల్వేల మేనేజర్లకు తాఖీగులు పంపారు

—పాకిస్థాన్‌పై ఇండియా దురాక్రమణ ఎన్నటికీ చెయ్యదనీ, పాకిస్థాన్ గనక దురాక్రమణ చేస్తే తాము ఎదుర్కొని తీరుతామని పండిట్ నెహ్రూ ప్రకటించారు పాకిస్థాన్ ప్రధాని భారతసైన్య కేంద్రీకరణను గూర్చి చేసిన ఆరోపణ నాయన తీవ్రంగా ఖండించారు

—పంజాబు, పాటియాలా - పంజాబ్ సంస్థానసమాఖ్య, హిమాచల ప్రదేశ్‌లలో నూతనంగా వామపక్ష సోషలిస్టుపార్టీ ఒకటి ఏర్పడిందని, ఇది ఎన్నికల్లో పాల్గొంటుందనీ, శ్రీమతి అరుణా అసఫాలీ ప్రకటించింది

—బెల్జియంరాజు లియొపోల్డు రాజ్య పరిత్యాగంచేసి, కుమారుడైన బోద్వాన్‌కు రాజ్యం అప్పగించారు

—యు పి బీహారులలో జమీందారీ రద్దుశాసనాన్ని ఒక లేఖ జమీందారీలకు సంబంధించినంత వరకూ నిలుపుచెయ్యాలని సుప్రీంకోర్టు ఆజ్ఞాపించింది రాజ్యాంగ సవరణచట్టం అక్రమమని ఆజమీందార్లు పెట్టిన పిటీషన్లపై విచారణ వాయిదా వేయబడింది

టెహరాన్‌లో ప్రదర్శనల సందర్భంలో పోలీసులకు, ప్రదర్శనదారులకూ పెద్ద సంఘర్షణజరిగింది ఈ కారణం పురస్కరించుకొని పర్షియన్ ప్రభుత్వం టెహరాన్‌లో సైనికశాసనం ప్రకటించింది పెట్రోలు తగాదాపై బ్రిటన్‌తో సమాధానానికివస్తే పర్షియా పునర్నిర్మాణానికవసరమైన ఆర్థిక సహాయంచేస్తామని ట్రూమన్ ప్రతినిధి హారిమన్ వాగ్దానం చేశాడు

—కేసాంగ్‌లో కొరియాయుద్ధ విరమణకు సంబంధించి జరుగుతున్న చర్చలు ఫలోన్ముఖమయ్యే సూచనలు కనిపిస్తున్నాయని ఐక్యరాజ్య ప్రతినిధులు తెలిపారు ఈ చర్చలు తప్పక యుద్ధవిరమణకు దారి తీయగలవని తనవిశ్వాసమైనట్లు భద్రతామండలిలోని సోవియెట్ ప్రతినిధి జేకబ్ మాలిక్ చెప్పారు

—ఉత్తర అట్లాంటిక్ కూటమిలోని ఏ దేశమూ స్పెయిన్‌తో సన్నిహిత సంబంధం ఏర్పరచుకోడానికీ, స్పెయిన్‌ను ఆ కూటమిలో చేర్చుకోడానికి తాను వ్యతిరేకిస్తున్నానని బ్రిటన్ అమెరికాకు తెలియజేసింది

—ఈనెల 28 న గుంటూరులో ప్రకాశంగారిచే సమావేశం చేయబడుతున్న "ఆంధ్ర ప్రజాపార్టీ" అభిమానుల సభకు తాను హాజరుకాననీ, దానికి అసలు ఆంధ్ర ప్రజాపార్టీతో ఎలాంటి సంబంధం లేకపోవడమే కారణమనీ ఎన్ జి రంగా ప్రకటించారు

—ప్రజాపార్టీ సోషలిస్టు పార్టీ, ఫార్వర్డు బ్లాక్‌లతో కలిసిపనిచేయగలదని ప్రకాశం గారు వెల్లడించారు

మంగళవారం, జూలై 17:

సూయజ్ కాలువ ప్రాంతాన్ని ఈజిప్టు దిగ్బంధించకుండా చెయ్యాలనే ఒక తీర్మానపు ముసాయిదాను బ్రిటన్ భద్రతామండలి సభ్యులకు రహస్యంగా అందజేసింది

—కేసాంగ్‌లో జరిగేచర్చలు ఫలవంతమయ్యే సూచనలు మరింత ఎక్కువవుతున్నట్లు, చర్చలుస్నేహ వాతావరణంలో జరుగుతున్నట్లు తెలిసింది కేసాంగ్ తటస్థ ప్రాంతానికి దక్షిణాన కమ్యూనిస్టు సేనలు సమీకరింప బడుతున్నాయని వార్తలు తెలుపుతున్నాయి

—తూర్పు పాకిస్థాన్‌కుగల 800 మైళ్ల పొడవైన సరిహద్దు అంతటా పాకిస్థాన్ సేనలు కొంతకాలంగా సమీకరించ బడుతున్నాయని నమ్మదగిన వార్తలు తెలుపుతున్నాయి

లియాకతాలీఖాన్ ఆరోపణను భారత మంత్రివర్గం చర్చించి, దానిక నెహ్రూ తయారుచేసిన సమాధానం పాకిస్థాన్‌కు పంపించింది

—భాషాప్రయుక్త రాష్ట్రాలను సమర్థించేవారు త్వరలో పండిట్ నెహ్రూను కలుసుకొని మాట్లాడతారని కళా వెంకట్రావుగారు ప్రకటించారు

—తంతి, తపాలాశాఖమంత్రి రఫీ అహ్మద్ కిద్వాయ్ రక్షణార్థశాఖ స్టేట్ మంత్రి అజిత్ ప్రసాద్ జైన్‌గార్లు తమ పదవులకు రాజీనామా లిచ్చారు వీరిరువురు, పార్లమెంటు సభ్యులైన బాలకృష్ణశర్మగారూ కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వానికికూడా రాజీనామా లిచ్చారు.

—తూర్పు బెంగాల్‌నుండి అసంఖ్యాకంగా శరణార్థులు వచ్చి వేస్తున్నారని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి సి రాయ్ పునరుద్ఘాటించారు

—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం శ్రీబాగ్‌లో సమావేశమైంది ఆంధ్రదేశంలో కాంగ్రెసునుండి నిష్క్రమించిన వారిని కాంగ్రెసులోకి తిరిగి ఆహ్వానిస్తూ తీర్మానించబడింది.

—కర్ణాటక సంగీతాన్ని, నాట్యవిద్యనూ అభివృద్ధిచేసే సంకల్పంతో ఒక పరిషత్తు నేర్పరచాలని హైద్రాబాదులో సమావేశమైన మద్రాసు, మైసూరు, హైద్రాబాదు, తిరువాన్కూరు—కొచ్చిన్ రాష్ట్రాలప్రతినిధులు తీర్మానించారు

బుధవారం, జూలై 18:

మతయుద్ధాన్ని (జిహాద్) గూర్చి, ఇండియాపై యుద్ధాన్నిగూర్చి పాకిస్థాన్‌లో జరుగుతున్న విషప్రచారాన్ని ఆపుచెయ్యాలనీ, అప్పుడే ఉభయదేశాల స్నేహం దృఢమౌతుందని భారతప్రధాని పాకిస్థాన్ ప్రధానికి పంపిన తంతివార్తలో తెలిపారు

—రాబోయే దేశవ్యాప్త ఎన్నికలు జరుపవలసిన విధానాన్ని నిర్దేశిస్తున్న "ప్రజాప్రాతినిధ్య" బిల్లును అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్‌గారు ఆమోదిస్తూ సంతకం చేశారు

—పెట్రోలు తగాదా విషయంలో బ్రిటన్ పర్షియాలు రెండూ తమపట్టుదలలు విడవడానికి సుముఖంగాలేవని ట్రూమన్ ప్రతినిధి హారిమన్ భావిస్తున్నట్లు తెలిసింది అబడాన్ రిఫైనరీల మూసివేతకారణంగా, బ్రిటిష్ కంపెనీలు అమెరికన్ పెట్రోలు కంపెనీలనుండి పెట్రోలు కొనుక్కుంటున్నవి

—సోవియెట్ దురాక్రమణ ఒత్తిడి తనపై ఇప్పుడున్నంత ఎక్కువగా ఇదివరకెన్నడూ లేదని యుగోస్లావియా ఐక్యరాజ్య సమితికి తెలియజేసింది

—పశ్చిమయూరప్ రక్షణకు స్పెయిన్ చేయగల సహాయాన్నిగూర్చి జనరల్ ఫ్రాంకోతో చర్చలు ప్రారంభించామని, బ్రిటన్ ఫ్రాన్సులు ఇందుకు అంగీకరించకపోయినా కీలకావసరాలనుబట్టి తాము చర్చలు ప్రారంభించవలసి వచ్చిందని అమెరికా విదేశాంగ మంత్రి ఎచిసన్ చెప్పారు

—అతి శీఘ్రంగా ఆర్థికాభివృద్ధిని సాధించడం, సాంఘిక, ఆర్థిక అసమానతలను తొలగించడం, ఇవే భారత ప్రప్రథమపంచ వర్షప్రణాళిక లక్ష్యాలని ప్లానింగ్ సంఘ ఉపాధ్యక్షుడు గుల్జారీలాల్ నందా ప్రకటించారు

—కొరియాలోని విదేశ సైన్యాల ఉపసంహరణ విషయాన్ని ఎజెండాలో చేర్చాలా, వద్దా, అనేది కేసాంగ్‌లో ఎటూ తేలని సమస్యగా పరిణమించింది ఈవిషయం రాజకీయమైనది గనుక నిర్ణయంచేసే అధికారం తమకు లేదని ఐక్యరాజ్య ప్రతినిధుల వాదన

—కొత్త ఫ్రెంచి ప్రభుత్వాన్ని స్థాపించడానికి ఏడురోజులుగా చేస్తున్న ప్రయత్నాలను మారిస్ పెట్షే విరమించుకున్నాడు రాబర్టు షూమన్‌ను కోరగా ఆయన ప్రభుత్వస్థాపన తనవల్లగాదని నిరాకరించారు

—ప్రత్యేక రాజకీయ పార్టీగా ఏర్పడి ఎన్నికల్లో పోటీచేయడానికి మద్రాసు రాష్ట్ర చేనేత కార్మికుల సంఘ కార్యవర్గం నిడుబ్రోలు సమావేశంలో తీర్మానించారు

—కాశ్మీర్‌లో ఉత్తరపుకొసన పాకిస్థాన్ చేతుల్లో ఉన్న గిల్జిత్‌లో ఏక్షణంలోనైనా తిరుగుబాటు జరిగే సూచనలు కనిపిస్తున్నట్లు శ్రీనగర్‌కు వార్తలు వచ్చాయి

—పశ్చిమ రాజ్యాలతో సుహృత్సంబంధాలు నెలకొల్పుకునే ఉద్దేశ్యంతో మాస్కోనుండి కొత్తగా "న్యూస్" అనే ఇంగ్లీషుపత్రిక వెలువడుతున్నది

గురువారం, జూలై 19

ఐక్యరాజ్య కాశ్మీర్ ప్రతినిధి డా॥ ఫ్రాంక్ గ్రాహం పాకిస్థాన్ ప్రతినిధులతో అధికారయుత చర్చలు ప్రారంభించారు

—పశ్చిమ యూరప్ రక్షణలో సహకరించడానికి జనరల్ ఫ్రాంకో సిద్ధంగా ఉన్నట్లు అమెరికన్ నౌకాశాఖ ఎడ్మిరల్ ఫారెస్టు షెర్మన్ అట్లాంటిక్ సర్వసేనాని ఐసెన్‌హోవర్‌కు తెలియజేశారు

—తెలంగాణా కమ్యూనిస్టులకు, హైదరాబాదు ప్రభుత్వానికి రాజీకుదర్చటానికి కమ్యూనిస్టుపార్టీ నాయకులైన ముజఫర్ అహ్మద్, జ్యోతిబాసు, ఎ కె గోపాలన్ గార్లుచేసే ప్రయత్నాలపై వ్యాఖ్యానిస్తూ హైద్రాబాదు ముఖ్యమంత్రి వెల్లోడీగారు "కమ్యూనిస్టులు దౌర్జన్య విధానాన్ని ఆచరణలోకూడా విరమిస్తేనేగాని రాజీసాధ్యం కాదని" స్పష్టంచేశారు

(48-వ పేజీ చూడండి)

45

గ్రుక్నియో తరవాత వృత్తాంతాన్ని ఈవిధంగా చెప్పాడు:

"నగలవర్తకుడు లోపలికివచ్చి అనుమానంతో చుట్టూ కలయచూశాడు కాని అనుమానానికి ఆధార మేమీ కనబడ లేదు 'నేను వెళ్ళి వెళ్ళగానే మళ్లీ డబ్బంతా లెక్క బెడుతున్నట్టున్నారు నేను సరిగ్గా ఇచ్చానో లేదో అనుమానపడుతున్నారా?' అన్నాడు

లేదు, లేదు అన్నాడు కాదరూస్ 'అందుకు కాదండి మా కింతధనం అకస్మాత్తుగా అనుకోనట్లు వచ్చేసరికి మా కళ్లు మేమే నమ్మలేకుండా ఉన్నాం మరికొంతసేపు ఆ ధనాన్ని ముందుపరుచుకుని చూస్తేకాని నమ్మకం కలిగేలాగ లేదు ఇదంతా కలకాదని ధృఢపరుచుకుంటున్నాం అంతే'

నగలవర్తకుడు నవ్వాడు 'మీయింట్లో ఇంకెవరైనా అతిథు లున్నారా?'

'ఈయింట్లో మేం తప్ప ఇంకెవరూ లేరు ప్రయాణీకు లెవరూ మా హోటల్లో బస చెయ్యరు దగ్గరలోనే బస్తీ ఉంది అక్కడే ఉండిపోతారు కాని ఇక్కడెవరూ బసచెయ్యరు'

'అయితే నావల్ల మీకు ఇబ్బంది కలుగుతుందేమో'

'అబ్బే లేదండి' అంది రాడెల్ కొద్దిదర్పంతో మా పేద కొంపలో ఒక్క రాత్రి మీరు తలదాచుకున్నంతమాత్రాన్ని మా కే బాధా ఉండదులెండి' అంది

'అయితే నా పడక్కి ఈ కొత్త ఇంట్లోనూ ఎక్కడ డాగా చేస్తారు?'

'మిద్దెమీద గదిలో'

'అది మీరు పడుకునేది కాదూ?'

'ఫరవాలేదండి, పక్కనున్న మరొక గదిలో మాకింకో పడక ఉంది'

కాదరూస్ నిశ్చేష్టుడై భార్యవంక చూశాడు నగలవర్తకుడు మెల్లిగా గాడిపొయ్యిపక్క చేరి ఒళ్లు కాచుకుంటున్నాడు రాడెల్ భోజనానికి ఏర్పాట్లు చేస్తోంది కాదరూస్ ధనం తీసి తోలుసంచిలో దాచి గుండెలు కదుముకుని సావడిలో పచార్లు చెయ్యనారంభించాడు కాదరూస్ మాటిమాటికీ వర్తకుని వంక పరకాయించి చూస్తున్నాడు

'ఇదుగో, మీ భోజనం మేజామీద పెట్టాను మీరు వచ్చి తినవచ్చు' అంది రాడెల్

నగలవర్తకుడు ఆమె వంక తిరిగి ఆశ్చర్యపడుతూ అడిగాడు! 'అయితే మీరిద్దరూ కూడా నాతో కలిసి భోజనం చెయ్యడంలేదా?'

'నేనీ రాత్రి భోజనం చెయ్యను' అన్నాడు కాదరూస్

'అయితే నేనొక్కడినేనా?'

'ఫరవాలేదండి మాకేంకావాలో కనుక్కుంటాం' అంది రాడెల్ డబ్బుతీసుకొని పెట్టేటప్పుడు కూడా ఆదరించి భోజనం పెట్టడం ఎరగని తన భార్య ఇప్పుడు చూపుతున్న ఆదరణకి కాదరూస్ విస్తుపోయాడు

కాదరూస్ మాటిమాటికీ భార్యవంక చూస్తున్నాడు. బైట గాలివాన మరింత ఉధృతమౌతోంది

'అదుగో విన్నారా,' అంది రాడెల్. 'నిజంగా మీరు తిరిగిరావడం మంచి పనయింది'

'ఏంచెప్తాం! తలదాచుకోడానికి ఈపాటి ఆశ్రయం లేని వాళ్లుకూడా ఉన్నారు కదా! వాళ్లని తల్చుకొని జాలిపడాలి అంతే' అన్నాడు వర్తకుడు.

'పాపం వాళ్లమాట చెప్పనక్కరేదు'

వర్తకుడు భోజనాని కుపక్రమించాడు కాదరూస్ మరింత జోరుగా పచారు చేస్తున్నాడు అతనికి తన అతిథిముఖం చూడ్డానికి సాహసం లేకుండాఉంది అతిథి భోజనం ముగియగానే కాదరూస్ వెళ్లి వీధితలుపు తెరిచాడు 'గాలివాన తగ్గిపోయినట్టుంది' అన్నాడు. కాని అతనిమాట కాదన్నట్టు ఒక తెరగాలీ జల్లూ విసురుగా ఇంటిలోకి కొట్టాయి ఉరుము భీకరంగా హుంకరించింది ఇల్లంత గజగజలాడిపోయినట్టయింది కాదరూస్ చేతిలో దీపం ఆరిపోయింది వొణికిపోతున్న చేతుల్తో తలుపులు మూసి మళ్లీ గడియవేశాడు రాడెల్ ఒక కొవ్వొత్తిదీపం వెలిగించింది కాదరూస్ బెదిరిపోయినట్లు గుడ్డివెలుగులోకూడా ఆమెకి కనపడింది 'పాపం మీరు అలసిపోయినట్టున్నారు' అంది వర్తకునితో 'పైన పక్క దులిపి చలవచేసిన బట్టలు పరిచివచ్చాను సరిగ్గా ఈ సావడికిపైనే ఉంది ఆగది వెళ్లి నిశ్చింతగా మీరు నిద్రపోవచ్చును.'

కాని వర్తకుడు కదల్లేదు గాలివాన తగ్గుతుందనే ఆశతో కొంతసేపు చూశాడు కాని తగ్గడానికి బదులు మరింత హెచ్చుతున్నట్లు తెలిసేసరికి నిరాశతో, ఇంక తప్పదనుకున్నట్లు వర్తకుడు మెల్లిగా మెట్లెక్కి వెళ్లాడు సరిగ్గా నేను ఆ మెట్ల కిందనే దాక్కున్నాను నా నెత్తిపైన కర్రమెట్లు విరిగి పడతాయన్నట్లున్నాయి రాడెల్ దృష్టి అతన్నే అనుసరిస్తున్నది కాదరూస్ చూడలేదన్నట్లు వెనక్కితిరిగి నిలబడి కళ్లు మూసుకున్నాడు

ఈ వివరాలన్నిటికీ ఇంత అర్థం ఉందని, నేను చూస్తున్న ఆక్షణంలో నాకు తోచనేలేదు అప్పటికి బాగా అలిసిపోయున్నాను గాలివాన తగ్గగానే వెళ్లిపోవా లనుకున్నాను ఆలోగా నిద్రపోవాలని మెల్లిగా నడుము వాల్చాను మిద్దెపైన వర్తకుని ప్రతిఅడుగూ చప్పుడువల్ల తెలుస్తూనే ఉంది పడక కిర్రుమంటూ నేఉంది నిద్రపట్టక దొర్లుతున్నాడనుకున్నాను నాకు కళ్లు మూతపడిపోతున్నాయి అనుమాన మేదీ లేనందువల్ల నిద్ర విదల్చుకోడానికైనా ప్రయత్నించలేదు ఆఖరిసారి సావడిలో చూశాను కాదరూస్ ఎత్తు కర్రపీట ఒ దానిమీద కూర్చుని రెండు చేతులా ముఖం కప్పుకున్నాడు రాడెల్ అవ

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

అలెగ్జాండర్ డ్యూమా

45

బెర్టక్సియో తరవాత వృత్తాంతాన్ని ఈవిధంగా చెప్పాడు :

"నగలవర్తకుడు లోపలికివచ్చి అనుమానంతో చుట్టూ కలయచూశాడు కాని అనుమానానికి ఆధార మేమీ కనబడ లేదు 'నేను వెళ్ళి వెళ్ళగానే మళ్లీ డబ్బంతా లెక్క బెడుతున్న ట్టున్నారు నేను సరిగ్గా ఇచ్చానో లేదో అనుమానపడు తున్నారా ?' అన్నాడు

లేదు, లేదు అన్నాడు కాడరూస్ 'అందు క్కాదండి మా కింతధనం అకస్మాత్తుగా అనుకోనట్లు వచ్చేసరికి మా కళ్లు మే మే నమ్మలేకుండా ఉన్నాం. మరికొంతసేపు ఆ ధనాన్ని ముందుపరుచుకుని చూస్తేకాని నమ్మకం కలిగేలాగ లేదు ఇదంతా కలకాదని దృఢపరుచుకుంటున్నాం అంతే '

నగలవర్తకుడు నవ్వాడు 'మీయింట్లో ఇం కెవరైనా అతిథు లున్నారా ?'

'ఈయింట్లో మేం తప్ప ఇం కెవరూ లేరు ప్రయాణీకు లెవరూ మా హోటల్లో బసచెయ్యరు దగ్గరలోనే బస్తీ ఉంది అక్కడే ఉండిపోతారుకాని ఇక్క డెవరూ బసచెయ్యరు '

'అయితే నావల్ల మీకు ఇబ్బంది కలుగుతుం దేమో '

'అబ్బే లేదండి ' అంది రాడెల్ కొద్దిదర్పంతో మా పేద కొంపలో ఒక్కరాత్రికి మీరు తలదాచుకున్నంతమాత్రాన్ని మా కే బాధా ఉండదులెండి' అంది

'అయితే నా పడక్కి ఈ కొత్త ఇంట్లోనూ ఎక్కడ జాగా చేస్తారు ?'

'మిద్దెమీద గదిలో'

'అది మీరు పడుకునేది కాదూ ?'

'ఫరవాలేదండి, పక్కమరొక గదిలో మాకింకో పడక ఉంది '

కాడరూస్ నిశ్చేష్టుడై భార్యవంక చూశాడు నగలవర్త కుడు మెల్లిగా గాడిపొయ్యిపక్క చేరి ఒళ్లు కాచుకుంటు న్నాడు రాడెల్ భోజనానికి ఏర్పాట్లు చేస్తోంది కాడరూస్ ధనం తీసి తోలుసంచిలో దాచి గుండెల కదుముకుని సావడిలో పచార్లు చెయ్యనారంభించాడు కాడరూస్ మాటిమాటికీ వర్తకుని వంక పరకాయించి చూస్తున్నాడు

'ఇదుగో, మీ భోజనం మేజామీద పెట్టాను మీరు వచ్చి తినవచ్చు' అంది రాడెల్

నగలవర్తకుడు ఆమె వంక తిరిగి ఆశ్చర్యపడుతూ అడి గాడు ! 'అయితే మీరిద్దరూ కూడా నాతో కలిసి భోజనం చెయ్యడం లేదా ?'

'నే నీ రాత్రి భోజనం చెయ్యను' అన్నాడు కాడరూస్

'అయితే నే నొక్కడి నేనా ?'

'ఫరవాలేదండి మాకేంకావాలో కనుక్కుంటాం' అంది రాడెల్ డబ్బుతీసుకొని పెట్టేటప్పుడు కూడా ఆదరించి భోజనం పెట్టడం ఎరగని తన భార్య ఇప్పుడు చూపుతున్న ఆదరణకి కాడ రూస్ విస్తుపోయాడు

కాడరూస్ మాటిమాటికీ భార్యవంక చూస్తున్నాడు. బైట గాలివాన మరింత ఉధృతమౌతోంది

'అదుగో విన్నారా,' అంది రాడెల్. 'నిజంగా మీరు తిరిగిరావడం మంచి పనయింది '

'ఏంచెప్తాం ! తలదాచుకోడానికి ఈపాటి ఆశ్రయం లేని వాళ్లుకూడా ఉన్నారు కదా ! వాళ్లని తల్చుకొని జాలిపడాలి అంతే' అన్నాడు వర్తకుడు.

'పాపం వాళ్లమాట చెప్పనక్కర్లేదు '

వర్తకుడు భోజనాని కుపక్రమించాడు. కాడరూస్ మరింత జోరుగా పచారు చేస్తున్నాడు అతనికి తన అతిథిముఖం చూడ్డా నికి సాహసం లేకుండాఉంద అతిథి భోజనం ముగియగానే కాడరూస్ వెళ్లి వీధితలుపు తెరిచాడు 'గాలివాన తగ్గిపోయి నట్టుంది' అన్నాడు. కాని అతనిమాట కాదన్నట్టు ఒక తెరగాలీ జల్లూ విసురుగా ఇంటిలోకి కొట్టాయి ఉరుము భీకరంగా హుంక రించింది ఇల్లంతా గజగజలాడిపోయినట్టయింది కాడరూస్ చేతిలో దీపం ఆరిపోయింది వొణికిపోతున్న చేతుల్తో తలుపులు మూసి మళ్లీ గడియవేశాడు రాడెల్ ఒక కొవ్వొత్తిదీపం వెలిగిం చింది కాడరూస్ బెదిరిపోయినట్లు గుడ్డివెలుగులోకూడా ఆమెకి కనపడింది 'పాపం మీరు అలసిపోయినట్టున్నారు' అంది వర్తకు నితో 'పైన పక్క దులిపి చలవచేసిన బట్టలు పరిచివచ్చాను సరిగ్గా ఈ సావడికిపైనే ఉంది ఆగది వెళ్లి నిశ్చింతగా మీరు నిద్ర పోవచ్చును.'

కాని వర్తకుడు కదల్లేదు గాలివాన తగ్గుతుందనే ఆశతో కొంతసేపు చూశాడు కాని తగ్గడానికి బదులు మరింత హెచ్చుతు న్నట్లు తెలిసేసరికి నిరాశతో, ఇంక తప్పదనుకున్నట్లు వర్తకుడు మెల్లిగా మెట్లెక్కి వెళ్లాడు సరిగ్గా నేను ఆ మెట్ల కిందనే దాక్కు న్నాను నానెత్తిపైన కర్రమెట్లు విరిగి పడతాయన్నట్లున్నాయి రాడెల్ దృష్టి అతన్నే అనుసరిస్తున్నది కాడరూస్ చూడలే దన్నట్లు వెనక్కి తిరిగి నిలబడి కళ్లు మూసుకున్నాడు

ఈ వివరాలన్నిటికీ "ఇంత అర్థం ఉందని, నేను చూస్తున్న ఆక్షణంలో నాకు తోచనేలేదు అప్పటికి బాగా అలిసిపో యున్నాను గాలివాన తగ్గగానే వెళ్లిపోవా లనుకున్నాను ఆలోగా నిద్రపోవాలని మెల్లిగా నడుము వాల్చాను మిద్దెపైన వర్తకుని ప్రతిఅడుగూ చప్పుడువల్ల తెలుస్తూనే ఉంది పడక కిర్రుమంటూనేఉంది నిద్రపట్టక దొర్లుతున్నాడనుకున్నాను నాకు కళ్లు మూతపడిపోతున్నాయి అనుమాన మేదీ లేనందువల్ల నిద్ర విదల్చుకోడానికైనా ప్రయత్నించలేదు ఆఖరిసారి సావ డిలో చూశాను కాడరూస్ ఎత్తు కర్రపీట ఒ దానిమీద కూర్చుని రెండు చేతులా ముఖం కప్పుకున్నాడు రాడెల్ అవ

సీతారామ్

కారాగారంలో నా జీవితం అప్పుడంత కష్టమనిపించలేదు విచారణ వాయిదా పడింది ఆ తరవాత భగవంతుని కృప వల్ల కాడరూస్ పోలీసులకు చిక్కాడు తన నేరాన్ని పోలీసుల సమక్షంలో ఒప్పుకున్నాడు కాడరూస్‌కి యావజ్జీవ కారాగారవాసశిక్ష విధించారు నన్ను విడుదల చేశారు "

"ఆతరవాతనే కాబోలు బుసోనీ నిన్ను నావద్దకు ఉద్యోగానికి పంపాడు ?" అన్నాడు మాంట్ క్రిస్టో

"అవునండి" అన్నాడు బర్టుక్సియో

"అక్రమ వ్యాపారంలో మళ్లీ చేరి జీవితం నాశనం చేసుకోవద్దని బుసోనీ సలహా ఇచ్చి నాకు మీవద్ద ఉద్యోగం చూపించారు నేను మీవద్ద చేరినతరవాత మీ కెన్నడూ మనస్సుకు కష్టం కలగనివ్వకూడదని ప్రయత్నించాను నాయత్నం ఎంతవరకూ ఫలించిందో మీరే చెప్పాలి "

"నాకు తృప్తి కలిగినమాట నిజమే కాని నీకు వొదిన ఉన్నట్లూ, పెంపుడు కొడుకొకడున్నట్లు ఎన్నడూ నాతో చెప్పలేదెందుకు ?"

"నాకథ ఇంకా చెప్పవలసినదుందండి నేను బుసోనీవద్ద సెలవు తీసుకుని ఇంటికివెళ్లేసరికి అక్కడ ఇల్లంతా భీభత్సంగా ఉంది ఆ ఇంటిలో జరిగిన ఆ ఘట్టాన్ని చూసిన ఇరుగుపొరుగూ ఈనాటికీ మరిచిపోలేదు నా సలహాప్రకారం వొదిన ధనాన్ని పాతిపెట్టింది నిత్యం డబ్బిమ్మని పోరుపెట్టే బెనెడెట్టో ఆమెని హింసపెట్టాడు కాని ఆమె దాచిన ధనాన్ని తియ్యలేదు ఒకనాటి రాత్రి ఈ పెంపుడుకొడుకు ఇద్దరు మిత్రులతోసహా ఇంటికి వచ్చాడు ముగ్గురూ కలిసి మావొదిన చేతులూ కాళ్లూ కట్టేశారు దురదృష్టవశాత్తూ పొరుగుఇంట్లోకూడా మగవాళ్లెవరూ లేరు వొదిన భయపడి కేకలు పెట్టినా ఎవరూ రాలేదు దుండగులామెను పొయ్యిదగ్గరకు తీసుకువెళ్లారు ఆమె పాదాలు మంటలలోపెట్టి ధనమెక్కడ దాచిందో చెప్పమని ఆమెను బాధించారు ఆమె పెనగులాడ్డంలో బట్టలకు నిప్పంటుకుంది నిప్పంటుకున్నవెంటనే దుండగులామెను విడిచిపెట్టేశారు ఆమె గుస్తులు నిలువెల్లా మంటల్లో కాలిపోయాయి భయంకరంగా కేకలు పెడుతూ ఆమె తప్పించుకోడానికి చేసిన ప్రయత్నమంతా వృధాఅయింది రేగుతున్న మంటలతో ద్వారాలవద్దకూ కిటికీలవద్దకూ పరుగులెత్తింది కాని అన్నీ బంధింపబడి ఉన్నాయి మరునాడు ఉదయం పొరుగింటి మిత్రుని భార్య ధైర్యం చిక్కబట్టుకుని ఊరిలోకి వెళ్లి పోలీసుల్ని తీసుకువచ్చింది తలుపులు బద్దలుకొట్టి చూడగా మా వొదిన అవసానదశలో ఉంది జరిగినదంతా అధికారులకు చెప్పింది దుండగులు రాత్రంతా ఇల్లు వెతికారు చేతికి చిక్కిన విలువైన సామాను దోచుకుపోయారు జరిగినది చెప్పి మా వొదిన ప్రాణాలు విడిచింది ఆతరవాత బెనెడెట్టో ఏమైనాడో ఎవరికీ తెలియదు పోలీసులకు చిక్కకుండా పారిపోయాడు ప్రాణంగా పెంచుకున్న దత్తపుత్రుని చేతుల్లో ఘోరదుర్మరణం పాలైన వొదిన్నిగురించి కానీ, ఈనాటికీ కనపడకుండా పారిపోయిన బెనెడెట్టోనిగురించి కాని తమకు చెప్పవలసిన అవసరం లేకపోయింది ఆనాడు ఇక్కడే ఈ యింటిలోనే ఈ తోటలోనే సరిగ్గా ఈ చోటనే న్యాయాధికారిని హత్యచేసిన తరవాత తిరిగి ఈనాడు సరిగ్గా ఈ చోటనే నిలబడి నాకథంతా నివేదించవలసి ఉంటుందని నేను కలనైనా తలచలేదు తిరిగి ఇప్పుడు ఈచోట నిలబడితే జరిగిన ఘట్టాలన్నీ కళ్లముందు కట్టినట్లయినాయి "

"కావచ్చును" అన్నాడు మాంట్ క్రిస్టో "న్యాయాధికారి చచ్చిపోయినా లేకపోయినా నాకు నిమిత్తంలేదు బుసోనీ నిన్ను నావద్దకు పంపడం మంచిదే నీకథంతా నాకు చెప్పడం కూడా మంచిదే అయింది బెనెడెట్టోనిగురించి సమాచారం తెలుసుకోడానికి మళ్లీ నువ్వు ప్రయత్నించలేదా ?"

"లేదండి, స్వయంగా ప్రయత్నించకపోవడం అటుంచి, వాడు మళ్లీ కనపడినా దుష్టమృగాన్ని చూసినట్లు భయపడి నేను కనుమరుగై తప్పించుకోవలసినవాడినే "

"కాని అంతా నువ్వు కోరుతున్న ప్రకారమే జరుగుతుందని భ్రమపడకు దుష్టుల్ని భగవంతుడు శిక్షించకమానడు అయితే శిక్షవిధించినప్పుడు వారిని పరికరాలుగా ఉపయోగించుకుని తన కార్యాలు నిర్వర్తించుకుంటాడు "

"నాకళ్లపడే దౌర్భాగ్యం సంభవించనంతవరకూ, వాడు బతికి ఉన్నా చచ్చినా కౌంట్ ! నా రహస్యాలన్నీ మీకు చెప్పివేశాను పైన భగవంతుని కెలాగో, ఇప్పుడిక్కడ మీకూ అలాగే నా దోషాలు నిర్ణయించి శిక్షించే అధికారముంది చేసిన తప్పిదాలకు పశ్చాత్తాపం చెందుతున్న ఈ దీనుడిపైన మీకు దయలేదా ?"

"నిన్ను నా కొప్పగిస్తూ బుసోనీ చెప్పిన మాటలకంటె నేనెక్కువ చెప్పలేను బర్టుక్సియో ! నీపట్లనూ ఇతరులపట్లనూ చేసిన అపచారాలకు విల్‌ఫర్ట్ నీవల్ల శిక్షించబడ్డాడు ఇంకా బ్రతికున్నట్లయితే బెనెడెట్టోవల్ల ఇంకొకరికి శిక్ష విధించబడుతుంది తరవాత బెనెడెట్టో కాలం మూడినప్పుడు అతని పాపాలకి శిక్ష అనుభవిస్తాడు నీ విషయంలో ఒక్కపాపం చేతులారా చేశావు సమాధిలోనుంచి తవ్వి తీసి రక్షించిన పసిబిడ్డని తిరిగి నువ్వు తల్లికెందు కొప్పగించలేదు ? నిజంగా ఈ పాపానికి నీకు శిక్ష లభించకమానదు "

"నిజమేనని అంగీకరిస్తున్నాను పసిబిడ్డని బ్రతికించి తల్లికొప్పగించకపోవడం దోషమే అప్పుడు పిరికితనానికీ, ద్వేషానికీ లొంగినమాట నిజమే కాని తల్లిఎవరో తెలుసుకుని ఒప్పగించడానికి ప్రయత్నిస్తే నన్ను పట్టుకుంటారని భయపడ్డాను నా వొదినకోసమనీ, నా ప్రాణంపైన తీపివల్ల పట్టుబడలేదు అదీకాక పగతీర్చుకున్నప్పుడు విజయం సాధించి ఎవరికీ తెలియకుండా తప్పించుకోవాలని కోరుకోడం సహజం నా అన్నకున్న సాహసం నాకు లేదు " బర్టుక్సియో కొంతసేపు చేతులతో ముఖం కప్పుకుని మౌనంగా ఉండిపోయాడు మాంట్ క్రిస్టో అతన్ని నిశ్శబ్దంగా పరిశీలించాడు ఎన్నడూ కనపరచని దాక్షిణ్యంతో మెల్లిగా ఇలా అన్నాడు : "బర్టుక్సియో ! ఈ ప్రపంచంలో మనుష్యులు చేసే దోషాలు మౌనంవల్ల కాలగర్భంలో కలిసిపోతాయి నువ్వు నిశ్చింతగా వెళ్లి నిద్రపోవచ్చును ఇక్కడ ఏకాంతం చక్కగా ఉంది నిత్యం ఆలోచనలతో అనేక లోకాలు చుట్టివచ్చే మనస్సుకి ఈతోట, ఈ పరిసరాలు ఉల్లాసం కలిగిస్తాయి ఇక్కడ కూచుంటే స్వప్నప్రపంచాలు కళ్లముందు పుట్టపెరుగుతాయి నేనిక్కడే ఉంటాను నువ్వు వట్టి పశ్చాత్తాపం చెందిన నువ్వింక చింతపడనవసరం లేదు నీ అవసానదశలో కూడా మనశ్శాంతి కలగకపోతే నాకు కబురు పంపు నీకు తప్పక శాంతి నివ్వగలను "

బర్టుక్సియో భక్తిపూర్వకంగా వొంగి మాంట్ క్రిస్టోపాదాలు తాకి వెళ్లిపోయాడు

మాంట్ క్రిస్టో మెల్లిగా లేచి ముందుకు రెండడుగులు

(47-వ పేజీ చూడండి)

అర్థంకానిబాధ

శారికాభూషణ్

ఈ మధ్య ఒక చిత్రమైన అనుభూతి కలిగింది దానిని గురించి ఎవరితోనైనా, చెప్పటం ఓసే కాని తోచదు కొన్ని అనుభూతులు అంతే ఒక వ్యాస రూపంగానో, కథగానో, కావ్యంగానో ప్రత్యక్షమై ప్రపంచాన్ని ఉద్ధరించడానికి బయలుదేరే పర్యంతం పట్టి బాధిస్తాయి

నా యీ చిన్ని వ్యాసానికి సంబంధించిన ఇతివృత్తంలో అనుభూతి పొందటం వరకు మాత్రమే నావంతు ఆ జరిగిన సంఘటనలో నే నొక ప్రేక్షకుణ్ని పాత్రధారుణ్ని కాదు అలాంటప్పుడు ఈ 'నేను' కూగా ఎందుకు కలుపుతావయ్యా పెద్ద మనిషీ అని ఎవరైనా ప్రశ్నించవచ్చు 'అహం' చంపుకోమని పెద్దలు బోధిస్తారు కాని ఈ 'అహమే ఎక్కువగా కలవాణ్ణి అందలం ఎక్కిస్తారు

ఇంతకీ జరిగిన దిది రైలు బండిలో ప్రయాణం చేస్తున్నాను ఇంటర్ క్లాస్ పెట్టె నిజానికి నాకథకు రైలుపెట్టె ఇంటర్ తరగతికి చెందిన విషయానికి సంబంధం లేదు అవసరమైన విషయాలతో పాటు కొన్ని అనవసరమైన అంశాలు కూడా చేర్చడం రచయితలకు పరిపాటి లోపం అని కొందరనవచ్చు

రాత్రిసమయం మెయిలేమో బహు వేగంగా పోతోంది

ప్రయాణాలు చెయ్యడంవల్ల పదిఊళ్లు చూడడము, పదిమందిని పరిచయం చేసుకొనడము విశాలమైన హృదయకోశాన్ని సువిశాలం చేసుకొనడము జరుగుతుంది ప్రయాణాలు చేయడం విజ్ఞానం సంపాదించడానికి ప్రథమసోపానం ఇవన్నీ మనకి కొట్టిన పిండి

నా ప్రయాణానికి మాత్రం విజ్ఞానంతో ఎట్టి సంబంధము లేదు నే నిప్పటికి మూడు సంవత్సరాలుగా చేస్తున్న చెప్పులవ్యాపారానికి సంబంధించినది

ఆ పెట్టెలో కూర్చోడానికి కాదుకదా కాలు మోపడానికికూడా వలుసంతయినా సందులేదు తలుపుకి ఒకవైపునవున్న ఇనప కమ్మీ పట్టుకుని, శరీరాన్ని తలుపుకి చేర్చి కిందపడిపోకుండా గుమ్మానికి రెండువైపులా కాళ్ళు గట్టిగా బోటుపెట్టి తపస్సులో పడ్డాను

అప్పటికి రాత్రి రెండు కూగా దాటింది నిద్ర ముంచుకవస్తోంది అంధకారంగా ఉన్న సమయాల్లో నిద్రాదేవత మరీ విజృంభిస్తుంది ఇప్పటి అవస్థకు తోడు నిత్యనైమిత్తిక జీవిత నిర్వహణంలో పడుతున్న బాధలుకూడా తలపుకు వచ్చి క్రిందకు దూకి మానవ శ్రేయస్సుకోం (నా బాధ ఇతరులకు లేకుండా చేసేనిమిత్తమని కిట్టనివాళ్లు చెప్పవచ్చు) ప్రాణత్యాగం చేద్దామనిపిస్తుందేమోనని భయం వేసినమాట వాస్తవం అందుచేత కొంగ్రెసు ఆదర్శాలు నెమరువేసుకుంటూ త్వరలో నే దేశంలో ప్రతిఒక్క ప్రయాణీకుడికి పడుకోడానికే కాదు హాయిగా నావడానికి కూడా తగినంత జాగా రైలుబళ్ళలో దొరుకుతుందని కలలు కంటున్నాను

కాని మొదటినుంచీ నాదృష్టిమాత్రం (వెనకటి సామెతల్లో ఒక మంచిసామెతలాగ) ఎదురుగా బల్లమీద కూర్చున్న యువదంపతులమీదనే ఉంది అవిఘంగా 'అపరిచితులు, తరుణవయస్కులు' అయిన ఆయువదంపతులవైపు నేను తదేకదృష్టిగా చాలసేపుచూడడం ఆ పెట్టెలో మరెవ్వరికీ తెలియదు అంతవర కెందుకు? చాలసేపటిదాకా నాకే తెలియదు ఆ రైలుపెట్టెలో ఉన్నవారందరు గాఢనిద్రలో మునిగిఉన్నారు ప్రపంచాన్ని పరిశీలించడానికి అనుకూలమైన పరిస్థితి

ఆ దంపతులకు బహుశా కొత్తగా వివాహం అయిఉండవచ్చు ఈ అభిప్రాయం తప్పని ఎవరైనా అన్నట్లయితే అయిఉండకపోవచ్చునని అంగీకరించి రాజీ పడడానికి నేనుసిద్ధం

భర్త బల్లచివర కూర్చున్నాడు అతని పరసనే భర్తని కొంచెం ఆనుకుని అతని భార్య కూర్చుంది ఆమెకవతల మరొక యువకుడు కూర్చుని ఉన్నాడు ఆ యువకుడు మన యువదంపతులకు ఏమీ కాడని చెప్పడానికి అతను స్మృతి ఉన్న సమయంలో కూర్చున్న వైఖరి నిదర్శనం మొదట్లో, తగలకుండా దూరందూరంగా కూర్చున్నాడు నిద్ర పైబడ్డకొలది కాళ్ళు రెండు బల్లక్రిందకి చాచి, కొంచెం కొంచెంగా ప్రక్కకు వాలి. చివరికి తల ఆ యువతి భుజానికి ఆన్చి సుఖంగా నిద్రపోయాడు

ఆమెసంగతి అంతవరకు నిద్ర ఆపుకుంటూవచ్చింది ఇక శక్తిలేని స్థితిలో కళ్ళు వాటంతట అవే మూతపడిపోయాయి తల రెండు మూడు సార్లు అటూ ఇటూ ఊగి చివరికి ఆ పక్కయువకుని తలకు ఆనుకుంది

ఇక భర్త కొత్తగా వివాహం అయిందేమో, ఒకరకంగా చాలా బాధకరమైన దశలో ఉన్నాడు భార్య సర్వకాలసర్వావస్థల్లో తనవైపే చూస్తూ, తనతోటే మాట్లాడుతూ, తతిమ్మా ప్రపంచంతో సంబంధం లేనట్లు, అసలా ప్రపంచమే లేనట్లు ఉండాలని భర్త కోరుకోవచ్చు ఒక వేళ భార్య మరెవరివైపు అయినా దృష్టి సారించిందా అవతలివ్యక్తిని చీల్చిచెండాడి, ముక్కలు చేయాలని అనిపించవచ్చు

ఇది ఆత్మసంయమనం కలిగిన మహానీయుల సంగతి కాదు అప్పుడప్పుడే యవ్వనంలో అడుగు పెట్టి, నరాల్లో ఉష్ణరక్తం ప్రవహిస్తున్న సామాన్యయువకుల విషయం అతనుమాత్రం మొదటినుంచీ నిద్రపోకుండా అలాగే కొరివిలా కూర్చుని రాధ పరిశోధక నవల ఒకటి చదువుకుంటున్నాడు భార్య కొంచెం పక్కకి ఒత్తిగిలినట్లు అనిపించిందేమో అటు చూచాడు ఆమెనితి గోచరించింది బాధకలిగింది చేతితో ఆమెభుజంమీద మెత్తగా తట్టాడు ఆమెలో చలనంలేదు కొంచెంగట్టిగా తట్టాడు ఆమె కదిలింది అప్పుడు కొంచెం 'అపవారించి' 'ఏయ్ ఈవతలకి జరుగు అన్నాడు

ఆమె కళ్లు బలవంతంగా తెరుచుకుంది అలాగే భర్తవైపు అర్థంకాని చూపులు చూస్తూ భర్తకు దగరగా జరిగింది గండం గడవగానే భర్త తిరిగి పుస్తకంలో లీనమయ్యాడు

ఆవతలి యువకుడు తలకు బోటులేక

పోవడంతో కళ్లు తెరచి, పక్క యువతి మీద పడుతున్నందుకు బాధపడి, అటువైపు మొగ్గి తిరిగి నిద్రలోపడ్డాడు

ఇటు ఈమెకూడా తిరిగి నిద్రలో పడింది మరి రెండు నిమిషాలయ్యేసరికి ఆ ఇరువురు మొదటి స్థితికి వచ్చేశారు నీరు పల్లాన్ని వెతుక్కున్నట్లుగానే నిద్రలో ఉన్న శరీరంకూడా సుఖం వెతుక్కుంటుంది

ఈ దృశ్యం తిరిగి కంటపడగానే ఆ భర్తకు కోపం వచ్చిందనే చెప్పాలి ఈసారి గట్టిగానే 'ఈవతలికి జరుగు' అని భార్యని గదమాయించాడు ఆమె అతి కష్టంమీద నిద్రలోంచి బయటపడి, ఎత్తలేక ఎత్తలేక ఎలాగో కంటిరెప్పలు సగంవరకు పైకెత్తి భర్తవైపు చూసింది భర్తకి కోపం వచ్చినట్లు ఆమెహృదయం తెలుసుకుంది కాని, ఎందుకోమాత్రం ఆమె మెదడుకు అర్థం కాలేదు తెలుసుకోడానికి తగినంత ఓపిక లేదు శరీరం ఆమె స్వాధీనంలో లేదు –

అయన మరికొంత మొరటుగా 'జరుగు' అన్నాడు ఆమె జరిగింది అవతలి యువకునితల ఈపర్యాయం ఆమెతోకూడా జరిగి, ఆమెభుజంమీద స్థిరనివాసం ఏర్పరచుకుంది ఇది క్షమించరాని వ్యవహారంగా పరిణమించడంతో భర్త ఆ యువకునివైపు గుడ్లురిమి చూచాడు ఆమెకప్పుడు కొంత అర్థమయింది సిగ్గుపడింది కాని, తన తప్పేమీ లేకుండా తనపై భర్తకు కోపంరావడం మనస్సుని బాధించింది నిస్సహాయంగా దీనంగా భర్తవైపు చూసింది ఇంకా ఆ యువకుడు తన తల పక్కకి తీసుకోనైనా లేదు ఆమెను తిరిగి నిద్ర ముంచెత్తింది

భర్తకి కోపం అధికమైంది బల్లమీద నుంచి లేచాడు ఈసారి గట్టిగానే తట్టి భార్యని లేపాడు తానేమో బల్లదగ్గర కిందఉన్న పెట్టెమీద కూర్చుని భార్యని బల్లచివరికి జరగమన్నాడు ఆమె జరిగిలది కాని, ఆమెకళ్లల్లో అదే నిస్సహాయత, అదే బాధ


ఆ పక్క యువకుడుకూడా ఆమెతో పాటుగా పక్కకు వాలాడు ఆమెకు ఈపర్యాయం భర్తకోపం గుర్తుందేమో, మోచేతులు కాళ్ళమీద ఆనుకుని ముందుకు వంగి చేతుల్లో తలపెట్టుకుని తిరిగి నిద్రపోయింది ఈ పర్యాయం ఆ యువకుని తల ఆమెవీపు ఆధారంచేసుకుంది

అంతే ఆ భర్త రుద్రుడయ్యాడు కూర్చున్న చోటనుంచిలేచాడు భార్యని లేపాడు లేచింది మంచినీళ్ళు ఇమ్మన్నాడు లేచి, మరచెంబు బల్లక్రింద నుంచి తీసి, మంచినీళ్ళు ఇచ్చింది కిందతను కూర్చున్న పెట్టెమీద కూర్చోమన్నాడు ప్రపంచానికి దూరంగా జడపదార్థాలైన పెట్టెలు పరుపుచుట్టలు ఉన్నచోట కూర్చుంది భర్త తిరిగి తన మొదటిస్థానంలో కూర్చుని, అవతలి యువకునివైపు జుగుప్సతో చూసి, మౌనంగా ఉన్నాడు అతడేమో ఈ నాటకంతో తన కేమీ సంబంధం లేనట్లు, ఏ ఆధారమూ లేకుండా తల గాలిలో వ్రేలాడేసి అలాగే నిద్రపోతున్నాడు

ఇక ఆమెకు ఎటువాలడానికి కాని చేరబడడానికి కాని అవకాశం లేదు కళ్ళు తెరిచి కూర్చుని, నిద్రపోకుండా ఉండడానికి శక్తిలేదు భర్తకోపానికి విరుగుడు లేదు మరొకవంక సిగ్గు బాధిస్తోంది అలాగే తల పైకెత్తి నిస్సహాయంగా అరమోడ్పు కన్నులతో, ఆపెట్టెఅంతా ఒక్క పర్యాయం కలయచూసింది చివరికి ఆమె

(20-వ పేజీ చూడండి)





మీనాక్షి రండిమలమ్మగారూ! మీతో నమే మా నౌకరును మీయింటికి పంపాను మీరు యింట్లో లేరని వచ్చేశాడు

కమల అవును నేను యింట్లో లేని మాట నిజమే బజారుకు వెళ్లాను ఏమన్నా అర్జంటు పనిమీద పంపారా నాదగ్గరికి మనిషిని ?

మీనా అబ్బే! నాకు ఏమీతోచక మీదగ్గరికి మనిషిని పంపాను మీరు మధ్యాహ్నపు వేళ ఊరికేనే ఉంటారుకదా అని రమ్మనమని చెప్పాను పచ్చీసు ఆడి చాలా రోజులయింది ఆడుకుందామా ?

కమల మనము యిద్దరమేగా ఉన్నది ఇంకా ఇద్దరుంటేగాని ఆట బాగుండదు ఏమంటారు ?

మీనా ఇంకా ఇద్దరు కావాలా ? ఆఁ ఉండండి మన తారాబాయిని సులోచనను పిలిపిద్దాము ఒరే రామన్నా! ఇటు రా

రామన్న వస్తున్నానండి ఏందండి అమ్మగారూ!

మీనా ఒరే ఇటుచూడు నీకు సులోచనమ్మగారి యిల్లూ, తారాబాయి గారి యిల్లూ తెలుసుకదూ ?

రామ ఆ రెవరండి ? నాకు తెలవదండి

మీనా ఛీ అబద్ధాలు ఆడుతున్నావు వాళ్ల యిళ్లు నీకు తెలియక పోవటమేమిటి? వాళ్లు మనయింటికి వచ్చినప్పుడల్లా నీవు వెంటవెళ్లి పంపించి రావటములేదురా ! వాళ్లే

రామ : ఎవరండీ ? ఆరిల్లు ఎక్కడా ? ఒక్కసారి చెప్పండి

మీనా అబ్బ! ఈ నౌకర్లతో వచ్చిన గొడవేయిది ఎన్నిసార్లు చూసినా 'ఎక్కడుందీ ?' అని అడగటమూ, ఎన్నిసార్లు చెప్పినా 'ఏమిటమ్మా అది ?' అని అడగటమూ మానరు వీళ్లతలలో ఉన్న పదార్థమేమిటో ఆ భగవంతుడికే తెలియాలి ఎంతచెప్పినా వాళ్లకు తెలియదు - మన నోరు నొప్పిపెట్టట మొక్కటే మిగులుతుంది చివరకు

కమ ఉండండి నేను చెప్పతాను రామన్నా! ఇటు చూడు మనము సామానులుకొనే దుకాణములేదురా - దాని ప్రక్కసందులో మొదటియింటికి ఎప్పుడైనా వెళ్లావా ?

రామ ఆయిల్లండీ ? ఆయిల్లైతే తెలుసునండి మాభార్య అక్కడేనండి నౌకరీ చెయ్యటము

కమ (నవ్వి) 'మాభార్య' ఏమిటిరా ? అయితే యిప్పుడు బాగా తెలుసునన్నమాటేకదూ - వాళ్లయిల్లు ?

రామ ఆ యిల్లు తెలియకేమండి చెప్పండి

మీనా అమ్మయ్య! ఇప్పటికి తలకెక్కింది గదరా

కమ ఆయింటికి వెళ్లి తారాబాయిగారిని రమ్మన్నామని చెప్పి వచ్చేటప్పుడు సులోచనమ్మగారిని కూడా తీసుకొని రమ్మనమని చెప్పు పచ్చీసు ఆడటానికి రమ్మన్నారని చెప్పు అక్కడే కూర్చోక - తొందరగా రా నీవు

రామ సరేనండి వెళ్లుతున్నానండి

కమ వీడు వెళ్లిచెప్పిన తరువాత వాళ్లు బయలుదేరటానికి ఒకగంట పట్టుతుంది

మీనా : తొందరగానే వస్తారులెండి ఈవేళ ఏమీ తొందరపనులు లేవుకదా మీకు ?

కమ లేవండీ సాయంత్రము అరుగంటల వరకూ తీరికేనాకు అయినా పచ్చీసు ఆట అంటే నాకు ప్రాణము దానికోసము ఎంత పనిఉన్నా వదిలిపెట్టి వస్తాను

మీనా : ఆఁ ? నాకు పందెము వేయటముకంటె పందెము నడపటమంటే యిష్టము నేను ఆడకపోయినా ఆడేవాళ్ల దగ్గర కూర్చుని కాయలను నడుపుతూ ఉంటాను

కమ కాయలను నడపటమంటే రాజకీయ వ్యవహారాలను చక్కబెట్టినట్లు - ఏమనుకున్నారో! అవును గాని మీరు కట్టుకున్న చీరె ఎక్కడ కొన్నారోగాని చాలా బాగుందిసుమా!

మీనా ఇదా? మావారు ఢిల్లీ వెళ్లినప్పుడు అక్కడినుంచి తెచ్చాడు

కమ చాలా బాగున్నది రంగూ - నేతా - నమోనా అంతా చాలా బాగున్నది అది మీవంటిచాయకు బాగా *Mateh* అయిందిసుమా!

మీనా : (నవ్వు) బాగుందికదూ ? వారికి బట్టలనాణ్యము చాలా బాగా తెలుసులెండి అందులో ఇగ్లండు వెళ్లివచ్చిన దగ్గరనుండి మరీ నేర్చుకున్నారు తానయినా మంచిమంచి రకాలు ఏరి కుట్టించుకుంటారు

కమ ' ఆఁహాఁ అందులో మంచి *Taste* ఉందేమో ?

మీనా అబ్బ! *Taste* లోకూడా సామాన్యమైన *Taste* అనుకున్నారా ? ఆడవాళ్ల *Fashions* ఆడవాళ్లకంటె బాగా తెలుసును అసలు వారు ఏవస్తువయిన కొనాలంటే ఎంతో ఆలోచిస్తారు ఇంతకూ వారికి ఈఊరు నచ్చలేదంటే నమ్మండి 'దరిద్రపుఊరు ఇక్కడేం దొరుకుతుందం'టారు బనియనుకూడా ఈ ఊళ్లో కొనవద్దంటారు అన్నిటికీ బొంబాయి వెళ్లాలంటారు పర్సులో వందరూపాయల నోట్లు నాలుగయినా లేకపోతే బజారుకు వెళ్లట మేమిటంటారు ?

కమ ఆ,? ఇంత ఊరుంటే మీవారికి ఇక్కడ బనియను దొరకకపోయిందా ? ఆశ్చర్యముగా ఉన్నదే ?

మీనా దొరకవనికాదు మెధవరకము దొరుకుతాయని అంటారు నాలుగు నాళ్లయినా ఉండవంటారు వారికసలు ఇక్కడి వస్తువులు ఏవీ తృప్తికరముగా లేవట

కమ : ఎందుకని ? ఇంతమందికి నచ్చుతున్నాయా లేదా ? ఈఊరుకూడా సిటీలలో లెక్కపడ్డదేకదూ

మీనా సరే అదేమన్నమాట! అందరికీ నచ్చకపోతే బనియనుకు కూడా బొంబాయి వెళ్లుతారాయేం? వారంటే వారు అమెరికా ఇంగ్లండు స్విట్జర్లాండు అన్నీ తిరిగి వచ్చారు కనుక తొందరగా ఏదీ మెచ్చరు అందులో

నూ వారి అభిప్రాయమేమంటే డబ్బు పెట్టికొన్నప్పుడు నాలుగురోజులపాటు ఆ వస్తువు ఉండకపోతే *Waste* కాదా అంటారు

కమ అయితే మీవారు చాలా జాగ్రత్తకల మనిషన్నమాట నాకు అన్నిటికంటె బొంబాయివెళ్ళి బనియను కొనటమే తమాషాగా ఉన్నది

మీనా : తమాషా ఎందుకు ? ఏది పట్టితే అది అందరికే నచ్చునట్లు - వారికి నచ్చదు! వారి పద్ధతి అది ఏపని చేసినా - వివరంగా వివేకముగా - జాగ్రత్తగా చేయాలంటారు

కమ (నవ్వు) మీవారు వివేకంగా - వివరంగా అన్నీ ఎనుయూ చూసి చేస్తారనటములో ఇంకేదో ధ్వనించటము లేదూ ?

మీనా ఏమి టాధ్వని ?

కమ ధ్వనంటే శబ్దము కాదులెండి మీవారు విదేశాలు తిరిగి వచ్చారనటములోనూ - అన్నిటిలో మంచి *Taste* ఉన్నదనటములోనూ, బొంబాయి వెళ్ళిగాని బనియనులయినా కొనరనటములోనూ - వంద రూపాయలనోట్లు నాలుగయినా ఉంటేగాని *Shopoping*కు వెళ్ళరనటములోనూ— మీవారిని మీరు ఎంత పొగుడుకున్నారో - మిగతా వాళ్ళను అంత కిందికి దించేశారు (నవ్వు) మా అందరికీ *insult* కాదూ ఆమాట! ఇంకెవరయినా అయినట్లయితే మనసు నొచ్చుకునేవారు

మీనా : అదే 'మనదగ్గర ఉన్న తెలివితక్కువ' అని మావారంటారు తెలివిగల వాడినీ - డబ్బుగలవాడినీ చూసి చాలామంది ఓర్వలేరని మావారంటూ ఉంటారు తెలిసితక్కువ వాళ్ల లక్షణమే అది అని మా వారంటూ ఉంటారు అసలు ఈ ఊరే అట్లా ఉందని వారి అభిప్రాయము

కమ : (నవ్వు) మా ఊరికే ప్రమాదము తెచ్చిపెట్టారే! ఈఊరే అంత పనికిమాలినదయితే - ఇక్కడ వారికి ఇస్తున్న అంత పెద్దజీతమూ, ఊరికే యిచ్చిన అంత పెద్ద యిల్లూ - అంతమంది నౌకర్లూ కాటిమాట ఏమిటి ?

మీనా ఆ యేర్పాటు లేవీ సరిగా లేవంటారు వారు నాలుగు దేశాలు తిరిగి చూసినవారు కదండీ - అందుకని వారికి త్వరగా ఏదీ నచ్చదు

కమ : (నవ్వు) అయితే చూశారో లేదో! ఇంతమంది తెలివితక్కువ వాళ్లు ఉండబట్టే - మీవారి కంత జీతమూ - ఆ పదుపాయాలూ చేస్తున్నారు లోకమంతా తెలివితక్కువగా ఉంటేనేగాని మరి మీవారు *Contrasting* గా తెలివిగల మాణిక్యములవలె ప్రకాశించరు! అందరి తెలివి తక్కువా వారి ప్రతిభకే ఉపయోగపడుతున్నది ఎప్పటికయినా - తెలివి తక్కువతనమూ తెలివీ రెండూ ప్రపంచములో ఉంటేనే గాని ఒకదాని వ్యత్యాసములో మరొకటి రాణించదు అదీ ఒకందుకు లాభించింది మీకు, చూశారా ?

మీనా : అంతేలెండి అదుగో మనవాళ్లు వస్తున్నారు రండిరండి తారాబాయిగారూ సులోచనమ్మగారూ లోపలికి రండి మీకోసమే అప్పటినుంచీ ఎదురు చూస్తున్నాను

కమ ఋద్దముక్క యివ్వండి పచ్చీసు గళ్లు గీస్తాను

2 వ రంగము

సులోచన తారాబాయిగారూ! మీరూ మీనాక్షమ్మగారూ ఒక పార్టీ— నేనూ కమలమ్మగారూ ఒకపార్టీ ఎదురెదురుగా కూర్చోండి మీకు మీపార్ట్నరు ఇష్టమేనా? ముందు ఆమాట చెప్పండి

కమ నాకు ఎవరుఉన్నా యిష్టమే

సులో మీకండీ మీనాక్షమ్మగారూ?

మీనా నాకూయిష్టమే

సులో మీకు తారాబాయిగారూ!

తారాబాయి నా పార్ట్నరు ఎవరూ! మీనాక్షమ్మగారా ? సరే ఏంచేస్తాను? ఒకసారి పెద్దలు పార్ట్నరు అన్నతరువాత నానోటి మీదుగా నేను విడాకులు ఇవ్వను

(అందరూ నవ్వుతారు)

సులో (గవ్వలు గలగల ఆడిస్తూ) అయితే మీ మీ కాయలను చేతిలో పట్టుకొని సరిగా కూర్చోండి మరి మొదట పందెము వేసేది ఎవరు ? ఏమండీ తారాబాయిగారూ ?

తారా మీ యిష్టము ఎవరు ముందుగా వేసినా నాకిష్టమే

మీనా : అట్లాకాదు చూడండి మనము ఊరికే అడిగితే 'ఎవరైనా యిష్టమేన' ని అంటారుగాని తరువాత పేచీలు వస్తాయి రూపాయను ఎగరవేసి చూద్దాము చారుమినారు వస్తే మాదీ—అక్షరాలు వస్తే మీదీను ఏమంటారు?

అందరు : సరే సరే

(రూపాయను ఎగర వేసిన శబ్దము)

తారా & మీనా. చారు మినారు! చారుమినారు!

సులో &కమ అక్షరాలు! అక్షరాలు

తారా &మీనా కాదు! చారు మినారు!

సులో కాదు బాగా చూడండి తారాబాయిగారూ!

తారా. మీరు బాగా చూడండి సులోచనమ్మగారూ!

కమ అబ్బ! వారించుకొని లాక్కొకండి సులోచనమ్మగారూ! మనది కాదు వాళ్లకు ఇచ్చి వేయండి

తారా (గవ్వలు ఆడిస్తూ) పచ్చీసు . దో పచ్చీసు అయ్యో! మూడవ పచ్చీసు పడ్డదికదండీ కాయ పెట్టటానికి వీలులేదు మీరు తీసుకోండి కమలమ్మగారూ!

కమ (గవ్వలు తీసుకొని పందెము వేస్తుంది) దస్స నాలుగు సులోచనమ్మగారూ! గస్స నాలుగు పందెము పెట్టండి మీనాక్షమ్మగారూ గవ్వలందుకోండి

మీనా (పందెము వేసి) మూడు

సులో అయితే నాపందెము పెట్టటానికి వీలులేదు

మీనా సరే, మరో అవకాశము ఉంటే చూద్దాము గవ్వలు తీసుకోండి

సులో : (పందెము వేసి) తీన్ . పచ్చీసు నాలుగు మావి మొత్తము మీద మూడుకాయలు ఎక్కాయి గవ్వలు తీసుకోండి తారాబాయిగారూ!

తారా (పందెము వేస్తుంది) పచ్చీసు దస్ నాలుగు మీనాక్షమ్మగారూ! రెండుకాయలను ఎక్కించి పందెము నడపండి కమలమ్మగారూ మీరు గవ్వలందుకోండి

కమ (పందెము వేసి) నాలుగు . అయ్యో! ఉత్త నాలుగు! తీసుకోండి మీనాక్షమ్మగారూ! పందెము వెయ్యండి ఇంతవరకూ మీకు ఒక్క పందెమయినా పడలేదు మీ చేతి ఒక్క కాయ ఎక్క లేదు

మీ (పందెము వేస్తూ) అబ్బ! ఈసారైనా పందెము పడకపోతే - ఈ చేత్తో గవ్వలను ముట్టుకోనన్నమాట! (పందెము వేసి) మూడు పడ్డది - శకునమూడు! ఏం లాభము కాయలు ఎక్కని దానికి!

కమ మీనాక్షమ్మ గారూ! పిల్లలు అసలే లేకపోవటము - ఉన్నా ఒకరో

(19-వ పేజీ చూడండి)

వైకుంఠానికి నిచ్చెన

శ్రీ అనుముల వెంకటశేషకవి

1

"ఎవరు నేను?" - అని గట్టిగా అఱచినాడు ఆచారి ఆ ప్రశ్న గాలిలో యెగిరిపోయింది అతడు దిగ్భ్రాంతుడై చూచినాడు, ఏదో పెద్ద హాస్యానికి చేయిజేసుకున్నట్టుగా

"నాకు చెవుడుమాత్రం పట్టలేదు - సంతోషమే!" - అనుకోసాగినాడు మెదడే మీ పని చేయడంలేదు

చేత్తో ముఖాన్ని తడుముకుంటే, చిరకాలంనుంచీ క్షౌరంలేనట్టు గోచరించింది చిరిగిన పైజామా, మాసిన చొక్కా - అసహ్యంగా కనబడ్డాయి నూనెకు మొహం వాచిన క్రాపు గాలికి కొట్టుకొచ్చి కండ్లకడ్డం పడుతూంది

జేబులో చెయి దూర్చి, సిగరెట్టు తీసి అంటేస్తూ - పొగ ఆప్యాయంగా పీలుస్తూ కూర్చొని, అరగన్నులతో ఆలోచించి- "బహుశా, నే నీ చెట్టుమీదినుంచి పడి ఉంటాను, లేదా? క్రిందికి దూకి ఉంటాను" -అనుకున్నాడు

వంటనే కాళ్లు సర్దుకుంటూ లేచి, మళ్లీ ఒక బండమీద కూచున్నాడు ఆ మామిడి తోపులో దూరాన కోకిల కూసింది జడపదార్థమైన బండకూడా జలదరించింది ఆ వసంతకాలవైభవం కనులపండువుగా గోచరించింది చిగుళ్ళూ, మొగ్గలూ, ననలూ, కొనలూ వేసిన వనతరువులన్నీ పులకరించినాయి వాటి రంగులు చూచి ఆచారి పరవశుడైనాడు అతని హృదయం ఆనందతాండవ మాడింది చూపులు తనివి మీఱి చుట్టూ ప్రసరించినాయి

వనానికి కంచెగా వేసి పెంచిన నాగజెముడు దగ్గర పాములు తిరిగినాయి కుందేళ్లు పరుగిడసాగినాయి ఉడుతలూ, నల్లికీచులూ చెట్ల కెగబ్రాకినాయి పైనుండి పక్షులు కలకలారావాలతో కంగారు పడినాయి ఆచారిభావాలు అద్భుతంగా మార్పు జెందినాయి

'ఆహా! ఈ వనమే నందనారామమై, ప్రాంతీయపట్టణం స్వర్గమైతే? - నేను దేవేంద్రుడను కాని, అప్సర లెవరూ లేరే? - అతని మనసులో అనంగుడు నటించినాడు

'అదుగో! అప్సర! - అదృష్టమే యీ విధంగా అవతరించిందా? శతపత్రేక్షణ! చంచరీకచికుర! చంద్రాస్య! పక్వబింబాధర! కలవాణి! అస్తినాస్తి విచికిత్సాహేతుశాతోదరి! నత-భి! కుంభికుంభ-ని! ఇంకా యింకా?'

తారాశశాంకవిజయమూ, స్వారోచిషమనుచరిత్రమూ యిప్పుడు నిజం కాగూడదూ?—

అతడు దేహమే మఱచినాడు

* * *

'ఎవరు నేను?' - మళ్ళీ బిగ్గఱగా అఱచినాడు

మెల్లగా సమీపించి మిఱ్ఱిమిఱ్ఱి చూచింది అప్సర

'ఏంటి, పిచ్చిబాపనయ్యా! చెవిగోసిన మేకలా అఱుస్తుండావు?'

ఆచారి అదరిపడినాడు అయ్యో, కర్మ! - అది ఆ ఊరి వకీలుగారింట్లో అంట్లు తోమే లచ్చిమిచెల్లెలు! - ఏనాది పిల్ల! - మత్స్యగంధి మలినవసన! నీలమేఘశరీర! - అసహ్యపడుతూ, అట్టే తల వంచుకున్నాడు

'ఏమీలేదు, నీ దారిని నీవు పో!' అని గర్జించినాడు అది వెళ్ళిపోయింది, తిరిగి తిరిగి చూస్తూ

ఊహాసౌధాలన్నీ కూలి, ఒక్కసారి ఆ భారమంత నెత్తిని పడినట్టు ఆచారి అంగలార్చినాడు అతని మనసులో రేగిన అనంగుడు మాత్రం చిరస్థాయిగా నిలిచిపోయినాడు.

2

ఇంకొక సిగరెట్టు వెలిగించి, ధూపాన్ని విడుస్తూ - 'ఈ జీవితంవల్ల లాభంలేదు, ఛీ! అంతా అంధకారబంధురం! తినడానికి మంచి తిండి లేదు, కట్టడానికనువైన బట్టలేదు, తుదకు క్షౌరానికైనా జేబులో దమ్మిడీ లేదు, చదువు సంధ్యలమీదా, ఆటపాటలమీదా బుద్ధి పోనంటుంది ఏం చేసేది? ఎక్కడైనా దూకిచస్తే బాగుంటుంది ఐతే, ఆత్మహత్య! - మహాపాపం కాదూ?" అనుకున్నాడు, ఆచారి

"ఎవరు నేను?" - ఈ ప్రశ్నకు సమాధానమే కుదరడంలేదు తలకాయకూ దీనికీ నడుమ యెన్నో అంతరాయాలు మామిడితోపు మధురప్రకృతి మనసంతా చెదరగొట్టింది ఎవడైనా 'తాజమహాలు'లో కూర్చొని తాజావార్త లుపన్యసించవలసివస్తే, సాగుతుందా? మనసు చలించకుండా నిలుస్తుందా?

అతడు తన స్థితిగతులను గురించి సింహావలోకనానికి ప్రయత్నిస్తున్నాడు ఒకప్పుడతని కుటుంబం ఉన్నతస్థితిలో ఉండేది తన సోదరికి నూతన సంస్కరణానుసారంగా వివాహం జరిగినందుకై, సంఘం బహిష్కరించింది ధన్యాత్ములైనందువల్ల త్వరలోనే తల్లిదండ్రులు-ఒకరు స్వర్గాన్ని యింకొకరు వైకుంఠాన్ని పంచుకున్నారు ఇక్కడ, యీ పార్థివ ప్రపంచంలో ఆ రెండు సుఖాలూ పోగొట్టుకొని, తాను మాత్రం అవస్థలు పడుతున్నాడు ఏదో కొద్దిగా మిగిలిన ఆస్తి, 'కాలేజి', చదువుకు వినియోగమైపోయింది ఇప్పుడో?

అనుకూలాలు లేనంతమాత్రాన, ఆశలు లేకపోతాయా? వారినీ వీరినీ ఆశ్రయించి రోజు లింతవఱకూ గడిపినాడు దగ్గర బంధువులంతా మఱింత భీష్మించినారు, దూరపుబంధువులు దుమ్మెత్తి పోసినారు ఇంక సహాయపడేవా ళ్ళెవరు? స్నేహితులే!—

ఆ స్నేహితులు సహా అర్ధచంద్ర ప్రయోగాల కారంభించినారంటే - గతి?

ఆనాటి ప్రాతఃకాలాన అందఱూ చుట్టూ మూగినారు వీపున, 'విక్రయానికొక బుద్ధిహీనుడు *(A fool for sale)*,' అని వ్రాసిన చీటి అంటించినారు ఒకడు చదివి చప్పట్లుకొట్టినాడు తక్కినవాళ్లంతా గొల్లున నవ్వినారు ఏమీ తోచక, యెట్లనో తప్పించుకొని, యీ మామిడితోపు ప్రవేశించినాడు ఇక్కడ చెట్టెక్కి పడుకుంటే, యెప్పుడు పడినాడో క్రింద? - ఇదీ అతని కథ

ఆచారి కోపమంతా దబ్బున సమాజం మీదికి వ్యాపించింది 'ఇదేనా ధర్మం?

ఇదేనా సంఘం? మనుష్యులను వేఱుపఱచి, మాటిమాటికీ హింసించి, మరణించిందాకా పరిహసించడమా? కసి తీర్చుకోడాని కేమీ మార్గం కానరాదా?'

3

ఆ ఊళ్ళో మాయమై ఆచారి 'కలకత్తా' లో తేలినాడు. 'భోగికి రోగభయం, ధనికునకు చోరభయం, వీరునకు మరణభయం, విద్యావంతునకు దారిద్ర్యభయం, విరాగి కేమో యే భయమూ లేదు' - అన్న భర్తృహరి శ్లోకార్థం అతనికి పూర్తిగా నచ్చింది. అందుచేత సన్యాసం స్వీకరించినాడు. ఆ దెబ్బతో అతని తారాబలంకూడా మారింది. జన్మే మారితే, తక్కినవి మారక ఊరుకుంటాయా?

వంగదేశంలో వైష్ణవసన్యాసమంత సొగసైన ఆశ్రమ మింకోటి లేదు. మన సన్యాసులకువలె దేహదండన, ఆత్మదండనాది నిర్బంధాలు బొత్తిగా అక్కరలేదు. ఇష్టదైవం శ్రీకృష్ణపరమాత్మ కనుక, యిష్టానుసారం ప్రవర్తించవచ్చు. రాసలీలలూ, జలక్రీడలూ - అన్నిటికీ అందులో అవకాశా లెక్కువ. ఒక్క ప్రపత్తి మాత్రముంటే, అపరాధాలన్నీ మాఫీ. ప్రపత్తి అంటే పరిపూర్ణ శరణాగతత్వం. ప్రేమమయుఁడూ, కరుణాస్వరూపుడూ ఐన కృష్ణభగవానున కేపాటి పనైనా కల్పించకుంటే ప్రయోజనం?

అన్నిటితోగూడా ఆచారి పేరూ మారింది. అతడిప్పుడు 'మాధవానంద బాబాజీ,' - 'గోపాలరామగోస్వామి' శిష్యుడు. గోపాలుడు బాల్యయౌవన కౌమారాది దశలన్నీ గోపాలుడుగానే గడిపి, వృద్ధాప్యంలో విధిలేక సన్యసించిన మహానుభావుడు. మొదటి ముగ్గురు భార్యలూ సంసారంచేసి చస్తే, నాలుగో భార్య సంసారమే చేయక అతనిని చంపసాగింది. ఆవిడమీద హఠాత్తుగా గలిగిన కోపంవల్ల అతడు జన్మ మార్చుకొని సన్యాసం పుచ్చుకున్నాడు. అంతటి స్వార్థత్యాగి, అఖండయోగి లభించినందున సన్యాసాశ్రమమే పవిత్రమైపోయిందని అందరూ పొగడినారు.

గోస్వామి తన శిష్యుడైన బాబాజీకీ విధంగా బ్రహ్మోపదేశం చేసినాడు: 'నాయనా! ఇహలోక సుఖాలన్నీ యెండమావులవంటివి. ఇంకో రహస్యం విన్నావా? ఈ లోకంలో మనం దేన్ని కోరుతామో, అది దూరమైపోవడమే తప్ప దగ్గరకు రాదు. దృష్టాంతంగా ధనాన్ని తీసుకో! దాతలను కాలితో తన్ని, పరమలోభులనే పరిరంభిస్తుంది. అంతవఱకెందుకూ? అసలు మానవుని నీడనే చూడు! వెన్నాడితే పరుగెత్తి దూర దూరం పోతుంది. వద్దనుకొని తిరిగితే కుక్కవలె వెంబడిస్తుంది. లక్ష్మికూడా అటువంటిదే. కాబట్టి నిజమైన సుఖప్రాప్తి కావలెనంటే, యింద్రియనిగ్రహం - కాదా, విముఖత అగత్యం. వైరాగ్యం పుచ్చుకొనిమాత్రం సుఖపడకూడదూ? అదంతా అనుభవైకవేద్యం. అన్ని రహస్యాలూ నిదానంగా అర్థమౌతాయిలే!'__

ఆ మాటలు గట్టిగా పట్టుకున్నాడు బాబాజీ. ఒకవేళ హృదయపూర్వకంగానే ఉపదేశించినా ఉపదేశించి ఉండవచ్చు, గోస్వామి. అతని పాలిటికి నాలుగో భార్య యెండమావిగానే పరిణమించి, యీ మాటలు పలికించడానికుపకరించింది కూడాను. పండుముసలితనంలో గురువు పలికిన పలుకులు, శిష్యుడికి నడివయసులోనే నమ్మకాన్ని హెచ్చించినాయి. ఎక్కడలేని వ్యామోహంతో గురుకటాక్షానికి పాత్రుడైనాడు బాబాజీ.

అనుభవంలో గూడా ఆ ఉపదేశం యథార్థంగా పరిణమించింది. వరిస్తే పరుగెత్తే లక్ష్మీదేవి, తిరస్కరించి తిరిగే బాబాజీని వెంబడించసాగింది. అంత స్వల్పకాలంలోనే అంత సులభంగా లక్ష్మి లభిస్తుందని కలలోనైనా తలంచినవాడుకాడు, మాధవానందుడు. అన్నీ వదలి తన్ను నమ్ముతుంటే అఖిలమూ యిచ్చి అనుసరిస్తానన్న శ్రీ కృష్ణపరమాత్మ దివ్యవాణి యెన్నటికైనా అబద్ధమౌతుందా?

4

తెల్లని నిలువంగీ తొడిగినాడు, మోకాళ్ళకు కొంచెం క్రిందివఱకూ ఒక మల్లుపంచె చుట్టినాడు, గోపీచందనంతో వివిధ ముద్రలు శరీరమంతా ముద్రించినాడు, చిఱుతపులిచర్మం మోస్తరు ఉత్తరీయాన్ని ధరించినాడు, తులసీవనమాలా శంఖమూ రెండు చేతుల్లో పట్టుకున్నాడు, బాగా పెరిగినజుట్టు మెలికలు త్రిప్పి నడినెత్తిని కిరీటంగా కట్టుకున్నాడు. జాగంట కొడుతూ, శంఖమూదుతూ, హరినామస్మరణచేయడానికారంభిస్తే, బాబాజీ జోలెలో బోలెడు ధాన్యం పడుతుంది.

వదులుకోవలసిన కామినీ కాంచనాలలో, రెండోది సులభంగా లభించింది. మొదటిదానికి మాత్రం అభ్యంతరం కలుగవలసిన అవసరం లేదనుకున్నాడు మాధవుడు. అందుకోసం సవారి లేచినాడు. పుణ్యక్షేత్రాలన్నీ గాలించి పూర్తిగా అనుభవించదలచుకున్నాడు. అక్కడిపుణ్యాన్ని అవకాశమున్నంతవఱకూ, వీలు చిక్కినంతవఱకూ, వైరాగ్యమహిమను చవి గొంటున్నాడు. గురూపదేశాన్ని సార్థకంగా మననం చేస్తున్నాడు కూడాను.

దారిలో ఒక వైష్ణవ అగ్రహారం. అక్కడి దేవస్థానంలో 'మేళం' జరుగుతుందని తెలిసింది. మేళమంటే వైష్ణవ సాంప్రదాయార్థం వేఱు. వారిలో బైరాగులేకాక, బైరాగిణులు కూడా ఉంటారు. 'నేను-నాది' అనే మమకారాన్ని వదలి, మంచి చెడ్డలూ, వెనుకముందులూ, వావి వరుసలూ - అనే ద్వంద్వ భావాలను పరిత్యజించిన బైరాగులకూ, బైరాగిణులకూ విరివిగా జోడు కుదురుతుంది. ఐతే, సామాన్య సంసారులకు జరిగే వివాహానికీ దినికీ సంబంధం కల్పించడం సాంప్రదాయవిరుద్ధం. విదేశీయ 'కాంట్రాక్టు' పరిణయాలతోనైనా పోల్చడానికి భయమనిపిస్తుంది.

'మధుర భావసాధన' కోసం వచ్చే బైరాగిణులంతా రాత్రిపూట, పూర్తిగా బురఖాలు ధరించి, దేవాలయంలో ప్రవేశిస్తారు. దీపాల క్రీనీడల్లో వరుసలు తీరి, చేతివ్రేళ్లను మాత్రమే బయటికి చూపుతూ, కూర్చుంటారు. వైష్ణవ బైరాగులు కండ్లకు గంతలు కట్టుకొని యింకొక వరుస తీరు

(36-వ పేజీ చూడండి)

సీరియల్:

పెద్దకథ:

కుండపెంకులు

శ్రీ భమిడిపాటి రామగోపాలం

(గతసంచిక తరువాయి)

ఇంటికి రైలుస్టేషన్‌నించి బండిలో వస్తున్నాం మధ్యదార్లోనే వెంకటేశ్వర్లుమామయ్య ఇల్లు దిగి వాళ్లని ఓసారి చూసొస్తానందా మనుకున్నాను కాని అమ్మ ఒప్పుకోదు పైగా అడగడానికి నాకే సిగ్గువేసింది - చెల్లెళ్లూ తమ్ముడూ ఏమనుకుంటారో! అని

చివరికి ఇంటికి ఎళ్ళి భోజనంచేసి మధ్యాహ్నం కాఫీకూడా కానిచ్చి సాయంకాలం నాలుగు కొట్టాక "అలా వెళ్ళొస్తానమ్మా!" అని చెప్పాను

"ఎక్కడికి? వెంకటేశ్వర్లుగారింటికేనా?" అంది నవ్వుతూ

"కాదు"

"నాకు తెలీదనుకోకు"

"అనుకోడమేమిటి నీకు తెలీదు అలా తిరిగి, వొచ్చేటప్పుడు వాళ్ళింటికెల్తాను"

కాని అది అబద్ధం నేను తిన్నగా, తడబడుతున్న కాళ్ళతో వెంకటేశ్వర్లు మామయ్య ఇంటికి వెళ్లాను దారి అంతా ఎలా పలకరించాలి, ఏం మాట్లాడాలి అనుకున్నాను కాని ఏం తేలలేదు

తలుపు తీసేవుంది ప్రవేశిస్తూండగా అత్త కనపడ్డది "ఏమండోయి అత్తగారూ!" అని నోరారా పిలిచి ఆ భావానికి ఆశ్చర్యపడ్డాను

ఆవిడ నవ్వి - "ఓహో, ఎప్పుడేమిటి రావడం?" అన్నది

"పొద్దుట పదింటికి - భూషణం ఉన్నాడా?"

ఇంతలో శకుంతల, మరోయిద్దరు ఆడపిల్లలూ గదిలోంచి ఇవతలికొచ్చారు "ఓహో, బావగారు ఎప్పుడు రావడాలు?" అని నేను ఏం చెప్తున్నానో వినిపించుకోకుండానే వీధిలోకి వెళ్లిపోయింది నేను ఆశ్చర్యంతో చూస్తున్నాను

"మా చెల్లెలుగారి పిల్లలు నలుగుర్ని తీసుకురమ్మని ఎంతో ఇదయింది శకుంతల మీ మామయ్యగారు వెళ్ళి తీసుకొచ్చారు బొమ్మలకొలువూ గట్రా మా గొప్ప హడావిడిగా యిల్లు పగలగొట్టేస్తున్నారు" అంది అత్త

"వేడుకలంటే ఆడవాళ్ళవే" అన్నాను

అత్తయ్య ఇంట్లోకి వెళుతూ "రా యిలాగ!" అంది

నేనూ వెళ్ళాను

వంటింటి గుమ్మందగ్గర కెళ్ళి "అమ్మాయి సీతమ్మా! కొంచెం కాఫీ కలుపమ్మా! అంది అత్త

"వద్దత్తా, నే నింటిదగ్గర తాగే వొచ్చాను"

"పోనీ ఏంపోయింది మరోమాటు తాగుదువు గాని

వంటింట్లో ఉన్న ఆవిడ "యితనెవరూ? ఎక్కడో చూసినట్టుందే!" అన్నది

"ఆఁ - భూషణం పెళ్లిలో చూసివుంటావు మీ పెదనాన్నగారి మేనత్త మనవడు"

"ఓహో ఆ యబ్బాయా? చాలా పెరిగిపోయాడే!"

"బాగా చెప్పావు, పెరక్కుండేస్తారు?"

"ఇతనికేగదూ, శకుంతలని - ?"

"ఆఁ యితనికే"

నేను అక్కణ్ణించి కదిలి ముందు వీధివేపు వెళదామనుకొని మళ్ళా పెరట్లోకి వెళ్లాను ఊరికే వెళ్ళడం ఏమిటన్నట్టుగా కాళ్లు కడుక్కుని ఇవతలికొచ్చేశాను

భూషణం ఎక్కడా అలికిడి లేదు మామయ్యమాత్రం అదుగో గదిలో ఇంకా నిద్రపోతున్నారు

మళ్ళా వంటింటివేపే వెళ్ళాను అత్త పొయ్యిదగ్గిరుంది ఇంకెవరూ లేరు తిరిగి చూస్తే ఇందాకటి ఆవిడ నూతిదగ్గిర వుంది

"భూషణం లేడా?"

"లేదు నాయనా, వాడేమిటో మతి చెడినట్టుంటాడు ఆమధ్య వాళ్ల మామగారొచ్చి ఎబ్బెబ్బే కుర్రాడు బొత్తిగా చెడిపోయినాడంటూ వాళ్ల వూరు తీసుకుపోయినారు ఇప్పుడు కమల నెరుగుగవుగదూ నువ్వు? - ఎందు కెరగవూ? ఆపిల్ల చెల్లెలే వుంది శాంత అని దాన్నిచ్చి పెళ్లిచెయ్యాలని ఆయన వుద్దేశం మీ మామయ్యగారు వాళ్లిల్లు అచ్చిరాదంటారు ఏమిటో అచ్చిరావడాలూ మానడాలూ నమ్మేస్థితిలో లేరు మనుషులు ఏమంటావు?"

"నాకు అలాంటివాటిమీద బొత్తిగా నమ్మకం లేదు"

"కూచో అలా, పీటేసుకుని - మావాడికక్కడా, కమలన్నా, వాళ్ళ వంశమన్నా చాలా యిష్టం అసలు లేకపోతే వాడు వెళ్లేవాడే కాదు అలాగ - ఎలాగైనా ఆ శాంతే అయితే కొంత బాగుంటుంది చూడూ మరి ఆ యింటోం చొచ్చిందయితే దుఃఖం కొంత తగ్గుతుంది - ఆయన చెప్పినట్టు - ఇదుగో కాఫీ తీసుకో"

"చాలా వేగం అయిపోయిందే!"

"మీ మామయ్యకోసం చేశాను ఆయనింకా లేవలేదు లేస్తే మళ్ళా కాయొచ్చని ఆవిరిమీద పెచ్చ పెట్టిచ్చాను తాగెయ్"

"అయితే భూషణం ఇప్పట్లో రాడన్నమాట"

"అంతే మరి దసరాపండుగ ముందుంది గదా రానిస్తారా వాళ్ళుమాత్రం?"

"నేను మావాళ్ళింట్లో బయల్దేరేముందు మళ్ళా పట్నం వెళ్తున్నాం గదా, ఊసుపోతుందనుకున్నాను తీరా వొస్తే వాడూళ్ళో లేడు సరిపోయింది"

"ఊసుపోవడానికేం, వొస్తూపోతూ వుంటావు, ఏం వాడొక్కడికోసమే రావాలేమిటి? - లే దాన్లో తే సీతమ్మా, మీ పెదనాన్నగారింకా పడుకున్నారు, వెళ్ళి లేపిరామ్మా!"

సీతమ్మ బిందె దింపుకుని మళ్లా వెళ్ళిపోయింది

'ఈవిడ మీ చెల్లెలుగారి పెద్దకూతురా?"

'ఆఁ రెండోదీ మూడోదీ శకుంతలతో పిలవడానికి వెళ్లేరు నాలుగోది ఆ బొమ్మల గదిలో వుంది'

'మగపిల్లలేరా?'

'ఎవరికీ, మా చెల్లెలికా, లేకేం, ఉన్నారు దీని తరవాత ఒకడూ మూడో దాని తరవాత ఒకడున్నా పెద్దవాడు వాళ్లవూళ్ళోనే ఏదో ఉద్యోగం చేస్తున్నాడు'

నే నేమీ మాట్లాడలేదు పీటమీంచి లేచాను వెనక్కి తిరగ్గానే వెంకటేశ్వర్లు మామయ్య కనిపించాడు మామూలు ఊసు లేవో మాట్లాడుకున్నాం నే ననుకున్న దేమీ అతను మాట్లాడలేదు

'ఇంట్లో మగసాయం ఏం లేదురా, లేకపోతే ఊరికెళ్ళవలసినపని చాలా వుంది ' అన్నాడు నే నేమీ అనలేదు

* * *

మర్నాడు మధ్యాన్నం మూడయ్యేక మళ్లా వాళ్ళింటి కెళ్ళాను శకుంతల బొమ్మల గదిలో కూర్చుని పువ్వులేవో దండలు గుచ్చుతోంది పక్కన వాళ్ళ పిన్నికూతురు బుట్టలోంచి పువ్వులు పేర్చేరు పోగులుగా పెడుతోంది నేను లోపలికి వెళ్ళబోయాను

'జోళ్ళక్కడ విప్పండి ' అంది శకుంతల

ఆజ్ఞ నిర్వర్తించి లోపలికి వెళ్లాను బొమ్మలకొలువు చాలా బాగానే ఉంది ఆ మాటే చెప్పాను శకుంతలేమీ మాట్లాడలేదు కొంచెం ఒళ్లుమండింది అవతలికి నడిచాను

నాలుగ్గంట లప్పుడు నేను అక్కణ్ణించి వెళ్లిపోతూ ఒకసారి బొమ్మలగదిలోకి వెళ్లాను శకుంతల ఏదో బొమ్మను స్థలం మార్చుతూంది

'నామీద చిరికన్ను వేశావు ' అన్నాను నవ్వి కాని లోపల కోపంగానే వుంది, నిజంగా నామీద శకుంతల చిరికన్ను వేసినందుకు—

'అంటే ?'

'బొత్తిగా మాట్లాడ్డం మానేశావు'

'ఏం మాట్లాడమంటారూ ?'

'అలా వుంది నీకు !'

శకుంతల వెళ్లిపోతూ 'బాగుంది ' అన్నది

నాకు భయంవేసింది మామయ్య నిన్న మా అమ్మ ఇష్టంగురించి అసలు మాట్లాడక పోవడమూ, శకుంతల ఈ విధంగా ప్రవర్తించడమూ శకుంతల ఉత్తరంలో రాసిన వాళ్ళు ఇంకా ఏమేనా నిర్ణయాలు చేశారా అనిపించింది ఎదురుగుండా ఏముంది ? భూమి మామూలుగా చదునుగానే ఉందా లేక వంకరగా వుందా ? నేను పడిపోతున్నానా ?

మర్నాటి ఉదయం నేను బజార్లో తిరుగుతూంటే వెంకటేశ్వర్లు మామయ్య కనిపించి తను ఊరెళుతున్నట్టు చెప్పాడు

'మరి ఇంటిదగ్గిర ఎవరూ లేరు గాబోలు, మగాళ్లు ?'

'అందుకనే, నిన్ను పిల్చాను వొచ్చెయ్యమని భూషణానికి ఉత్తరం రాశాను వాడు రావాలి నేడో రేపోను ఒకవేళ రాకపోతే నువ్వివాళ రాత్రి మా యింట్లో పడుకోవాలి '

'మా అమ్మ యేమంటుందో !'

'భయంలేదు, ఏమీ అనదు మళ్లా రేపటికి మా వాడే వొచ్చేస్తాడు ఇవాళొక్క రోజే '

'పోనీ మీరే యివాళ వుండి రేపెళ్ల రాదూ ?'

'ఆయనుంటే మంగళా డెందుకు ? అర్జంటుపనిగాబట్టి — చూడు, నీకు మాత్రం బోధపడదేమిటికీ, శిస్తులు రావలసినవి సరింగా రావడంలేదు దగ్గిర కూచుని హడావిడిచేస్తేగాని యివ్వరు ఇంట్లో చూస్తే దమ్మిడీలేదు ఎక్కడో అప్పు తెచ్చి మీ అత్తకి పదిహేను రూపాయలిచ్చాను, ఇంటి ఖర్చుకని దసరా దశమి నాటికి సరస్వతీదాని మొగుడూ వొస్తారు అంచేత మరి ఆగితే లాభంలేదు ఇవాళ వెళ్లి ఎల్లుండి సాయంకాలానికల్లా రావాలి '

'ఆఁ హాఁ?'

'ఇంకోటి - పదిహేను రూపాయలిచ్చాను మీ అత్తకి చాల్తా యనుకో, ఒకవేళ పిల్లలు సరదాలో పడి ఏ సినిమాకో అని అడుగుతారు; ఇచ్చేస్తే చాలక పోవచ్చు నువ్వు కొంచెం అలాటిది చూసి నీ దగ్గిరది కొంచెం సర్దుబాటు చెయ్యి, నేను రాగానే యిచ్చేస్తాను - సమయానికి అందకపోతే ఎంత డబ్బుంటే నేం లాభం ?'

నేను మాటాడలేదు

'మరొస్తాను ట్రెయినుకి టైమయిపోతూంది '

'ఊఁ '

మామయ్య వెళ్ళిపోయాడు. నేను వెనక్కి వొచ్చేశాను

ఇంటికి వెళ్లగానే మా పెద్ద చెల్లెలు లక్ష్మి 'అన్నయ్యా నీకోసం శకుంతలొచ్చింది' అంది

'నాకోసమా ?'

'అవును వాళ్ల పిన్ని కూతుర్లిద్దరూ తనూ వొచ్చారూ'

'నాకోస మొచ్చారంటావేం ?'

'నీకోసమే నన్నయ్యా, వాళ్లమ్మ పిలిచిందిట '

నాకర్థమైంది మామయ్య నేను బజార్లో కనపడకపోవచ్చునని ఇంటికి కబురంపి రప్పించి చెప్పమన్నాడు కాబోలు

'అవునుగాని చెల్లీ, ఈ మూడురోజుల బట్టీ వాళ్లింట్లో బొమ్మల కొలువుదగ్గిరికి మిమ్మల్ని పిల్చేరేం?' అన్నాను

'లేదన్నయ్యా, యివాళే పిల్చారు '

'వాళ్ల కంటికి మనం అవసరం ఉన్నప్పుడు గాని కనపడం చూశావే అమ్మా వాళ్ల గర్వం?' అన్నాను వొస్తున్న అమ్మతో

'ఏమిటీ?'

'వెంకటేశ్వర్లు మామయ్యా వాళ్ళూ నాలుగు రోజులై బొమ్మలకొలువు పెట్టారా వాళ్లింట్లో, పోనీ మనింట్లో ఆడపిల్లలేరనా, పిలవడం మానేశారు! ఇవాళ వెంకటేశ్వర్లు మామయ్య వూరికెళ్తూ రాత్రి వాళ్లింట్లో పడుకోడానికి నన్ను పిలవమని ఇంట్లో చెప్తే వాళ్ల శకుంతలొచ్చి ఆ తోవని వీళ్లని బొమ్మలకొలువుకి పిల్చిందిట వెళ్దం మానండే, ఏమిటో చూద్దాం వాళ్ల గర్వం?' అన్నాను

'నువ్వే రాత్రి పడుకోడానికి వెళ్దం మానేయ్!' అంది అమ్మ

'అది లాభం లేదులే, వెంకటేశ్వర్లు మామయ్య బజార్లో నాకు కనపడి చెప్పాడు '

'చెప్పినా చెప్పకపోయినా అసలు .' అంది అమ్మ

నాకు ఉడుకుమోత్తనం వొచ్చి 'అఁలు అలా యేం కాదు ' అన్నాను

'అయితే వెంకటేశ్వర్లు మామయ్య ఊళ్లో లేరూ?' అంది అమ్మ

'లేరు '

'అనుకుంటూనే నిన్నటిదాకా మర్చిపోయి ఇవాళ వెళదామనుకొనేసరికి ఇలా ఐందీ! - మళ్లా ఎప్పుడొస్తారు?'

'రేపో యెల్లుండో వొస్తారు '

* * *

శకుంతల నాతో మాట్లాడ్డం బొత్తిగా మానేసింది ఆ వేళ, పడుకోడానికి వెళ్లిన నాటిరాత్రి అసలు ఊఁ ఆఁ అని అయినా అనలేదు అందువల్ల నాకు కోపం రావడం

(43-వ పేజీ చూడండి)

కథానిక:

రామనాధాయ

శ్రీ ఆయపిళ్ల సత్యనారాయణమూర్తి

ఎవడో, ఎక్కడివాడో, రామనాధాయ, - నా తమ్ముడయి కూచున్నాడు!

రామనాధాయకూ, నాకూ, ఏకోశానా రక్తసంబంధం అంటూ లేదు చిన్నతనం నుండి ఎరిగివున్న స్నేహితుడన్నా కాదు ఏవిధంగా ముఖ్యస్తంగా గాని, పరోక్షంగా గాని నాకు నేనయి కలుగచేసుకున్న పరిచయమన్నా కాదు.

ఓనాడు మాస్కూలు విడిచేసిం తర్వాత వొక్కణ్ణీ తల వొంచుకు వచ్చేస్తున్నాను ఇంటికి రామనాధాయ కనిపించి, నమస్కారం "అన్నయ్యా" అని ఎంతో ఆత్రంగా పలకరించాడు అతడు రామనాధాయ అని నాకు అప్పటికి తెలియనే తెలియదు ఎవ్వరబ్బా ఈ అలభ్యసోదరుడు అని నేను తెల్లబోయి చూస్తున్నప్పుడు అతనే తిరిగి "నన్ను మరచారా, నేను - రా-మ-నా-ధా-య-ను!" అన్నాడు తన పేరు నొక్కి-నొక్కి చెప్పుతుంటూ

నాకు ఈ వర్ణమాత్రమయినా స్ఫురణకు రాలేదు నేను ఆ ముఖాన్నే యిదివరలో చూచినట్లు జ్ఞాపకంలేదు కాకపోయినా రామనాధాయనే వ్యక్తి నాస్మృతిపథంలోనే లేడు నేనేమీ ఎరగనండీ అని చెప్పేస్తే అతనేమయినా అనుకుంటాడని 'రామనాధాయనే పేరు ఎప్పుడో ఎక్కడో వినినట్టేవుంది కాని, అంత బాగా జ్ఞాపకానికి రావటం లేదు" అన్నాను

అతను తొందరగా, మీరు మరిచిపోయినట్టున్నారు నేను మీతమ్ముణ్ని! రామనాధాయను! మీయింట అన్నిదినాలు వున్నాను!" . అని నాకళ్లల్లోకి వింతగా చూశాడు

అతను చెప్పిన విషయాలు నాకు సరిపడనందున అతడు ఈ విషయంలో తప్పకుండా పొరపడి వుంటాడని నే ననుకున్నాను "క్షమించండి'నాకు ఏమీ జ్ఞాపకం రావడం లేదు " అన్నాను అతడు కొంచెం నిరుత్సాహపడి "పోనివ్వండి మీరు మా అగ్రహారం వెంచేశారు కదూ!" అని అడిగాడు

"ఏ అగ్రహారం అండీ?"

"మాకుళ్లగ్రహారం"

"ఎక్కడ?"

"గోదావరిలో!"

ఈ విషయాలు నాకు మరీ అగమ్యగోచరంగా వున్నాయి "మాదంతా తూర్పుకోస్తా అండీ - నే నెప్పుడూ ఆకేసి వెళ్లివుండనే లేదండీ - మీరు నన్ను పొరపాటుగా భావించి వుంటారు" అని విడమర్చి చెప్పేశాను

అతనికింకా అనుమానం తీరలేదు కాబోలు "సూర్యప్రకాశరావు పంతులుగారు కదండీ తమరూ?"అని నన్ను ప్రశ్నించాడు, మిమ్మల్ని మీరేమరచారా అన్నట్టు నన్ను నాకు జ్ఞాపకంచేస్తూ.

నోరు ఓ ప్రక్కకు తిప్పి బహు వినయంగా"కాదండీ!" అని మనవిచేసుకున్నాను

అతడు పాపం చిన్నపుచ్చుకున్నాడు 'వారే, మీ రనుకున్నాను సుమండీ ఎంత పోలిక తెచ్చిపెట్టాడు భగవంతుడు . క్షమించండి తమరు మరోలా "

"అబ్బే ఎంతమాటా ఇంతకూ మనుష్యులను పోలిన మనుష్యులుండటం సహజమే!"

అతడు ఆ తరువాత నాగురించి అన్నివిషయాలు సంగ్రహంగా కనుక్కున్నాడు ఎక్కడ నివసిస్తోన్నదీ ఏంచేస్తోన్నదీ.. అన్నీను.. ఆఖరున "క్షమించండి శ్రమ యిచ్చినందుకు శలవయితే నే వెళతాను భగవంతు డనుగ్రహిస్తే తమదర్శనం తిరిగి చేసుకుంటాను" అని చెప్పి చక్కాపోయాడు.

నాకు అతనిమీద చాల జాలివేసింది అతనికి సూర్యప్రకాశరావుగారు ఎంత దగ్గరచుట్టమో ఏమో! మాటలనుబట్టి సూర్యప్రకాశరావుపంతులుగారు ఈయన్ని తమ్ముడిగా చూసుకున్నట్టువుంది పాపం అతనివల్ల, యితనికేం జరూరు పనులున్నాయో నాగురించి అన్ని విషయాలూ యితను కూలంకషంగా కనుక్కున్నాడు. కాని అతనిగురించి నేను ఒక్కవిషయమన్నా అడిగి తెలుసుకోలేదు! మనిషి మంచి మర్యాదస్తుడల్లె ఉన్నాడు. ఎంత



పొందిగ్గా మాట్లాడాడు! మరోసారి కనిపిస్తాడో, కనిపించడో పాపం! అనుకున్నాను

ఆమరునాడు శెలవ్ దినం అవటంవల్ల ఇంటిపదనే కూచున్నాను శెలవ్ దినం నాడే కాదు ఎప్పుడూ ఎచ్చటకూ నేను పోయి ఎరుగను స్కూలు పని చూచుకుని తిన్నగా దిక్కులు చూడకుండా ఇంటికి చేరడం మొదట్నుండీ కూడ నాకభ్యాసం! నేనేమీ యింటిపూచీ వహించనక్కరేదు అంతా మాఆవిడే చూచుకుంటుంది పాపం! ఇంటిగొడవ మాకెందుకని మీరనుకోవచ్చును అసలు కథతో అనుబంధంవుంది కాబట్టే! ఆమె కూరన్నా తేనీయదు నన్ను మీకెందుకండీ శ్రమ కాకపోయినా మీకు బేరసారాలు తెలీవాయెను క్యాసీ ఏరకు అణాన్నరకు పడేయించుకుని వస్తారు" అంటుంది ఏది ఎలాగయినా నాకు ఇంటిపూచీలేదు అందువల్ల శెలవు దినంనాడు ఇంటిపదనే కూచున్నాను కూర్చున్నానంటే ఊరుకే తమ్మన్నలాగ కూచోడంకాదు ఆమె వంట ఆరంభించినప్పుడు నేను కబుర్లు చెప్పటం ఆరంభిస్తాను ఆమె కూరలు తరుగుతూన్నప్పుడు, నేను ఉరికే కబుర్లేకాకుండా చిక్కుడుకాయలయితే ఈనెలుతీసి ఇయ్యటమో బంగాళాదుంపలు వగయిరాలయితే పైన తోలువొలిచి యివ్వటమో చేస్తావుంటాను ఆమె చారులో చింతపండు పపుసు పిసరు వెయ్యటానికిగ్గాని, లేక మరింకేదయినా పనిచేయటానిగ్గాని లేచివెడితే, కూడ నేనూ లేచి ఆమె వెనకాలే వెళ్లి ఆమె ఆపని ముగించగానే తిరిగి ఆమెముందు, నేను వెనకగావచ్చి ఎవరిస్థలాల్లో వాళ్లం కూచుంటాము ఇది మొదట్నుంచీ ఇద్దరకూ అలవాటయిపోయింది నేనట్లా లేచి వెళ్లకపోతే నాకబుర్ల ధోరణిలో ఓ మెట్టు ఉత్సాహం తగ్గిపోతుంది ఆమె వెనకాలగా నేను లేకపోతే ఆమె ఆకాస్త పని మరిచిపోయి తిరిగివచ్చి కూచుంటుంది ఆతరువాత చారులో చింతపండు పడకపోతటమో, కూరల్లో గాని, పప్పులో గాని ఉప్పు వెయ్యకపోవటమో, ఏదో అసందర్భపు వంట తయ్యారయి కూచుంటుంది

ఆరోజు నేనట్లా కూచుని క్రితందినం రామనాధాయతో జరిగిన వృత్తాంతం జ్ఞాపకానికి రాగా, ఆసంగతి ఆమెతో చెప్పటానికి ఉపక్రమించబోతున్నాను

"మాస్టరుగారూ!" అన్న కేక వినిపించింది నేను లేచి వెళ్లి తలుపులు తెరిచాను ఎదురుగా రామనాధాయ

"నమస్కారమండీ అన్నాడు

"నమస్తే రాండి" అన్నాను

అతడు లోనికివచ్చి కూచున్నాడు

"ఇవ్వాళ శెలవుదినం అవటంవల్ల తమరు ఇంటిపద వుంటారనుకోలేదు" అన్నాడు

"మీరలా అనుకోడములో తప్పేమీ లేదు చిరాగ్గా వుండటంవల్ల ఎక్కడకూ వెళ్లటంలేదు"

"పోనివ్వండి మంచి పనేచేశారు అనవసరంగా తిరగటం అంత మంచిపని కాదు నిన్నను మిమ్మలను చూచాను తిరిగి తమర్ని దర్శించుకోవాలని బుద్ధి పుట్టింది మా అన్నయ్య శ్రీ సూర్యప్రకాశరావుగారు కనిపించినట్టే వున్నది తమ దర్శనభాగ్యం"

"ఎవ్వరండీ ఆపంతులుగారు!"

"వారండీ! వారు ఓతూరి మా స్వగ్రామం వెంచేశారు నేనప్పుడక్కడ ఓ ట్రయినింగు స్కూల్లో మాష్టర్ని ఆయన నన్ను చూశారు ఏం అభిమానమో చెప్పలేను అదో పూర్వజన్మ సంబంధం అనుకుంటాను వారు నాగురించి అడిగి తెలుసుకుని తనతో వచ్చేయమన్నారు అంతే!- నేనేమీ ఎదురుజవాబు చెప్పలేదు వారి వెనువెంట నే బయల్దేరాను పట్నం చేరుకున్నాం వారు పేరు కెక్కిన పెద్దప్లీడరుగారు చాలా భారీ అయిన పలుకుబడి



వారిది నాకు అక్కడ ఏమీ పనికూడ లేదు ఊరికే వారి వెంట కోర్టువరకూ వెళ్లటం తిరిగి వారి వెనువెంటనే యింటికి చేరుకోనటమున్నూ ఇంట్లో ఆయన తమ నౌకర్లతోను చాకర్లతోను చెప్పేశారు నన్ను చాల గౌరవంగా చూసుకోవలసిందని ఆ యిల్లాలు పాపం నన్ను తన తోబుట్టువల్లె చూచుకుంది రెండేళ్లపాటు జీవితం హాయిగా గడిచిపోయింది నన్నతడు తమ్ముడూ అని నోరార పిలిచేవాడు నాకు పాపం పెళ్లి చేయాలని తలపెట్టాడు కూడ"-రామనాథాయకళ్లు చెమ్మగిల్లాయి చేతి బొటనవ్రేలితో కనుఅయిమూలలో ఇముడుకుపోయిన నీటిబొట్టును పైకి విదలించి ఒక్క నిట్టూర్పు విడిచాడు

"పాపం ఎంత దయార్ద్ర హృదయుడు" అన్నాను

"మన కా అదృష్టం లేకపోయిందండీ"

నే నూహించుకున్నాను - సూర్యప్రకాశరావుగారు మరణించి వుంటారని - కాని అంతలోనే తిరిగి అనుకున్నాను ఆయన మరణించి వుండడం అసంభవం ఆయన మరణించేవుండే పక్షంలో అతని గురించి ఇతను వెదకటానికి బయల్దేరడు ఇంతకూ ఈ ఆసామికి అదృష్టం లేకపోవడంలో అసలు విషయం వివాహం తప్పిపోవడం కాబట్టి - అదే విషయాన్ని ఆయన్న అడిగాను 'పాపం! మీ పెళ్ళి ఆగిపోయింది గావాల?'

"నా పెళ్లి ఆగిపోవడముతో ఊరుకున్నా బాగుండునండీ నన్ను తోబుట్టువల్లే చూచుకుంటూన్న ఆయనగారి భార్య హఠాత్తుగా 'హరి'మంది ఆమె మరణించటం - ఆయనగారు నాకోసం ఖాయపరచిన సుముహూర్త, శుభలగ్నాన, ఓ పదహారేళ్ల పడుచు మెడలో పుస్తె కట్టేయటం జరిగిపోయినయ్ ఆమెగారు ఇంటో అడుగుపెట్టడమేమిటి, నాకు ఉద్వాసన చెప్పడమేమిటి రెండూ ఒక్కసారి జరిగినయ్ ప్లీడరు సూర్యప్రకాశరావు అన్నయ్యగారు నన్ను చాటుగా తీసికెళ్లి ఎంతని ఏడిచారు! "తమ్ముడూ! ఎప్పుడయినా భగవంతు డనుగ్రహిస్తే తిరిగి కలుసుకుందాం అని నన్ను కావలించుకుని ఎంత వద్దంటూన్నా వినకుండా చేతిలో వందరూపాయ లుంచాడు మా ఊరు పోయాను అయిదు సంవత్సరాలు ఎలాగో గడిపాను ఆ తరువాత ఉండటానికి మనస్సు నిలిచింది కాదు సూర్యప్రకాశరావు అన్నయ్యగారికొరకు వారి ఊరు వెళ్లాను కాని వా రక్కడ లేరు కుటుంబంతోకూడ ఎక్కడకో వెళ్లిపోయారట - ప్రాక్టీసు ఎత్తికట్టి నేను వెళ్లిపోయిన కొన్ని దినాలవరకూ ఆయన నిద్రాహారాలు మానుకున్నారట నన్ను తోబుట్టువకన్నా ఆదరంగా పెంచిన నా అన్నయ్యను అన్వేషిస్తూ ఇల్లా పిచ్చివాడల్లే తిరుగుతున్నాను మీలో మా అన్నయ్య దర్శనమిచ్చాడు-మీరూపంలో, మాటల్లో, చేతల్లో నా అన్నయ్య సూర్యప్రకాశరావుగారే నాకు తిరిగితిరిగి కనబడుతున్నారు మీరు నా అన్నయ్యగారే! మిమ్మల్ని నేను విడవను మీ పాదాలదగ్గర పడివుంటాను మీ సేవ చేసుకుని నా శేష జీవితాన్ని గడుపుకుంటాను నా అన్నయ్యా! నన్ను రక్షించవూ!" అని రామనాథాయ నా పాదాలమీదపడి వెక్కివెక్కి ఏడిచాడు రోదనపెట్టాడు నా హృదయం నీరయ్యింది ఒక్క నిముషం చైతన్యం తప్పినంత పనయ్యింది ఇంత అకస్మాత్తుగా అతడీ పనికి దిగుతాడని నేను అనుకోలేదు కడకు ఊహించనన్నా లేదు ఏమని చెప్పటానికిగాని, చెయ్యటానికిగాని నాకు శక్యం కాలేదు ఇదివరలో ఎప్పుడూ ఇటువంటి విషమ పరిస్థితి నాకు కలుగలేదు ఎప్పుడయినా దిటవుగా కోపంవచ్చినప్పుడు పిల్లలమీద చేయి ఎత్తబోతే - "మాస్టరుగారూ కొట్టకండీ! మీకు నమస్కారమండీ," అని పాదాల మీద పడతారు వెంటనే ఎత్తినచేతిని దింపేసి వాళ్లను పొమ్మనటంమట్టుకే ఎరుగుదును

ఏం చెప్పటానికి, ఏం చెయ్యటానికీ తోచక 'ఎబ్బే-లేవండీ- అదేమిటి" అనేసి వంటింటివైపు నడిచివెళ్లాను సలహా కోరేందుకు

"సరళా! ఇట్లారా మాట!" అన్నాను

ఆమెవచ్చి నించుంది అతడి వృత్తాంతం ఎక్కడ మొదలు పెట్టాలో, ఎలా అంతం చేయాలో ఆమెకు చెప్పటానికి ఎలా వీలు కలుగుతుందో అని తికమకలు పడుతూండగానే—

ఆమె నాజేవురించిన మొహంలోకి చూస్తో - "హుం విన్నా నంతాను బాగానే వున్నది ఇంకేం-మీకు మంచి తమ్ముడే దొరికాడు! అన్నది

"ఏం చేయ మంటావు?"

"మీ ఇష్టం!"

"రెండు దినాలుండి పోతాడు"

"మీ ఇష్టం అన్నాను కదూ!"

ఎవడో, ఎక్కడివాడో, రామనాథాయ!-నాకు తమ్ముడయి కూచున్నాడు!

రెండు రోజులుకాదు రెండు నెలలాయ రామనాథాయ నాపంక్తి భోజనం రెండు పూటలా ఆరగిస్తున్నాడు! అతను నన్ను అన్నయ్యగారనే పిలుస్తాడు నేను మట్టుకు 'రామనాథాయ'అనే పిలుస్తున్నాను

రామనాథాయ ఓ విచిత్రమయిన వ్యక్తిగా మారాడు నేను స్కూలుకు పోతున్నప్పుడు, నాతో స్కూలువరకూ వచ్చి నన్ను అంపకం పెట్టిపోతాడు తిరిగి స్కూలు విడిచేవేళకు వచ్చి నన్ను కలుసుకుని నా వెనకాలనే ఇంటికి చేరుకుంటాడు దారిలో ఇంటికి కావలసిన సామానులు కూరలు కొని పట్టుకుంటాడు నాకు ఒదిగి పొదిగి నడుస్తాడు

ఒకనాడు బజారులో నన్ను నిలుచుండబెట్టి - తనుపోయి ఒక జత చెప్పు జోళ్లు చేతితో పట్టుకొచ్చి "అన్నయ్యా యివి మీరు తొడిగి చూడండి"అన్నాడు అంతవరకూ నాకు కాలిజోడు అవుసరమే లేకపోయింది తొడగి చూచాను సరిపోయినవి "అందమయిన జోడు కాలికి సరిపోయింది ఇవి మీరు వుంచండి" అని బలవతంమీద ఒప్పించాడు నన్ను

రామనాథాయ అన్ని పనులూ బాగానే వున్నయిగాని ఇంట్లో ఓ పెద్ద చిక్కు తెచ్చిపెట్టాడు

ఈ కరువు దినాల్లో అతను ఓ బరువు అనిగాని, లేక పనిపాట్లుచేయ లేక మా ఆవిడ కష్టపడుతున్నదనే విచారంగాని ఏమీ నేను భావించడములేదు ఎందువల్లనంటే రామనాథాయ పైన నాకెంత సహాయకారిగా వుంటున్నాడో ఇంటివద్ద సరళకు అంత సహాయకారిగానే వుంటున్నాడు సరళను ఎప్పుడూ "ఒదినా!" అని పలుస్తాడు ఆమె మట్టుకు రామనాథాయ అనే పిలుస్తుంది ఇంటివద్ద ప[illegible] నీరంతటనీ పైన పైపువద్దకు పోయి తెస్తాడు బజారుకుపోయి ఇంటికి కావలసిన సమస్తమయిన సరుకులూ తెస్తాడు కూరలు తరుగుతాడు ముఖ్యంగా - దర[illegible] ఖాస్తు, మంజూరులేని మా ఆవిడ నెలవా[illegible] మూడురోజుల శలవుల్లోనూ, నా చెయ్యి కాల్చుకోకుండా తనే నడుంకట్టి ఆలోటు కించిత్తయినా లేకుండా చేస్తున్నాడు!

చిక్కు ఎక్కడ అంటే - ఎప్పుడూ నన్ను ఎడమరిచి ఎరుగని ఇల్లాలుకూ నాకూ పగటిపూట తెగుదంపులు చేసేశాడు

నేను ఇదివరకటల్లే ఎప్పుడయినా వంటయింటివయిపు వెళ్లబోతే - మీ కెందుకండీ శ్రమ పోయి గదిలో చల్లగా కూచోండి! అంటుంది సరళ 'అవు నన్నయ్యగారూ'

(38-వ పేజీ చూడండి)

పచ్చీస కాయలు

(11-వ పేజీ తరువాయి)

ఇద్దరో ఉండటమూ ఇప్పటి మన ఫ్యాషెన్ గాని-ఈ ఆటలో మాత్రము బాగా పందేలు పడటమూ - ఎక్కువ సంఖ్యలో కాయలు ఎక్కటమూ - త్వరగా చంపుకు అందటమూ - ఘనముగా ఎంచుతారు కాయలు ఎక్కకపోయినా - చంపుడు అందకపోయినా ఈ ఆటలో మాత్రము ఫాషెన్ కాదు అపజయ మన్నమాట! ఆటలో ఇంకా పాత ఆచారాలే ఉన్నాయి!

మీ అబ్బ! మీ కెప్పడూ హేళనే! మాట మాటకూ ఫాషెన్ సంగతి ఎత్తుతారు! సులోచనమ్మగారూ! మీరు పందెము వేయండి

సులో ఆఁ (పందెము వేసి) దస్ నాలుగు మావి మరో రెండు కాయలు ఎక్కినాయి తారాబాయిగారూ! పందెము పెట్టుతున్నాను పచ్చీసుతో ఒక కాయా-నాలుగుతో ఒక కాయా - మొత్తము మావి రెండు కాయలు ఎగిరిపోయాయి

తారా (పందెము వేసి) పచ్చీసు నాలుగు మావి మళ్ళీ రెండు కాయలు ఎక్కినాయి మీరు చంపితే మాకు భయమనుకున్నారా?

కమ (పందెము వేసి) చౌదా నాలుగు

మీనా (పందెము వేసి) దస్ మూడు అమ్మయ్యా ఇప్పటికి నాకు పందెము పడ్డది అప్పుడే నా పార్ట్నరు కాయలన్నీ ఎక్కించి ఒక్కటే మిగిల్చింది ఈ పందెముతో అది కూడా ఎక్కింది గాని

సులో: ఎక్కి కూర్చున్నాయి మీ కాయలన్నీ ఇంకా చంపు డందుకో లేదు చంపు డందకపోతే కాయలు పంటకు రావు

కమ అంటే మీ కాయలకు స్వర్గము లేదన్నమాట మీనాక్షమ్మగారూ వింటున్నారా?

సులో పోనీయండి మనము ఎగతాళిగా అన్న మాటలైనా తరువాత కోపకారణాలవుతాయి పందెము నాది కదూ! (పందెము వేసి) పచ్చీసు మూడు మళ్లీ మావి రెండు కాయలు ఎగిరిపోయాయి

మీనా మా కాయలు ఎట్లా చచ్చిపోయినాయి?

తారా మా కాయలు ఎట్లా చచ్చిపోయినవో చెప్పండి

కమల: ఎట్లా గేమిటే? పచ్చీసుతో ఒకటీ - మూడుతో ఒకటీనూ

తారా: ఇదివరలో కూడా ఇట్లాగే రెండు కాయలను ఒక్క పందేనికి చంపివేశారు ఏం మీ కొక్కరికే పందెము పెట్టటము వచ్చునని కాబోలు అట్లా చంపేస్తున్నారు

కమల మాకు పందెము పెట్టటము వచ్చునని కాదు ఎవరు పెట్టినా మీ కాయలు చచ్చేవే! పందెము వరుసగా పడ్డది - కాయలు వరుసగా చచ్చాయి! దాని కేమిటి?

మీ ఆ పందెము పడటమూ చూస్తునే ఉన్నాము! గవ్వలన్నీ చేతిలో పేర్చుకొని పందెము వేస్తే పడదూ మరి? పచ్చీసులూ పడతాయి - తీసులూ పడతాయి

కమల ఛీ ఛీ! నే నట్లా చెయ్యలేదండి

తారా మీ మాటలను మేము ఎట్లా నమ్మగలము?

మీనా అవునండి మీరు చెప్పిన మాట మేము ఎట్లా నమ్మతాము చెప్పండి పోనీ మేము ఈ మాటంటే మీరు నమ్మతారా?

కమ ఎందుకు నమ్మము? నిజమైన మాట అందరూ నమ్మవలసిందే!

తారా నిజమైన మాటా! అది ఎట్లా ఉంటుంది?

సులో పందెము పడితే చూసికూడా అట్లా ప్రశ్నిస్తారేమి?

కమ ఎట్లా నమ్మటమూ అనిఅంటే—నేను అబద్ధమాడకుండా ప్రమాణముచేసి చెప్పుతున్నాను కనుకనూ - పందెము చేతికి వచ్చినట్లు వేశాను కనుకనూ-మీరు నమ్మాలి

సులో పందెము వేస్తూఉండగా మీరంతా చూశారుకనుకనూ అందులో ఏమీ కృత్రిమములేదుకనుకనూ మీరు నమ్మాలి

తారా పోటీలు వేసుకొని సమర్థించుకుంటున్నారే యిద్దరూ?

మీనా (వెక్కిరింపుగా) ఎట్లా వేసినా బాగానే ఉంటుంది!

సులో ఇంతకూ ఏమిటి మీ ఉద్దేశ్యము?

తారా: ఆ పందెము వేసేటప్పుడే నాకు అదోకలా తోచింది సుమా! గవ్వలన్నీ చేతితో పేర్చినట్లుగానే పడ్డాయి అందుకని ఆ పందేన్ని మేము నమ్మము

కమల మేము గెలుస్తున్నామనా మీరు విచారపడటము?

తారా మాకటువంటి ఉడుకుబోతు వేషాలు లేవు

సులో అయితే మాకు ఉన్నాయనా మీ ఉద్దేశ్యము?

మీనా మేము ఆమాట అనలేదుగాని పందెము మాత్రము ఒప్పము

సులో నమ్మకముగా మేము వేసినప్పుడు మీరు నమ్మకపోతే ఎల్లాగ? ఆట నడచేది ఎట్లా?

తారా & మీనా: మేము నమ్మము. ముమ్మాటికి నమ్మము

సులో నేను అంతనమ్మకముగా వేసిన దానిని మీరు నమ్మకపోతే ఆడటము ఎట్లా?

కమ ఆమె పందెము మీరు నమ్మకపోతే ఎట్లా ఆడుతుంది?

తారా. నమ్మకము లేదుకనుక నమ్మకము లేదన్నాము

సులో అసలు ఇతరులను నమ్మనివారు ఎవరో తెలుసా?

మీనా ఆఁ? ఎవరు చెప్పండి?

తారా ఏమిటో చెప్పండి

సులో అపనమ్మకస్థులే ఇతరులను నమ్మరు

తారా-అంటే ఏ మన్నమాటా?

మీనా అంటే మేము అపనమ్మకస్థుల మనా అర్థము?

సులో ఏమో మీ సంగతి మీకే తెలియాలి

తారా: మాకు తెలిసేది ఏమిటండీ? అప్పటినుంచీ అన్నీ పెడర్థాల మాటలు మాట్లాడుతున్నారు పావలా మందు ఎనిమిది అణాలకు అమ్మటమేనా మాకు తెలిసింది

కమ: ఏంచెయ్యాము మరి? మాకు పుణ్యానికి సౌకర్యా - ఇల్లూ *Furniture* వస్తున్నాయా మరి?

మీనా: ఓహో! మాటలు మారిపోతున్నాయే! అవన్నీ వారికి గనుక ఇచ్చారు గానీ అందరికీ యిస్తారనుకున్నారా?

తారా: అవును మరి సామాన్యులకు ఇస్తారా మరి?

సులో: మీరు సమర్థించబోకండి కన్నుమూసి కన్ను తెరిచే అంతలో పేరు పేరు వరుసనా ఇళ్ళను కట్టించే మీరు - సర్ది చెప్తున్నారా?

కమ: సులోచనమ్మగారూ! పోనీయండి తగవు పెంచినకొద్దీ పెరుగుతుంది

తారా: ఏమిటండీ పెరిగేది? వీళ్ళసంగతంతా నాకు తెలుసు ఎందుకని ఊరుకున్నానుగాని వీళ్ళకుటుంబాలలో ఉన్న నీతి నాకు తెలుసు

కమ: అబ్బ! అదంతా ఎందుకు లేద్దురూ?

మీనా: ఏమండోయి మాటలు సరిహద్దులను దాటిపోతున్నాయి అప్పటినుంచీ ఊరుకున్నాను వైగుణ్యాలసంగతి మాకూ తెలుసు

కమల: మీనాక్షమ్మగారూ! మాట్లాడేది మనము స్త్రీలము - మగవాళ్ళ ఉద్యోగాలూ - జీతాలూ ఇక్కడ - మనకెందుకు?

తారా: వాళ్లవి కాకపోతే మనకు ప్రత్యేకముగా ఉన్నాయేమిటి? వాళ్లవైతేఏం - మనవైతే యేం? అట్లా లాయరు మాటలు మాట్లాడుతారేం?

కమల: అందుకనే మనముకూడా పచ్చీసుకాయలులాగే ఉంటున్నాము

సులో. ఏమండోయి! ప్రపంచాన్ని ఏలేది వకీళ్లూ డాక్టర్లూ కాదు!

కమ: మరి ఎవరూ? కమిషనర్లూ - ఇంజనీయర్లా?

తారా: ఛీఛీ! ఏమి సంభాషణ! మితిమీరిపోతున్నది ఇటువంటప్పుడు ఆట చాలిస్తేనే మంచిది

సులో: ఇటువంటి చోటికి రావటము నాదే తప్పు

మీనా: సరదాగా ఆడుకుందామని రమ్మన్నానుగాని - నాతో ఆడటానికి వీళ్లు తగనివాళ్లు అందుకే మావారు అందరితో కలియవద్దని చెప్పుతూ ఉంటారు

కమ: వేషములో ఉన్న నాగరికత మాటలోకూడా ఉన్నదని భ్రమించాను సుమా!

తారా: ఎరక్కపోయి వచ్చాను ఇంకెప్పుడూ రాకూడదు ఛీఛీ

మీనా: ఇంకెప్పుడూ పచ్చీసుమాట తలపెట్టకూడదు ఛీఛీ

★

అర్థంకాని బాధ

(9-వ పేజీ తరువాయి)

కళ్ళు గుమ్మందగ్గర నిలబడిఉన్న నామీద పడ్డాయి

కుడికాలిమీద బరువు ఎడమకాలిమీదికి మార్చుకుంటూ, అంటే నిస్సహాయంగా దీనంగా నేనుకూడా ఆమె కళ్ళల్లోకి చూశాను

సరిగా ఆ సమయంలో నాకు మరొక ఉదంతం తలపుకు వచ్చింది

ఒకప్పుడు ఒక మిత్రుని ఇంటికి వెళ్లాను. నా మిత్రునికొడుకు ఎనిమిది తొమ్మిదేళ్ళవాడు తన కుక్కపిల్లతో ఆడుకుంటూ దానికి గమ్మత్తులు నేర్పుతున్నాడు

కుక్కపిల్ల ఎదురుగా కర్రపుల్ల పెట్టి 'ఊ' అన్నాడు వెంటనే దాన్ని చేత్తో పట్టుకుని పైకెత్తి పుల్లమీదనుంచి దాటించాడు తిరిగి కుక్కపిల్లని మొదటి స్థానంలో కూర్చోపెట్టాడు దాని ఎదుట కర్రపుల్లపెట్టి "ఊ" అని, సంజ్ఞచేశాడు అది అర్థంకానిచూపు చూసి కదలకుండా అలాగే కూర్చుంది

కోపంవచ్చిందేమో ఒక్క దెబ్బ వేశాడు ఆ కుక్కపిల్ల నిస్సహాయంగా దీనంగా వాడివైపు చూచింది తిరిగి కర్రపుల్ల దాని ఎదుట పెట్టి, దూకమన్నాడు అది అలాగే కూర్చునిఉంది

ఏమనుకున్నాడో దానికి మళ్ళీ పాఠం చెప్పాడు తిరిగి పరీక్షాసమయం ఆసన్నమైంది సంజ్ఞచేసి, దూకమన్నాడు అది దూకలేదు కొట్టాడు నాలుగయిదు పర్యాయాలు ఇలాగే జరిగింది ఆ పిల్లవాడు దూకమని ఆదేశించడము, అర్థంకాక అది అలాగే ఉండడము, వాడు కొట్టడము, అది నిస్సహాయంగా వాడివైపు చూస్తూ ఉండడము జరిగింది


ఆ బాలుడికి కోపం రెచ్చిపోయింది ఆఖరిదెబ్బ గట్టిగా తగిలింది అది అన్ని పర్యాయాలు దెబ్బలు తింది అర్థంకాని బాధ పడింది తన తెలివితక్కువకు లోలోపల సిగ్గుపడిందేమో కూడా తిరుగుబాటు చేయలేదు ఆఖరికి తన చిన్ని యజమానిదగ్గర నుంచి పారిపోయి, ఆ బాధ తప్పించుకోడానికైనా ప్రయత్నించలేదు కాని, ఆఖరిదెబ్బ మాత్రం భరించలేకపోయింది కాబోలు వేదనాసూచకంగా ఒక్క మూలుగు మూలిగింది ఆ సమయంలో ఆ కుక్కపిల్ల కూడా తనబాధ తప్పించమని కాబోలు, ఆ గది అంతా అలాగే నిస్సహాయంగా కలయచూసింది

తన ప్రియమైన కుక్కపిల్ల మూలుగు ఆ బాలుని హృదయం కరిగించిందేమో అమాంతం దాన్ని పైకెత్తి పొదివి పట్టుకుని, 'పరవాలేదులే, టైగర్ పాపం నీకు రాలేదేం మళ్ళీ ఇంకోసారి చెబుతాలే' అంటూ దాన్ని ముద్దు పెట్టుకున్నాడు

ఆ కుక్కపిల్ల బాధంతా ఒక్క తృటిలో మరిచిపోయి, ఆనందంతో, కృతజ్ఞతతో ఒళ్లంతా వణికిపోతూఉండగా, తన చిన్ని యజమానిమూతి ఆప్యాయంగా నాకింది

ఇంతకీ, అంతలోనె నేను దిగిపోవలసిన స్టేషన్ రావడంచేత, ఆ నా రైలు మిత్రుల ఉదంతం ఏవిధంగా ముగిసిందో చెప్పలేనందుకు క్షమిస్తారుకదూ?

★



రత్నాల పేరు

సేకరణ: శ్రీ రెంటాల గోపాలకృష్ణ

సీతమ్మ నీచిన్న ప్రాయంపు నాడు
రాముడు రత్నాల పేరంపినాడు
పేరుతో పెట్టెడు సొమ్మంపినాడు
సొమ్ములు శోభిల్ల పసుపంపినాడు
పసుపుతో పాలేటి నీళ్ళంపినాడు
నీళ్ళకు నిమ్మల బావంపినాడు
బావికి బంగారు మెట్లంపినాడు
మెట్లకు వెయ్యంగ చెట్లంపినాడు
చెట్లకు చేమంతి పూలంపినాడు
తుంగభద్రవద్ద దొంగలున్నారు
దాచుకో సీతమ్మ రత్నాలపేరు
దాచుకోకుంటేను దోచుకుంటారు.



జరిగిన కథ —

1537 వ సంవత్సరంలో ఇంగ్లండురాజైన హెన్రీకి ఎడ్వర్డు అనే కొడుకూ, నిరుపేద జాన్ కాంటీకి టామ్ అనే కొడుకూ ఒకేరోజున జన్మిస్తారు అదేం విచిత్రమోగాని ఇద్దరిదీ ఒకేపోలిక ఒకరోజున టామ్ రాజభవన కేసి వెళ్లగా యువరాజైన ఎడ్వర్డు అతన్ని లోనికి తీసుకుపోయి ఆదరిస్తాడు ఒకరి జీవిత ఒకరు చూడాలనే ఆసక్తితో దుస్తులు మార్చుకుంటారు ఎడ్వర్డు పేదదుస్తుల్లో బైటకురాగానే ప్రజలతన్ని పేదబాలుడుగానే భావిస్తారు అతడు తను యువరాజునంటున్న కొద్దీ అవమానిస్తారు అక్కడ యువరాజు వేషంలో ఉన్న టామ్‌ను ఎడ్వర్డే అని అంతా అనుకుంటారు అతడు తను పేదవాడినని చెప్పినా వినరు యువరాజుకే పిచ్చెక్కినట్లు భావిస్తారు ఈలోగా వృద్ధరాజు హెన్రీ చనిపోవడం యువరాజుగా చెలామణీ అయ్యే టామ్ రాజు కావడం జరుగుతుంది అసలు రాజు ఎడ్వర్డును జాన్ కాంటీ తన కొడుకేనని భావించి బాధిస్తూఉంటాడు అతని చేతుల్లోంచి ఎడ్వర్డును మైల్స్ హెండన్ అనే వీరయువకుడు రక్షిస్తాడుగాని ఎడ్వర్డు తిరిగి జాన్ కాంటీకే పట్టుపడతాడు మళ్లీ తప్పించుకుని ఒక నిర్జనారణ్యంలోకి పారిపోతాడు ఇక చదవండి

22

బాలరాజు ఊరిబయటకు వచ్చేశాడు కనుచూపు మేర దూరంలో ఒక అరణ్యం కనిపిస్తోంది జాన్ కాంటీ, హ్యూగోలు తన్ను వెంటాడుతున్నారని తెలుసుకున్నాడు కనుక తనకు ఆశ్రయమిచ్చేది అరణ్యమే ననుకున్నాడు గబగబ నడిచి అరణ్యమధ్యం చేరుకున్నాడు అక్కడ అంతా గాఢ నిశ్శబ్దంగా వున్నది అప్పటికే సాయంకాలమైనందున చలిగాలి వీవసాగింది నడుస్తుంటే వెచ్చగా ఉంటుందని ఆగకుండా నడవసాగాడు

నిశ్చలంగా ఉన్న నీటిలో చిరుకెరటాల కదలికలు బయలుదేరి

అనువాదం:
శ్రీ
నండూరి రామమోహనరావు

నట్లు అప్పుడప్పుడు గాఢనిశ్శబ్దాన్ని భంగంచేస్తూ చెట్లగుండా ఏవో ధ్వనులు వినబడు తున్నాయి. అవి ఎండిన ఆకుల గుసగుసలా? దెయ్యాల రహస్య సంభాషణలా? ఏమైందీ తెలియడంలేదు. ఆ అస్పష్ట శబ్దాలు నిశ్శబ్దంకంటే భయావహంగా ఉన్నాయి

అలా ఎంతో దూరం నడిచాడు పోయినకొద్దీ చెట్లు దట్టమౌతున్నాయి, చీకటికూడా దట్టమౌతున్నది. ఏదైనా తిన్నని బాట కనిపిస్తుందేమో, రాత్రి ఉండటానికేదైనా సురక్షిత స్థలం దొరుకుతుందేమో అనే ఆశతో బాలరాజు నడిచిపోతున్నాడు తొందరగా నడవాలనే కంగారులో అనేకసార్లు దారితొలగి ముళ్ల తీగల్లోనూ, పొదల్లోనూ చిక్కుపడ్డాడు

ఇంతలో దూరాన మిణుకు మిణుకు మంటూ వెలుతురు కనబడింది. బాలరాజు హృదయం సంతోషంతో గంతు లేసింది. చకచక నడిచి వెలుతురువచ్చే స్థలాన్ని సమీపించాడు. అదొకపూరికొంప తెరిచిన కిటికీ గుండా దీపకాంతి వస్తోంది హఠాత్తుగా నిశ్శబ్దాన్ని చెదరగొడుతూ మాటలు వినిపించాయి. బాలరాజు హడిలిపోయి పారిపోదామని వెనక్కి తిరిగాడు కాని ప్రమాదమేమీ లేదు. ఎవరో గొంతెత్తి ప్రార్థన చేస్తున్నారంతే బాలరాజు కిటికీవద్ద బొటన వేళ్ల మీద నుంచుని లోపలికి చూశాడు అది చిన్నగది. ఒకమూల కుక్కిమంచం, దాని మీద గడ్డిపరుపు, ఒకటో రెండో కంబళీలుఉన్నాయి. ఇంకొక మూల మూడు నాలుగు కుండలు, దాకలు, పెనం, ఇతర వంటసామాను ఉన్నాయి మంచం దగ్గరగా ఒక చిన్న బెంచీ, కూర్చునేందుకొక ముక్కాలి పీట ఉన్నాయి. వెచ్చదనం కోసం పొయ్యిలో వెయ్యబడిన మంట ఉజ్వలంగా మండుతోంది

ఒకపెడగా పూజాస్థలం. కొయ్యపెట్టె మీద కొవ్వొత్తి వెలుగుతున్నది దాని పక్కన తెరిచిన పుస్తకం, బైబిలుగావును, ఉన్నది పుస్తకంపక్కన మనిషి పుర్రెఉన్నది. ఇవి ఆగదిలోని నిశ్చేతన నిర్జీవ పదార్థాలు పెట్టెపక్కన సజీవపదార్థమొకటి సాష్టాంగంగా పడుకుని ఉన్నది

అతడొక డెబ్భయ్యేళ్ల వృద్ధుడు. ప్రార్థనపద్యాలు ఉచ్చరిస్తున్నాడు కాబట్టి సజీవుడుగా ఉన్నాడనుకోవలసివస్తున్నది గాని చూట్టానికి చచ్చిపోయినవాడిలాగ పడి ఉన్నాడు మనిషి దుస్తులను బట్టి మతగురువని గ్రహించవచ్చు. ఏ అపాయమూ లేకుండా మతగురువు నివాసంవంటి సురక్షిత స్థలానికి వచ్చినందుకు బాలరాజు సంతోషించాడు తలుపు తట్టాడు మతగురువు సాష్టాంగభంగిమంనుండి లేచి జవాబిచ్చాడు.

“రావచ్చు కాని నీ పాపాలు అక్కడే దులుపుకుని రావాలి, ఇది పవిత్రస్థలం ”

తలుపు తెరుచుకుని బాలరాజు లోనికి ప్రవేశించాడు వృద్ధుడు బాలుణ్ణి పరకాయించి పరీక్షగా చూసి “ఎవరు నువ్వు?” అన్నాడు


“నేను మహారాజును ”

వృద్ధుడు బ్రహ్మానందపరవశుడై “రండి రండి మహారాజా!” అని ఆహ్వానించాడు. ఆనందం వల్లనో, లేకవృద్ధాప్యంవల్లనో తెగ కంపిస్తూ, ఎక్కడి వస్తువు లక్కడ గబగబ సర్దేశాడు బెంచి ఖాళీచేసి పొయ్యిదగ్గరగా వేసి బాలరాజును కూర్చోపెట్టాడు. ఒక్కక్షణం ఆపకుండా “రండి, రండి, అయ్యా, దయచెయ్యండి, మహారాజా కూర్చోండి, రండి, అయ్యా—” అని వాగుతూనే వున్నాడు పొయ్యిలో కట్టెలువేసి మంట ఇంకా పెద్దది చేశాడు

“రండి రండి, మహారాజా! అనేకమంది ఇదివరకిక్కడకు ఆశ్రయంకోసం వచ్చేవారు. కాని అందర్నీ తరిమేశాను. తమరు మహారాజులు కనుక రానిచ్చాను. అందులో తమరు రాజ్యంపరిత్యజించి, భోగవిలాసాల నన్నిటిని సన్యసించి మురిగ్గుడ్డల్లో వచ్చారు కనుక ఇదే నా హృదయపూర్వక స్వాగతం. ఇదే నా త్యాగ పూర్వక ఆహ్వానం రండి అయ్యా, రండి ” బాలరాజు వృద్ధుణ్ణి వారించి అసలు సంగతి చెప్పబోయాడు. కాని అతడు వినిపించుకుంటేగా, శరవేగంతో వాగేస్తున్నాడు


“తమరిక్కడ తపస్సు చేసుకుంటారాఅండి? చాలా బావుంటుంది ఇక్కడ గొడవ, చీకు, చింతా ఏమీ ఉండదు. పైగా స్వర్గం ఇక్కడికి చాలా దగ్గరండి. నిశ్శ

(26-వ పేజీ చూడండి)




తల్లిలేనిపిల్ల సిండరెల్లా సాటిలేని సౌందర్యం, దీటులేని సౌజన్యం—ఇవే ఆమెకున్న సొమ్ములు
నిర్మల హృదయంతో నిఖిలప్రకృతినీ ఆమె ప్రేమిస్తుంది, అలాగే ప్రకృతికూడా ఆమెని ప్రేమి
స్తుంది తూర్పు తెల్లవారకుండానే పిట్టలు మేలుకొలుపులు పాడతాయి చిట్టెలుకలు కిచకిచలు
పెట్టి బలవంతాన నిద్రలేపుతాయి వాటితో సరదాగా ఆడుకోడానికూడా వ్యవధి ఉండదు





రెలా"
టూన్‌చిత్రం
డిరూవిడుదల

నిద్రమైకం తీరని బరువైన కళ్లతోనే తను పడుకునే అటకగదినుండి దిగివస్తుంది సవతితల్లి,
సవతిచెల్లెళ్లు మేలుకోకముందే ఆమె చెయ్యవలసిన ఇంటిచాకిరీ బోలెడుంటుంది వాళ్లు క్రితం
రోజున విడిచిన మాసినబట్టలు ఉతకాలి ఇల్లంతా అద్దంలా తళతళ మనేట్టు తుడవాలి ఈచాకి
రీలో ఏకొంచెం లోపంజరిగినా సవతితల్లి బ్రహ్మరాక్షసిలాగ విరుచుకు పడుతుంది



ద్దంగా ప్రార్థన చేసుకోడానికి, బైబిలు పఠించడానికి, ధ్యానం, జపం మొదలైన కర్మకాండకి ఇంతకంటే మంచిచోటు లేదండి కందమూలాలు, ఫలాలు కావలసినన్ని దొరుకుతాయి ఆత్మను పరిశుద్ధం చేసుకోడానికి శరీరాన్ని చితగ్గొట్టవలసిఉంటుందిగదండి, అందుకు నుంచి ఫస్టుక్లాసయిన బెత్తాలు ఇక్కడ సమృద్ధిగా దొరుకుతాయి ఇక్కడికి జనం రారు కూడాను మన ఇష్టారాజ్యంగా ఉండచ్చు. ఏమంటారు?"

ఈరీతిగా ముసలాడు వాగుతున్నాడు కొంతసేపటికి ఆయాసం వచ్చిందిగాబోలును, గుండె చేత్తో పట్టుకుని, గొంతు తగ్గించి గొణగసాగాడు అయినా పచార్లు చెయ్యడం, సర్దిందే సర్దడం మానలేదు వృద్ధుడు గొంతు తగ్గించడం చూసి బాలరాజు గొంతెత్తి తనవరో, ఈ స్థితి కెలా వచ్చాడో విశదంగా చెప్పాడు కాని వృద్ధుడు ఒక్కమాటగూడా వినిపించుకోకుండా తనలో తను గొణుగుతూనే ఉన్నాడు చివరికి బాలరాజును సమీపించి చెవిదగ్గరగా వంగాడు.

"ష్ ష్ నే నొక రహస్యం చెప్పనా?" అన్నాడు మళ్లీ ఆగిపోయి ఏదో విన్నాడు శ్రద్ధగా గబగబ బొటనవేళ్లమీద నడిచి కిటికీ వద్దకు పోయి బయటికి తొంగి చూశాడు కిటికీ మూసేసి మళ్లీ బొటన వేళ్ల మీదనే నడిచి వచ్చాడు బాలరాజుచెవిలో రహస్యంగా చెప్పాడు·

"నే నెవరో తెలుసా? దేవదూతను"

బాలరాజు ఉలికిపడి లేచాడు "హారి భగవంతుడా! మళ్లీ అపాయాల్లో చిక్కుకున్నాను ఇతడెవరో పిచ్చివాడు"

బాలరాజుముఖంలో భయం తాండవిస్తోంది వృద్ధసన్యాసి ఇది గమనించాడు

"ఆ, ఆ, దారిలో పడుతున్నారు. తమ ముఖంలో భయం కనిపిస్తోంది. ఇక్కడికి వచ్చిన ప్రతివాళ్లూ, అదేమిటోగాని, భయపడతారు ఇక్కడేముందో మరి. బహుశా, స్వర్గం ఇక్కడికి సమీపంలో ఉండడం కారణం కావచ్చు. మహారాజా, మీరు నమ్మతారో లేదో గాని స్వర్గలోకం ఉందే, ఇక్కడకు అది చాలా దగ్గర నేను మామూలుగా అక్కడికి వెళ్లి వస్తూఉంటానులెండి కన్నుమూసి తెరిచేటంతలో వెళ్లడం, రావడంకూడా జరిగిపోతుంది (రహస్యంగా) నేను దేవదూతను లెండి అయిదేళ్ల కిందట దేవలోకం నుంచి దేవతలు వచ్చారిక్కడికి నన్నుచూసి వాళ్లు విడిచిపెట్టలేకపోయారంటే నమ్మండి నేనంటే ఎంతభక్తి, ఎంత గౌరవం! అప్పుడే నన్ను దేవదూతను చేశారు. దేవదూత అంటే ఏమిటనుకున్నారో? దేవతలకంటే గొప్ప దేవుడు తరవాత దేవదూతే గొప్పవాడు నేను స్వర్గలోకపు దర్బారులో పాల్గొంటూ ఉంటాను, దేవుని మంత్రులతో సంప్రదింపులు జరుపుతుంటాను. నా చెయ్యి ముట్టుకోండి, భయపడకండి, ముట్టుకోండి. ఊఁ, అలాగు అబ్రహాం, ఐజాక్, జేకబ్ మొదలైనవారు కరస్పర్శ చేసిన చెయ్యి ఇది హేఁ ఏమిటనుకున్నారో? నేను దేవుని సింహాసనం పక్కన రత్నాసనం మీద కూర్చునేవాణ్ణి దేవుణ్ణి అనేకసార్లు ముఖాముఖి సందర్శించాను ఆయన నోసారి పలకరిద్దామనుకున్నాగాని బాగుండదని ఊరుకున్నాను—"

వృద్ధుడు హఠాత్తుగా ఆగాడు, క్షణంలో అతనిముఖం తీవ్ర కోపంతో ఎర్రబడింది గుడ్లగూబ కళ్లలాగా అతని కళ్లు భయంకరంగా మెరిశాయి.

"అవును, నేను దేవదూతను, వట్టి దేవదూతను మాత్రమే మరేమీ కాను పోప్‌ను కావలసినవాణ్ణి దేవదూతనై ఊరుకున్నాను ఆఖరికి ఆర్చిబిషప్‌ను కూడా కాలేకపోయాను అసలు నేను పోప్ నవుతానని ఇరవై ఏళ్ల కిందట నాకుకలలో దివ్య సందేశం వచ్చింది కాని రాజునన్ను నాపదవి నుంచి తొలిగించాడు నా భావి జీవితాన్నంతటినీ నాశనం చేశాడు నాపదవి పోవడంతో నాకు ఇల్లూ, వాకిలీకూడా లేకుండాపోయి దిక్కులేనివాణ్ణయాను"

వృద్ధుడు గాడిద ఓండ్రపెట్టినట్లు ఏడవడం మొదలెట్టాడు వెర్రి, కోపంతో తల బాదుకున్నాడు గుండెలమీద గుద్దుకున్నాడు. మధ్య మధ్య "నేను పోప్ కావలసిన వాణ్ణి దేవదూతనై ఊరుకున్నాను, ఛీ!" అని గొణుగుతున్నాడు.

ఈవిధంగా ముసలివాడు దాదాపు గంటసేపు బాలరాజును హింసపెట్టాడు ఈ పిచ్చివాడి వాగుడు ఎంత దుర్భరంగా ఉండాలో అంత దుర్భరంగా ఉన్నది. కాని ఇంతలో వృద్ధుడు గొంతు మార్చాడు, క్షణంలో మరోమనిషైపోయాడు, ఎంతో దయతో మంచిగా మాట్లాడ సాగాడు బాలరాజు కాళ్ళమీద, చేతులమీద గాయాలు చూసి ఎంతో జాలిపడి ఏవో మందులు రాశాడు, తొందరగా వంట ప్రయత్నాలు చేశాడు, అప్పుడప్పుడు బాలరాజు తల, బుగ్గలు ప్రేమతో నిమిరి తియ్యటిమాటలు చెప్పాడు. కాసేపట్లో "దేవదూత" పట్ల బాలరాజు కేర్పడ్డ వైముఖ్యం, భయం, అసహ్యం అన్నీ తొలగిపోయాయి పైగా అతనికి వృద్ధునిమీద గౌరవం కూడా కలిగింది.

వంట కాగానే బాలరాజుకు భోజనం పెట్టి తనుకూడా భోంచేశాడు పూజాస్థలంవద్ద ప్రార్థనాదికాలు కానిచ్చి బాలరాజుకు పక్కగదిలో శయ్య అమర్చాడు. చలి వెయ్యకుండా కంబళీ కప్పాడు. తరవాత తను వెళ్ళి పొయ్యి దగ్గర కూర్చుని ఏమీ తోచక కట్టెలు ఎగదోయడం మొదలెట్టాడు మళ్ళీ ఆగాడు, ఏదో మరిచిపోయిన దాన్ని జ్ఞాపకం చేసుకుంటున్నట్లు బుర్ర గోక్కున్నాడు, నుదుటిమీద వేళ్లు తాటించాడు. కాసేపటికి అదేదో జ్ఞాపకం వచ్చిందిగావును, ఝుమ్మని లేచాడు బాలరాజున్న గదిలోకి తొంగిచూసి అడిగాడు

"తమ రెవరన్నారు?"

"మహారాజును"

"ఏ మహారాజు?"

"ఇంగ్లండు మహారాజును'

"ఇంగ్లండు మహారాజులా? అయితే హెన్రీ పోయారా?"

"అవును" ఈమధ్యనే పోయారు నేనాయన కుమారుణ్ణి"

వృద్ధమతగురువు కనుబొమలు ముడిచాడు. గుప్పిళ్లు బిగించి పళ్లు పటపట కొరికాడు, అప్పుడతని కళ్లు చూస్తే ఎలికమీదికి దూకబోతున్న పిల్లి కళ్లు జ్ఞాపకం వస్తాయి. తలపంకిస్తూ ఇలా అన్నాడు

"మమ్మల్నందర్నీ పదభ్రష్టుల్ని చేసి ఇళ్లలోంచి తరిమేసిం దెవరో తెలుసా? నీ తండ్రి హెన్రీయే"

కాని బాలరాజు సమాధానమివ్వలేదు అప్పుడే నిద్రపోయాడు. వృద్ధుడు దగ్గిరికి వచ్చి నిద్రపోతున్న ఆ అమాయకముఖం రెప్పవాల్చకుండా చూశాడు "హు నిద్రపోతున్నాడు. దీర్ఘంగా నిద్రపోతున్నాడు—" అనుకున్నాడు వృద్ధుడి ముఖంలో క్రౌర్యం, కాపట్యంతో కూడిన ఆలోచనలు ముద్రితమయ్యాయి. అతడిక ఏ మాత్రం ఆలస్యం చెయ్యకుండా ఏదో వెదకసాగాడు మధ్య మధ్య ఆగి చెవులొగ్గి ఏదో వింటున్నట్లు నటించాడు అప్పుడప్పుడు బాల రాజు శయ్యకేసికూడా చూస్తున్నాడు. ఇంతసేపూ తలకాయ ఆడిస్తూ, గొణుగుతూనే ఉన్నాడు. చివరికి అతడు వెదుకుతున్న వస్తువు కనబడింది తుప్పుపట్టినకసాయికత్తిఅది. ఒక గూట్లోనుంచి సానరాయి కూడా తీశాడు పొయ్యిదగ్గరగా పీటమీద కూర్చుని కత్తిని సానబట్ట సాగాడు.

అరణ్యమధ్యాన ఒంటరిగా, నిశ్శబ్దంగా ఉన్న ఆ పూరిగుడిసె చుట్టూ గాలి నిట్టూర్పులు విడుస్తూ పచార్లు చేస్తోంది దూర దూరాల నుంచి చీకట్ల గుసగుసలు, ఆకాశంలో నక్షత్రాల రహస్యసంభాషణలు వినిపిస్తున్నై. గుడిసెలో ఎలుకలు తమ బిలద్వారాల వద్ద నిలిచి వృద్ధుడివంక కాసేపు చూసి తుర్రున పారిపోతున్నవి. మతగురువు మాత్రం తదేకంగా గొణుగుతూ, సణుగుతూ కత్తికి పదును పెడుతున్నాడు. మధ్య మధ్య ఏమాత్రం పదునెక్కిందోనని కత్తి అంచును బొటనవ్రేలితో పరీక్షిస్తున్నాడు. "ఊ-ఎక్కుతోంది, పదునెక్కుతోంది అవును. పదునెక్కుతోంది-" అనుకుంటున్నాడు

కాలం గడిచిపోతున్న సంగతి అతడు గమనించడమే లేదు. ఆలోచనల్లో మునిగి తనపని తాను చేసుకుపోతున్నాడు అడపాతడపా బిగ్గరగా ఇలా అంటున్నాడు.

"హెన్రీ బాల్చీ తన్నేశాడు; అంటే ఇంకోలోకానికి ప్రయాణం కట్టాడు, బహుశా ఈపాటికి నరకలోకపు అగ్నిసరస్సులో ఈతకొడుతూఉండచ్చు. మంచిపని చేశాడు—బాల్చీ తన్నేశాడు మమ్మల్నందర్నీ నాశనం చేసి తప్పించుకుని పారిపోయాడు. మమ్మల్ని తప్పించుకున్నా దేవుని కోపంనుంచి తప్పించుకోలేడుగా.

నరకలోకం నే నెప్పుడూ చూడ లేదుగాని అక్కడ అగ్నిజ్వాలలు మహా విచిత్రంగా ఉంటాయట. ఎన్ని యుగాలైనా అవి అలాగే మండుతూ ఉంటాయట అన్నికట్టె ‌పుల్లలెక్కడనుంచి వస్తాయో?"

వృద్ధుడు మాటలమధ్య బలవంతాన నవ్వు ఆపుకుంటున్నాడు.

"హెన్రీ అడ్డం వచ్చాడు గాని లేకపోతే నే నీపాటికి పోప్ నయ్యేవాడిని. పట్టి దేవదూతనై ఊరుకున్నాను హెన్రీ బాల్చితన్నేశాడు కాని మించిపోయిందేమీ లేదు. కొడుకున్నాడుగా "

బాలరాజు కొద్దిగా కదిలాడు. వృద్ధుడు ఒక్క అంగలో శయ్యదగ్గిరికి చేరుకుని మోకాళ్ల మీద కూర్చున్నాడు చేతిలో కత్తిఎత్తి పట్టుకున్నాడు. అదేసమయానికి బాలరాజు కళ్లు తెరిచి శూన్యంగా చూశాడు. తిరిగి కళ్లు మూసుకుని మరోక్షణంలో నిశ్చలంగా నిద్రలో తేలిపోయాడు

వృద్ధుడు మరికొన్ని క్షణాలు అలాగే ఉన్నాడు ఏమనుకున్నాడో యేమో లేచి వెనక్కి వచ్చేశాడు

"ఊహు ఇది కాదు సమయం. ఇంకా అర్ధరాత్రి దాటలేదు. అతడుగనుక కేకలేస్తే ఈ చుట్టుపక్కల ఎవరైనా ఉంటే వింటారు ఇప్పుడు మంచిది కాదు," అనుకున్నాడు

తరవాత గట్టి తాడొకటి సంపాదించి బాలరాజుకు నిద్రాభంగం కలగకుండానే కాళ్లు కట్టివేశాడు చేతులు కడదామని ప్రయత్నించాడు. రెండు చేతులూ దగ్గిరికి తీసుకు రావాలని ఎన్నోసార్లు యత్నించాడు కాని అన్నిసార్లూ బాలరాజు చేతులు మళ్లీ యథాస్థానంలోకి లాక్కున్నాడు వృద్ధుడు రెండు చేతులూ ఒకచోటికి చేర్చడం, తాడు కట్టబోయే సమయానికి బాలరాజు చేతులు లాక్కోవడం, ఇలా జరిగింది వృద్ధుడికి విసుగు పుడుతోంది ఈ కాలయాపనతో చివరికి బాలరాజు తనంతటతానే చేతులు రెండూ గుండెలమీద వేసుకున్నాడు మరుక్షణంలో అవి గాఢంగా బంధింపబడ్డాయి తరువాత బాలరాజు గడ్డంకిందనుండి తలమీదకు పొడుగాటి గుడ్డపేలిక నొకదాన్ని కొన్ని చుట్లు చుట్టాడు వృద్ధుడు కాళ్లు, చేతులు, నోరు కదలడానికి ఏమాత్రం వీల్లేకుండా అంత గట్టిగా బిగించబడినప్పటికీ బాలరాజు ఇంతసేపు నిశ్చలంగా నిద్రపోతూనే ఉన్నాడు గాని కదలనైనా లేదు అంత చాకచక్యంతో, నేర్పుతో, మృదువుగా వృద్ధుడు తన విరోధి కొడుకును బంధించాడు.

23

వృద్ధుడు ముక్కాలిపీట తెచ్చుకుని మంచంపక్కన వేసుకున్నాడు. దానిమీద కూర్చుని కాలవ్యయం కూడా గమనించకుండా కత్తిని ఇంకా సానపడుతున్నాడు. అతని దేహం సగభాగం నీడలోను, మిగతాది వెలుతురులోను ఉంది మాంసం హరించుకుపోయిన అతని పొడుగాటి వేళ్లు, చేతులు, కొంగ మెడవలె ముందుకు పొడుగ్గావంగిన అతని మెడ—ఇవన్నీ చూస్తే—గూడులో చిక్కుకున్న పురుగు మీదికి లంఘించబోయే భీకరమైన సాలీడులాగా ఉన్నాడు

ఇంతసేపూ వృద్ధసన్యాసి బాలరాజు వంకే చూస్తున్నాడు కాని అవి శూన్యదృక్కులు ఏదో ఆలోచనాప్రపంచంలో ఉన్నాడు గాని నిజంగా బాలరాజువంక చూడడంలేదు హఠాత్తుగా సన్యాసి ఆలోచనలనుండి బయటపడ్డాడు, బాలరాజు మేలుకుని కళ్లు తెరుచుకు చూస్తున్నాడని అప్పుడే గమనించాడు బాలరాజు పదును పెట్టబడుతున్న కత్తినే తదేకంగా చూస్తున్నాడు, అతని భయం వర్ణనాతీతం వృద్ధుడు ఆభయం చూసి సంతృప్తితో చిరునవ్వు నవ్వాడు కత్తి పదును పెట్టడం మానలేదు, చిరునవ్వుతో ఇలా అన్నాడు

"డింభకా! అస్మత్పరమ విరోధియైన అష్టమహెన్రీకి పుత్రుడివై జన్మించితివి దానికి తగిన ప్రతిఫలమిప్పుడే పొందెదవుగాక! నీ ఇష్టదైవమును ప్రార్థించుకొనుము డింభకకీటమా!"

తన పగ సాధించుకొంటున్నాననే గర్వంలో "దేవదూత" భాషలోకూడా గీర్వాణం కనబరిచాడు.

బాలరాజు కట్లు విడిపించుకోవాలని తెగతన్నుకున్నాడు. ఎంత ప్రయత్నించినా భల్లూకపు పట్టులాంటి కట్లు విడిపోలేదు చివరికి అలిసిపోయి ఆయాసం సూచించే కంఠస్వరంతో "ఊ" అని మూలిగాడు

"ప్రార్థించుకున్నావా? బాగా?

ట్రికి పంపాను ఇప్పుడేవస్తాడు. కాసేపాగండి"

"నిజమేనా? త్వరలో వస్తాడా? నేను పరిగెత్తితే అతన్ని పట్టుకోగలనా?"

"మీరు కదలక్కర్లేదు. అతనిప్పుడే రాగలడు"

"అయితే సరే, అతడు వచ్చేదాకా ఇక్కడే ఉంటాను. - ఏయ్ ఆగు నువ్వతన్ని పనిమీద పంపించావా నువ్వు? - ఇది శుద్ధ అబద్ధం నువ్వు పంపితే అతను వెళ్లాడా? మానవమాత్రుడెవడూ అతన్ని ఆజ్ఞాపించలేడు. నువ్వొకవేళ ఆజ్ఞాపిస్తే నీ గడ్డం పీకి తగలబెట్టి మరీ వెళ్లేవాడు. మహాశయా! నువ్వు వృథాగా అబద్ధమాడుతున్నావు. నీ పప్పులు నాదగ్గిర ఉడకవు"

"అవును అతడు మానవమాత్రులమాట వినడు కాని నేను మానవమాత్రుణ్ణి కాను."

"ఎవరు నువ్వు?"

"అది రహస్యం - ఎవరితోనూ చెప్పకండి. నేను దేవదూతను"

మైల్స్ హెండన్ అంత ఆదుర్దాలో ఉన్నా ఈ మాటకు పెద్దపెట్టున నవ్వాడు

"ఓ నువ్వా దేవదూతవా? అయితే అతడు వెళ్లినమాట నిజం కావచ్చు. సాక్షాత్తు దేవుని దూత ఆజ్ఞాపించినప్పుడు మహారాజైనా సరే శిరసావహించి తీరుతాడు మ్. ఏమిటూ చప్పుడు?"

ఇంత సేపూ బాలరాజు ఈ సంభాషణ వింటూనే ఉన్నాడు. వృద్ధుని మాయమాటలు నమ్మి హెండన్ తన నిక్కడ కనుక్కోకుండానే వెళ్లిపోతాడేమోనని భయం, మళ్ళీ వృద్ధుని మోసం గ్రహించి తన్ను విడిపిస్తాడనే ఆశ- ఈ రెండు భావాలమధ్య అతను ఊగుతున్నాడు. హెండన్ కెలాగైనా వినిపించేట్టు చెయ్యాలని గట్టిగా చాలసార్లు మూలిగాడు. కాని హెండన్ వినిపించుకోలేదు, విన్నా పాటించలేదు.

వృద్ధుడు జవాబిచ్చాడు:

"చప్పుడా? ఏం లేదే బయట గాలిచేస్తున్న చప్పుడే ఇంకేంలేదు.

"కావచ్చును. కాని ఇందాకటినుంచీ వినిపిస్తోంది-బహుశా గాలేనేమోలే (మళ్ళీ మూలుగు) అరె. మళ్ళీ వినిపిస్తోంది తమాషాగా ఉందే ఆగు ఇదంతా వెదకాలి నేను"

బాలరాజు సంతోషం చెప్పతరంకాదు. మరొక్కసారి మూలగాలని ప్రయత్నించాడు కాని అతడప్పటికే ఆయాసపడిపోయాడు. అందుచేత అతి హీనస్వరంతో మాత్రమే మూల్గగలిగాడు వృద్ధుడన్నమాటలు అతన్ని మరింత కుంగదీశాయి.

"అవునండీ, మళ్లీ ఏదో చప్పుడైంది ఇంట్లో మాత్రం కాదనుకుంటా. బయటికి పోయి చూద్దాం రండి"

వృద్ధుడు హెండన్ను వాకిట్లోకి తీసుకుపోయాడు వారు తిరిగివచ్చేసరికి కొన్ని యుగాలయినట్లనిపించింది బాలరాజుకు ఆశనిరాశల ఆటుపోటులమధ్య ఉయ్యాలలూగుతున్నాడు.

బయట గుర్రపుడెక్కలచప్పుడు వినిపించింది హెండన్ అంటున్నాడు:

"ఇక్కడ ఒక్క నిమిషమైనా ఆలస్యం చెయ్యను, చెయ్యలేను. పాపమతడు ఈ అరణ్యంలో ఎక్కడో దారితప్పిపోయి ఉండాలి ఎటువెళ్లాడనలు? చెప్పు త్వరగా. ఎటు?"

"అతడు- ఆగండి. నేను కూడా మీతో వస్తా"

"ఆ. చాలా మంచివాడివి నీ అంత మంచి దేవదూతను ఇంకోణ్ణి చూడలేదు. త్వరగా రా. ఆ అబ్బాయికోసం తెచ్చాను ఈ గాడిదని. ఇదెక్కుతావా? లేక నా గుర్రాన్నెక్కుతావా? నీ ఇష్టం."

"అక్కర్లేదు. నేను గాడిదలు గుర్రాలు ఎక్కను. నడిచేవస్తాను"

తరవాత మైల్స్ హెండన్ గుర్రమెక్కి అదిలించడం, క్రమంగా వారి పదధ్వనులు దూర దూరమైపోవడం వినిపించింది. బాలరాజు హృదయంలో మినుకు మినుకు మంటున్న ఆశాజ్యోతి టప్పున ఆరిపోయింది. నిరాశాంధకారం ఆవరించింది.

"నా నమ్మినబంటు, స్నేహితుడు నాకీ ప్రపంచంలో ఉన్న ఒకే ఒక రక్షకుడు మోసగింపబడ్డాడు. నాకు నాలుగడుగుల సమీపందాకా వచ్చి కూడా నన్ను కనుక్కోలేకపోయాడు. మళ్ళీ వృద్ధపిశాచి తిరిగి వస్తాడు వచ్చి-" అక్కడితో ఆలోచించడం మానేశాడు విపరీతంగా తన్నుకోసాగాడు. యావచ్ఛక్తినీ

చోటికి పంపాను ఇప్పుడేవస్తాడు. కాసేపాగండి"

"నిజమేనా? త్వరలో వస్తాడా? నేను పరిగెత్తితే అతన్ని పట్టుకోగలనా?"

"మీరు కదలక్కర్లేదు. అతనిప్పుడే రాగలడు"

"అయితే సరే, అతడు వచ్చేదాకా ఇక్కడే ఉంటాను. - ఏయ్ ఆగు నువ్వతన్ని పనిమీద పంపించావా నువ్వు? - ఇది శుద్ధ అబద్ధం. నువ్వు పంపితే అతను వెళ్లాడా? మానవమాత్రు డెవడూ అతన్ని ఆజ్ఞాపించలేడు. నువ్వొక వేళ ఆజ్ఞాపిస్తే నీ గడ్డం పీకి తగలబెట్టి మరీ వెళ్లేవాడు. మహాశయా! నువ్వు వృథాగా అబద్ధమాడుతున్నావు. నీ పప్పులు నాదగ్గిర ఉడకవు"

"అవును. అతడు మానవమాత్రులమాట వినడు. కాని నేను మానవమాత్రుణ్ణి కాను."

"ఎవరు నువ్వు?"

"అది రహస్యం - ఎవరితోనూ చెప్పకండి. నేను దేవదూతను"

మైల్స్ హెండన్ అంత ఆదుర్దాలో ఉన్నా ఈ మాటకు పెద్ద పెట్టున నవ్వాడు

"ఓ నువ్వా దేవదూతవా? అయితే అతడు వెళ్లినమాట నిజం కావచ్చు సాక్షాత్తు దేవుని దూత ఆజ్ఞాపించినప్పుడు మహారాజైనా సరే శిరసావహించి తీరుతాడు. ష్. ఏమిటా చప్పుడు?"

ఇంతసేపూ బాలరాజు ఈ సంభాషణ వింటూనే ఉన్నాడు. వృద్ధుని మాయమాటలు నమ్మి హెండన్ తన నిక్కడ కనుక్కోకుండానే వెళ్లిపోతాడేమోనని భయం, మళ్ళీ వృద్ధుని మోసం గ్రహించి తన్ను విడిపిస్తాడనే ఆశ- ఈ రెండు భావాలమధ్య అతను ఊగుతున్నాడు హెండన్ కెలాగైనా వినిపించేట్టు చెయ్యాలని గట్టిగా చాలాసార్లు మూలిగాడు. కాని హెండన్ వినిపించుకోలేదు, విన్నా పాటించలేదు.

వృద్ధుడు జవాబిచ్చాడు:

"చప్పుడా? ఏం లేదే బయట గాలిచేస్తున్న చప్పుడే ఇంకేం లేదు."

"కావచ్చును. కాని ఇందాకటి నుంచీ వినిపిస్తోంది-బహుశా గాలేనేమోలే (మళ్ళీ మూలుగు) అరె మళ్ళీ వినిపిస్తోంది. తమాషాగా ఉందే ఆగు ఇదంతా వెదకాలి నేను"

బాలరాజు సంతోషం చెప్పతరంకాదు. మరొక్కసారి మూలగాలని ప్రయత్నించాడు. కాని అతడప్పటికే ఆయాసపడిపోయాడు. అందుచేత అతి హీనస్వరంతో మాత్రమే మూల్గగలిగాడు వృద్ధుడన్నమాటలు అతన్ని మరింత కుంగదీశాయి.

"అవునండీ, మళ్లీ ఏదో చప్పుడైంది ఇంట్లో మాత్రం కాదనుకుంటా. బయటికి పోయి చూద్దాం రండి"

వృద్ధుడు హెండన్ను వాకిట్లోకి తీసుకుపోయాడు వారు తిరిగివచ్చేసరికి కొన్నియుగాలయినట్లనిపించింది బాలరాజుకు ఆశనిరాశల ఆటుపోటులమధ్య ఉయ్యాలలూగుతున్నాడు.

బయట గుర్రపుడెక్కలచప్పుడు వినిపించింది హెండన్ అంటున్నాడు:

"ఇక్కడ ఒక్క నిమిషమైనా ఆలస్యం చెయ్యను; చెయ్యలేను. పాపమతడు ఈ అరణ్యంలో ఎక్కడో దారితప్పిపోయి ఉండాలి ఎటువెళ్లాడసలు? చెప్పు త్వరగా. ఎటు?"

"అతడు- ఆగండి. నేను కూడా మీతో వస్తా"

"ఆ. చాలా మంచివాడివి నీ అంత మంచి దేవదూతను ఇంకోణ్ణి చూడలేదు. త్వరగా రా. ఆ అబ్బాయికోసం తెచ్చాను ఈ గాడిదని. ఇదెక్కుతావా? లేక నా గుర్రాన్నెక్కుతావా? నీ ఇష్టం."

"అక్కర్లేదు. నేను గాడిదలు గుర్రాలు ఎక్కను. నడిచేవస్తాను"

తరవాత మైల్స్ హెండన్ గుర్రమెక్కి అదిలించడం, క్రమంగా వారి పదధ్వనులు దూర దూరమైపోవడం వినిపించింది. బాలరాజు హృదయంలో మినుకు మినుకుమంటున్న ఆశాజ్యోతి టప్పున ఆరిపోయింది. నిరాశాంధకారం ఆవరించింది.

"నా నమ్మినబంటు, స్నేహితుడు నాకీ ప్రపంచంలో ఉన్న ఒకే ఒక రక్షకుడు మోసగింపబడ్డాడు. నాకు నాలుగడుగుల సమీపందాకా వచ్చికూడా నన్ను కనుక్కోలేకపోయాడు. మళ్ళీ వృద్ధపిశాచి తిరిగి వస్తాడు వచ్చి-" అక్కడితో ఆలోచించడం మానేశాడు విపరీతంగా తన్నుకోసాగాడు. యావచ్ఛక్తినీ

గేయకథ:

గొప్పవాడు

శ్రీమతి గాయత్రీదేవి

ధర్మపురియను యూర
ధర్మయ్య యను పేర
ధనికు డొక్కడు కలడు
ధర్మాత్ము డతడు

దాన ధర్మములకై
ధనమెల్ల వెచ్చించు;
పేదసాదల నతడు
ప్రీతితో జూచు.

హితుడొక్క డొకనాడు
మితభాషియా నతని
వింతైన ఒక ప్రశ్న
వేడ్కతో నడిగె

"నిన్ను మించిన వాని
నెపుడైన జూచితివ?
నీకు సరిలేరుగా
లోకమ్ములోన"

అని యాత డడుగగా
ఆదరంబున పలికె
సాధువగు ధర్మయ్య
శాంత వాక్కులను

"ఏనుమునొక్కసారి
ఈ గ్రామమందున్న
పేద వారందరికి
విందు చేసితిని.

వరహాల పంచితిని
వారందరికి గూడ.
దీనులౌ బీదలకు
ఆనంద మొదవె

అది జరిగినంతనే
నది యొడ్డునకు నేను
పదచారినై పోతి
వాహ్యాళి కొరకు.

కట్టెలమ్మ నొకండు
కట్టెలన్ కొట్టుచును
కానబడియెను నేను
కడువింత జెంది-

వాని దరికరుదెంచి
వానితో నిట్లంటి
"నేలయీ కష్టంబు,
చేసెదేగాక?

మనవంటి బీదలకు
మహారాజు ధర్మయ్య
వరహాల పంచెనే
వరుదేర లేద?

ఇప్పుడైనా నీవు
చప్పునన్ పోవుమా,"
అనిన నాతడు పలికె
వినయముగ నిట్లు.

"పరుల ధనమున కేను
పరుగెత్తగా బోను
ధర్మయ్య భాగ్యంబు
తృణసమానమ్ము.

కాయకష్టము చేసి
కాయంబు పోషింతు.
దేహియన నేల నా
దేహముండగను.

దినమంతయును గూడ
దేహంబు నలయించి
తెచ్చినది తృణమైన
తృప్తినొందెదను.

స్వాతంత్ర్యమే లేని
సంపదలు కాల్పనా?
ఆత్మ గౌరవమెనా
ఐశ్వర్యమోయి?"

అనిపలికె యాపేద
తనపనికి జనియె, నే
నంతనా లో లోన
ననుకొంటి నిట్లు

"తృప్తాత్మునకు మించి
గొప్పవాడెవడు?
సంతృప్తికంటె ఘన
సంపదలు లేవు"

ఉపయోగించి బంధనాలు తెంచాలని యత్నించాడు. మంచంమీద ఎగిరెగిరి పడ్డాడు బ్రహ్మాండమైన అతని ప్రయత్నాల ఫలితంగా మీద కప్పబడిన కంబళీమాత్రం తొలగిపోయింది ఇది అదృష్టమో, దురదృష్టమో పాఠకులే ఊహించాలి

ఎందుకంటే అదే నిమిషంలో వాకిలి తలుపు తెరువబడింది ఆ సవ్వడి విని బాలరాజు హృదయం క్షణం స్తంభించింది. వృద్ధుని ఖడ్గం తన గుండెలపై నాట్యంచేస్తున్నట్టే భావించాడు అమిత భయోద్రేకంతో కళ్లు మూసుకున్నాడు, అమిత భయోద్రేకంతో తిరిగి కళ్లు తెరిచాడు

కళ్ల కెదురుగా జోడు దెయ్యాల్లాగా నుంచుని ఉన్నారు జాన్ కాంటీ, హ్యూగోలు కాని ఆ క్షణంలో వారు తన్ను రక్షించడానికి వచ్చిన దేవతల్లాగా కనిపించారు బాలరాజుకు

మరి రెండు నిమిషాల్లో అతడు స్వేచ్ఛ పొందాడు విముక్తిప్రదాతలైన ఆ దొంగ లిద్దరూ బాలరాజును చెరో రెక్క బలంగా పట్టుకుని గబగబ లాక్కుపోయారు. ఒక పావుగంటకల్లా అరణ్యం దాటి అంతర్హితులైపోయారు ★

కర్మయోగి

శ్రీ నేమాని సంగమేశ్వరరావు



పూర్వము విదేహా రాజ్యానికి మిథిలా నగరాన్ని రాజధానిగా చేసుకొని జనకమహారాజు పాలిస్తూ ఉండేవాడు జనకుడు కర్మయోగి అతడు రాజ్యమేలుతున్నా సరే, సంసారము చేసున్నా సరే తన మనస్సు మాత్రం ఆ పరమాత్మమీదే లగ్నము చేసి ఆ భగవంతుని నామస్మరణ చేస్తూ కాలం గడుపుతూ ఉండేవాడు

ఒకనాడు నారదమహర్షి జనకుని చెంతకు వెళ్లి "మహారాజా, నీవు కర్మయోగివని విన్నాను సంసారాన్ని తామరాకు మీది నీటి బిందువువలె అంటీ అంటక గడుపుతున్నావని విన్నాను రాజ్యము చేస్తూ సంసారంలో ఉంటూ అలాంటి జీవితం గడపడం నీకు యెట్లా సాధ్యమయింది" అని అడిగాడు

ఆమాటలు విని జనకమహారాజ నవ్వుతూ యిట్లా అన్నాడు "నారద మహర్షీ! యీ విషయం నీకు తెలుసుకోవాలని కుతూహలం కలిగినప్పుడు తప్పకుండా తెలుసుకోవలసిందే మీరు వారం రోజుల తరువాత దయచేయండి నేను తప్పకుండా మీ సందేహాన్ని తీరుస్తాను"


మళ్లా వారంరోజుల తరువాత నారదుడు జనకుని దగ్గరకు వెళ్లాడు నారదుని చూచి జనకుడు యిలా అన్నాడు. "మహాత్మా, తమ ప్రశ్నకు జబాబు నేడే తెలుసుకోబోతున్నారు," అంటూ అప్పుడే మంత్రిని పిలిచి యిలా శాసించాడు

"ఈరోజు ఒక వుత్సవం బయలుదేరించండి నగరం అంతా తిప్పండి చాల ఆడంబరముగా వుండాలి అంతా తయారుగా ఉంచి బయలుదేరేముందు నన్ను పిలవండి నేనుకూడా వుత్సవంలో పాల్గొంటా"

తరువాత జనకుడు ఒక సేవకుని పిలిచి "కుమ్మరి వానింటికి వెళ్లి యేడు వరసకుండలు (ఒకదాన్ని కన్న ఒకటి కొంచెము చిన్నది) తీసుకురమ్మని" ఆజ్ఞాపించాడు

ఊరేగింపు తయారయింది చాలా ఘనంగా ఉంది తన రాజధానిలోని ప్రజలంతా అందులో వుత్సాహంగా పాల్గొన్నారు అదే సమయానికి ఆ సేవకుడు యేడువరుస కుండల్ని తీసుకొచ్చాడు

(35-వ పేజీ చూడండి)



ఒకానొక ఊళ్లో ఒక పెద్ద సత్రం ఉంది మార్గస్థులకి ఆ సత్రం అన్ని విధాలా సదుపాయంగా ఉంటుంది అందుకని బీదా గొప్పా అంతా ఆ సత్రంలోనే మకాం చేస్తారు ఒకనాటి ఉదయం ఇద్దరు పెద్ద మనుషులు ఆ సత్రంలో వచ్చి విడిశారు ఇద్దరూ చదువుకున్న బ్రాహ్మణులు, ఆచారపరులు, పవిత్ర హృదయులు అయినా ఇద్దరి మధ్యా భేదం కొండంతుంది ఒకాయన ఉద్యోగి, భాగ్యవంతుడు రెండో ఆయన నిరుద్యోగి, బీదవాడు 'యథావిధిగా దేవతార్చన చేసి గాని ఇంకోపని చేయము' అన్న నియమము ఇద్దరికీవుంది ప్రొద్దున్నే ఇద్దరూ స్నానానికి నూతి దగ్గరకి వెళ్లారు మొదటాయనకి నౌకరు ముక్కాలిపీట వేసి వేడినీళ్లు తోలిపి చెంబు దగ్గరగాపెట్టి వినయంగా నుంచుని ఉన్నాడు మడి నీళ్లు ఆరేసిన మడి ధోవతులు పట్టుగుని వంట బ్రాహ్మడు ఓపక్క నుంచున్నాడు ఉద్యోగి స్నానం చేసి మడి బట్టలు కట్టుగుని పూజకూర్చున్నాడు వంట బ్రాహ్మడు పూజ సామానులన్నీ ఒక చక్కని వెండిపూల పీటమీద అందంగా పేర్చి ఉద్యోగికి ఏ సమయాన్ని కావలసినది ఆ సమయానికి అందిస్తూ నిలబడ్డాడు

బ్రాహ్మడు 'నమస్సోమాయచ రుద్రాయచ' అంటూ ఆదరాబాదరా నాలుగు చేదలు తోడి మీద పోసుకున్నాడు అంగవస్త్రం పిడిచి కట్టుగున్నాడు నాలుగు పువ్వులూ నాలుగాకులూ ఆ చెట్టునా ఈ చెట్టునా తుంపాడు 'పుండరీకాక్ష, పుండరీకాక్ష' అంటూ ఓ వారగా కాసిని నీళ్లుచల్లి స్థలశుద్ధి చేశాడు తాటాకుపెట్టె విప్పాడు ఓరాగి పళ్లెంలో సాలగ్రామాలు పేర్చాడు 'అథ సారాణాం, మంత్రాణాం' అంటూ పారాయణతో దేవతార్చన ప్రారంభించాడు

ఉద్యోగి పూజలో ఉపయోగించే ప్రతి వస్తువా వెండిదే శెమ్మాలు, దీపహారతులు సహా పూజకి నూటఎనిమిది బంగారపు మారేడు దళాలున్నాయి నైవేద్యానికి పాలతో అక్కడపెట్టిన వెండిగిన్నె కొత్తగా కొన్నదవడం చేత ధగధగ మెరిసిపోతోంది బ్రాహ్మడి పూజలో ప్రతిదొక్కపనికీ ఆకులూ ఆకుదొన్నెలూ ఉపయోగపడుతున్నాయి నైవేద్యానికి ఒక ఆకు దొన్నెలో బెల్లం ముక్క ఉంది చిత్రమేమిటంటే

అక్కడ మనకెన్ని ఉన్నాయే అన్న అతిశయం ఉద్యోగికీలేదు మనకి లేవేలన్న చింత బ్రాహ్మడికీలేదు. ఇద్దరూ దివ్యచకోరంగా పూజ చేసేస్తూ ఉన్నారు. 'నైవేద్యం' అని ఇద్దరూ ఒక్కేసారిఅనడం తలవని తలంపుగా జరిగింది 'శర్కరా సహిత గోక్షీరం సమర్పయామి' అని ఉద్యోగి "గుడోపహారం", అని బ్రాహ్మడూ అంటూ, "ఓం భూర్భువస్సువ" అని నీళ్లుచల్లారు

బ్రాహ్మడి బెల్లంముక్కదొప్ప, ఆకులేతది అవడం చేతనో ఏమో నీళ్లు పడగానే ఊః వొరిగిపోవడం మొదలెట్టింది బ్రాహ్మడు దొప్పని కుదురుగా నిలబెట్టాలని అటు సర్దనూ ఇటు సర్దనూ చేస్తున్నాడు సర్దినకొద్దీ దొప్పఇంకా వాలిపోతోంది అవతల ఉద్యోగి అప్పుడే నైవేద్యం పెట్టేసి మంత్రపుష్పం పట్టుగుని 'ఓం ధాతా పురస్తాజ్య ముదాజహార?' అనేస్తున్నాడు కూడా కానైతే బ్రాహ్మడు మంచిభక్తుడు, సాత్వికుడు. ఏపనిచేసినా 'పరమేశ్వర ప్రీత్యర్థం' అనేగాని చేయనివాడు. పొద్దుటినుంచీ అతడు సాటిఅనతల మనిషి పొందుతున్న భోగాలు చూస్తూనే ఉన్నాడు అయినా ఏమీ కలతపడలేదు, అతను ఇప్పుడు ఈ విధంగా దొప్పవొరిగి పోవడం సాటివారిమధ్య తన దేముడికే చిన్నతనంలా అతడికి అని పించింది తానూ చక్కగా వెండిగిన్నెలో పాలు తన దేముడికి నైవేద్యం పెట్టగలిగి ఉంటే ఎంతబాగుండును! తనకేం! వేదంచదువుకుంటూ 'తృప్తాస్మ' అని ఏ అరుగుమీదైన కాలంవెళ్లదీసుకో గలడు కాని ఈ దేముడు? "ఈ దేముడు తన మట్టుగేనా దర్జాగా పూజలు జరిగించుగునే ఏర్పాటు చేసుగోక పోతే బీదవాణ్ణి నే నెందాకా అహోరించను" అనుకున్నాడు ఇవన్ని బ్రాహ్మడితల్లో ఓ మెరుపులా జరిగిపోయాయి అతడి మనస్సు అతడి స్వాధీనంతప్పింది అతడికి తెలియకుండానే నోటంట ఈ మాటలు అన్నాడు దొప్ప ఎత్తిపెడుతూ "ఆ దేముడి చంక నాకరాదూ? నీబ్రతుకూ నాబ్రతుకూ! చూడు!" అని.

భోజనం అవగానే ఉద్యోగి తన గుమాస్తాకి ఇల్లా ఆజ్ఞఇచ్చాడు, "చూడు శేషయ్యా ఈ వేళనాతో నా గదిలో దేవతార్చన చేసిన ఆ అవధాన్లుగారి దేవతార్చనలోకి నా దేవతార్చనలో ఉంటున్న ప్రతి చిన్న పెద్ద ఉపకరణం సమానఎత్తు వరల్లో ఉండే ఏర్పాటు, తెలిసిందా? మారేడు దళాలుకూడా."

'చిత్తమండి' అన్నాడు శేషయ్య ★

పంతులు రాజు చచ్చిపోతే రాజ్యంచేసే దెవరురా?

ఒక విద్యార్థి రాణి

పంతులు రాణీకూడా పోయిందనుకో. అప్పుడెవరు రాజ్యానికి వస్తారు?

ఇంకో విద్యార్థి జాకీ!

* * * *

తాగేవాడు: (మరో తాగేవాడితో) జాగర్తరోయ్! నీమొహం మసకమసకలై పోతున్నది.

కర్మయోగి

(32 వ పేజీ తరువాయి)

మహారాజు ఆదారిని పోతూన్న కూలి వానిని పిలిచి యీ యేడు కుండలు ఒకదానిమీద ఒకటి వరుసగా పెట్టి వాడి తల్కమీద పెట్టించి యిలా అన్నాడు

"ఒరేయ్, అబ్బీ నువ్వు వూరేగింపువెంటే తిరగాలి. అయితే ఒకటి. నీ నెత్తిమీద నున్న యేడు ఘటాల్లో ఒక్కటయినా క్రిందపడకూడదు. ఏ ఒక్కటయినా నేల పడిందా నీశిరస్సు నీ శరీరమునుండి వేరుచేయ బడుతుంది. జాగ్రత్త!" అని వాడిని కూడా వుత్సవంతో బయలు దేరించాడు. తనూ నారదుడూకూడ ఆవుత్సవాన్ని అనుసరించారు.

సంబరం అన్నివీధులు తిరిగింది మహా వైభవంగా చూడ డానికి కన్నుల పండువుగా ఉంది ఊరేగింపు ముగిసింది. తిరిగి కోటకు చేరుకున్నారు.

వెంటనే జనకుడు కడవలుమోసి వుత్సవంలో తిరిగిన కూలి వానిని పిలిచి వాడి తలపైనున్న ఘటములను దింపించాడు అప్పుడు వాడు పునర్జీవితుడైనట్లు అనుకున్నాడు. జనకుడు వాడిని యిలా ప్రశ్నించాడు.

"ఒరేయి, సంబరం యెలాగు వుందిరా?"

"అదేమో మహా ప్రభూ. నాకేమీ తెలీదు" అని వాడు జబాబిచ్చాడు.

"నువ్వు కూడా ఆసంబరంతో సంచారం చేశావే అదేమిటి అలాగంటావ్!" అని జనకుడుఅన్నాడు

"ప్రభూ! తమరు నా తలమీద ఏడువరస కుండలను దొంతిపెట్టి వుంచేరు. అవిగాని తిరగబడ్డాయా నా ప్రాణం తీస్తానని అన్నారు. అవి ఎప్పుడు పడిపోతాయో ఎప్పుడు నాపీక తెగిపోతుందో అన్నభయంతోనే నేను ఆసంబరంతో తిరిగాను. నా మనస్సు అంతా ఆ ఘటముల మీదనే ఉంది. అందువల్ల సంబరం యెలా ఉందో తెలుసుకోలేక పోయాను" అని వాడు పాపం భయపడుతూ జబాబిచ్చాడు.

ఈ సంభాషణ అంతా నారదుడు వింటూ ఉన్నాడు

వాడికి కొంత పారితోషికము యిచ్చి వాడిని పంపించిన అనంతరము జనకుడు నారదుని వేపుచూచి "మహాత్మా, మీ ప్రశ్నకు జబాబు దొరికిందనుకుంటాను. ఆ కూలివాడు ఏడు కడవలను తన శిరస్సు మీద ఉంచుకొని ఇంత ఆడంబరమైన సంబరంలో సంచరించినప్పటికి వాడు అందులోని ఆనందాన్ని కొంచెముకూడా పొందలేకపోయేడు. .. కారణం.. వాడి దృష్టిఅంతా ఆఘటముల మీదనే ఉంది. అవి ఎప్పుడు పడిపోతాయో తనప్రాణాలు యెప్పుడు పోతాయో అన్న భయంతోనే వాడు సంబరంలో సంచరించాడు. అందు వల్ల వాడి దృష్టి కొంచెము కూడా వుత్సవము మీద లేకపోయింది. ఈ విధంగానే నేనూ సంసారం చేస్తూన్నా, రాజ్యము పాలిస్తున్నా మనోవాక్కాయ కర్మలచే ఆ నారాయణునే తలుస్తున్నాను. ఇదే తమప్రశ్నకు సమాధానం" అని పలికాడు

"ఆర్యా, జనకమహారాజా అది నీ ఒక్కడికే తగును నా సందేహానివృత్తిచేశావు సంతోషం" అంటూ నారదుడు తన దారిని తను వెళ్లపోయాడు. ★

కొత్తగా భర్తపోయినావిడ (భర్తతాలూకు భీమామొత్తం 50 వేలకు చెక్కుపుచ్చుకుంటూ) ఆయనేబతికి వచ్చేట్టుచేస్తే ఇందులో అయిదువేలు దానం చేద్దును.

వైకుంఠానికి నిచ్చెన

(13-వ పేజీ తరువాయి)

స్తారు ఒక్కొక్కడు ముఖం తడుముకుంటూ ముందుకు నడచి, ఒక్కొక వైష్ణవిని సమీపించి, వెలుపలికి ఉంచిన చేతి వ్రేళ్లను స్పృశించి, గట్టిగా పట్టుకుంటాడు వెంటనే వయో తారతమ్యాలుగానీ, దైహిక రోగారోగ్య పరిస్థితులుగానీ, రూప కురూప లక్షణాలుగానీ విమర్శించకుండా అనుసరించిపోయి, ఒక సంవత్సరకాలం 'మధురభావసాధన' చేయవలసిందే ఆటుతర్వాత, 'యెవరికి వారే యమునాతీరే,' అవుతుంది ఇద్దరూ మళ్లీ అవసరమైతే, యింకో స్వయంవరానికి హాజరుకావచ్చు

ఆ సాధకులకు సంతాన నిరోధ విద్యా విషయిక విజ్ఞానమంతా కరతలామలకమే కాబట్టి, ముక్తాత్మలకు పునర్జన్మలు లేకుండా రక్షిస్తారు వృధా పుట్టుచావులకు గురిచేసి, పీడించి పిప్పిచేసే పాపానికి వారెన్నడూ పూనుకోరు

మన మాధవానందబాబాజీ సహా, రాత్రి మేళానికి హాజరైనాడు గంత కట్టకోడానికి ముందే ముసుగులు పరీక్షించినాడు కాని, తారతమ్యజ్ఞానం పనిచేయడానికేమీ మార్గం లేకపోయింది అన్ని బురఖాల్లో, యేబురఖా మంచిదో అని అందాజా చూచినాడు హృదయకావ్యానికి ముఖమే విషయసూచికైతే, అబలాసౌందర్య గ్రంథానికి ముసుగెందుకు కాగూడదూ? బహిస్సౌందర్యమంతరంగసౌందర్యానికి సాక్షిగా తీసుకున్నాడు బాబాజీ మధురభావ సాధనలో యిటువంటి విచక్షణ పనికిరాదనే జ్ఞానం, ఆ సమయంలో అతనికి స్ఫురించలేదు ఒకతె బురఖా పసందుగా తోచింది, మనసుకు బాగా నచ్చింది ఇంకేం? ఆమె యెదుటనే స్థానం కల్పించుకొని, కండ్లకు గంత కట్టుకున్నాడు

ప్రక్కనున్న ముదిబైరాగి వంతు రాగానే, బాబాజీహృదయం తహతహలాడింది, తాను కన్నువేసిన బురఖా వాడి పాలౌతుందేమో? - అని తాళుకోలేక, తన కండ్లగంతను దొంగతనంగా తొలగించి చూచినాడు ఆ ముదిబైరాగి అవస్థపడుతూ వెళ్లి వంతు తీర్చుకున్న తరవాత గాని, బాబాజీప్రాణాలు కుదుటబడ్డవి కావు తను వరించినదాన్ని వాడు తాకలేదు!-

మన బైరాగి వంతుకూడా వచ్చింది ఒక ప్రక్కకు తొలగిన గంతనుండి ఒక కన్ను కనబడుతున్నా, పుట్టు గ్రుడ్డివలె నటిస్తూ వెళ్ళి, ప్రీతిపూర్వకంగా వరణీయ వైష్ణవీహస్తాన్ని పట్టుకున్నాడు ఆమె బురఖాతోనే అతడిని అనుసరించింది

5

పాలిట బడిందే పంచామృతంగా భావించి వచ్చిన బైరాగిణిని వెంటబెట్టుకొని, బాబాజీ ఒక పాడుమఠంలో దూరినాడు అంతకు ముందే జాగ్రత్తపఱచి ఉంచుకొన్న మైనపువత్తిని, అగ్గిపుల్ల గీచి వెలిగించినాడు ఒక పక్కమంచాన్ని సంపాయించి, అక్కడ వేసినాడు ఉత్తరీయం పఱచి, ఆమెను కూర్చోబెట్టినాడు ఆ వ్యక్తిమాత్రం బురఖా తొలగించలేదు

ఇంకా ముసుగెందుకూ? ఇక్కడ పరాయిజనం యెవ్వరూ లేరు నీవూ నేనే సుమా! నీముఖసందర్శనం చేయించి నా అగ్నినార్పవూ?'-అని బాబాజీ ఆత్రంగా అన్నాడు

ఏమీ జబాబు రాకపోయింది బురఖా అట్లనే ఉండిపోయింది మాధవానందుడు మళ్లీ యీ విధంగా ప్రారంభించినాడు

'క్రొత్తగనుక సిగ్గుపడుతున్నావా? మధురభావసాధనకు అటువంటిదే బాపనికి రాదు మన మిద్దఱం పరస్పరం ఆప్తులమైనాము ఒకే మార్గాన్ని అనుసరించే మనకు సత్వరంగా ప్రయాణం సాగి గమ్యస్థానం చేరువౌతుంది మౌనం వదలి మాట్లాడితే నోట ముత్యాలు రాలుతాయేమో? ఏదీ?- కొంచెం - ఊఁ!'.

అప్పటికీ ఆ మూర్తి చలించలేదు ఆ యువక బైరాగి తహతహలాడినాడు

'అయ్యో! ఎందుకంత అధైర్యపడుతావు? నీవుగూడా సాంఘిక - ఆచారాలను అసహ్యించుకొని, సమాజం మీద కసితీర్చుకోడానికే యీ ఆశ్రమాన్ని స్వీకరించినావా? నావలెనే సాహసాన్ని అవలంబిస్తే, దారిద్ర్యం నశిస్తుంది ధైర్యం హెచ్చుతుంది మాతృ పితృ ప్రేమలకు నోచుకోని మనమిద్దరం కలిసి, పరస్పర ప్రణయడోలికల్లో వూగుదాము లోకాన్ని చూచి నవ్వుదాము మధురభావసాధనలో ఉత్తీర్ణులమౌదాము"

ఆమె కదలలేదు - మెదలలేదు అతడు ఉద్రేకమాపుకోలేక ఆ ముసుగు స్వయంగా తొలగద్రోసినాడు పాపం! అతని ఉత్సాహమంతా ధ్వంసమయింది ఆనాటి స్వదేశంలోని యేనాది పిల్ల యెంతో మేలు! - ఆ స్వయంవర వైష్ణవిని చూడలేక అతడు కండ్లు మూసుకున్నాడు! - ముదివగ్గు! - రతీమన్మథులు పరిత్యజించిన పాడుకొంప!—

తరుణవయస్కుడైన మన బాబాజీ అదృష్టం పుచ్చి, అట్టిది దొరకింది ఐతే, ఆమె అభిప్రాయం వేఱు

"ఇంక బ్రదికినన్నాళ్లు బ్రదుకను ఈ స్వల్పకాలమైనా యింత పుణ్యంచేసుకొని, పరంధామపదవికి పోదాము'' అనుకుంది

మధురభావసాధనకు బదులు మర్యాదతక్కువైన పోట్లాట జరిగింది మఱునాడు తెల్లవాఱకముందే బాబాజీ మాయమైనాడు

* * * *

మళ్లీ కలకత్తా చేరగానే, గురు దివంగత వార్త విని, బాబాజీ పరితపించినాడు ఆ పరితాపం అట్టే హెచ్చకముందే హక్కులన్నీ అతని స్వాధీనమైనాయి ఊళ్లో ప్రసిద్ధుడూ, బలిష్ఠుడూ, శ్రీమంతుడూ, విద్యావంతుడూ అనిపించుకొన్న గోపాలరామగోస్వామిమఠానికి ఆధిపత్యం దొరికినందున, మాధవానంద బాబాజీ గురుస్థానాన్ని అలంకరించినాడు

ఆ సమయానికి సరిగా గోస్వామి నాల్గవ భార్య - బాలవితంతువు - ఆ మఠంలో ప్రవేశించి, హక్కులకోసం ప్రయత్నించింది గురుస్థానంలో ఉన్న బాబాజీ మొదట గుర్రుమన్నాడు కాని, క్రమంగా రాజీపడక తప్పిందికాదు ఉట్ర ఉడియంగా లభించిన బలిష్ఠస్థానమూ, శ్రీమంతస్థానమూ విద్యాస్థానమూ, గురుస్థానమూ, దక్కించుకోడానికి ఐదో స్థానాన్ని గూడా ఆక్రమించడం మంచిదనే ఉపకారబుద్ధి అతనిలో ఉత్పన్నమయింది

పతివియోగపరితాప శమనార్థమూ, ఆత్మసంతోషార్థమూ మఠంలో ప్రవేశిం

-చిన గురుపత్ని సైతం, హక్కులకోసమెంతటి త్యాగమైనా చేయడానికి సిద్ధపడింది ఆమెకింక యిల్లక్కరలేదు, వాకిలక్కరలేదు; బంధువులక్కరలేదు, పరులక్కరలేదు విష్ణుప్రీతీ విష్ణుప్రసాదమూ దొరికితే చాలు అందుకై పడే పడే వచ్చి, మఠంలో ప్రతిష్ఠింపబడి ఉన్న రాధాకృష్ణులను పూజిస్తుంది కన్నీరు కార్చి, తన దురవస్థ చెప్పుకుంటుంది ఆమె భక్తిని గాఢంగా పొగడుతూ, అందరికంటే హెచ్చు ప్రసాదాన్ని అర్పిస్తూ, అతడు తరణోపాయాన్ని పలుమా రుపన్యసించినాడు ఇంగితజ్ఞురాలైన గురుపత్ని అందుకంగీకరించింది

సదా శ్రీరాధాకృష్ణ సన్నిధానమందే నివసింపగలచిన గురుపత్నికి 'రాధాదాసి' అని అతడు నామకరణం చేసినాడు అప్పటినుంచీ రాధాదాసి భక్తినిగూర్చి చిత్రవిచిత్రమైన కథలు బయలుదేరినాయి ఆమెకు దేవుడు ప్రత్యక్షమన్నారు, ఆమె చేతులారా తినిపిస్తే నైవేద్యం తింటూడన్నారు, ఆమె భ్రూమధ్యంలో జ్యోతి వెలుగునన్నారు; ఇంకా కొందరామెను కృష్ణుడు రాధగా స్వీకరించదలచినట్టు కూడా ప్రవాద పుట్టించినారు

తక్కిన బాలవితంతువులు, 'రాధాదాసి ఎక్కువేం? మేము తక్కువేం? ఆమెకంటే ఎన్ని సంవత్సరాలముందరనో మేము భర్తలను పోగొట్టుకొన్నాము అందుకోసమైనా ఆ రాధాపదవి మాకు రావలసింది,' అంటూ అర్జీలు పెట్టుకున్నారు

'రాధాదాసి' నామకరణానంతరం, మాధవానంద బాబాజీ తన పేరు కూడా మార్చుకున్నాడు మాధవుడంటేనేమి? కృష్ణుడంటేనేమి? కాబట్టి 'కృష్ణదాసు' అని పేరు పెట్టుకున్నాడు పర్యాయార్థ దృష్టితో పేరు మార్చుకొన్న బాబాజీకి గణిత దృష్టికూడా కలిగింది రెండక్షరాల పేళ్లుగల రాధాకృష్ణులు పరస్పర ప్రియులైతే, నాలుగక్షరాల పేళ్లుగల రాధాదాసి - కృష్ణదాసు లెందుక్కాగూడదూ?

ఒకరాత్రి కృష్ణదాసు, రాధాదాసికి 'మధుర భావసాధన'నుగూర్చి విశదపఱచినాడు 'పురుషులంత కృష్ణులు, స్త్రీలంతా రాధలు, అనే తత్త్వం బోధించి, వైష్ణవుల గుప్తసాధనలన్నీ వర్ణించినాడు వింటూన్న రాధాదాసికి రోమాంచమయింది 'అయ్యో! అంత యోగ్యతకు నే నర్హురాలనా? ఎంత పుణ్యం జేసి పుట్టిందే - అది లభిస్తుందా?' అని అంగలార్చింది

కృష్ణదాసుబాబాజీ ఆమె దుఃఖం చూడలేకపోయినాడు 'రాధాదాసీ! నీవు విచారించవలసిన పనిలేదు నీ యాత్మనూ, శరీరాన్నీ నాకొప్పగించి శరణాగతురాలవు కా! నేను నిన్ను వైకుంఠాని కెత్తుతాను నీకు ముఖ్యంగా ఉండవలసింది ప్రపత్తి - అంటే, భక్తి - అంటే నేను చెప్పినట్టు వినడమేసుమా!'-అంటూ రాధాకృష్ణవిగ్రహాలకు నమస్కరించిన తరువాత, 'వింటావా?' అని అడిగినాడు

'నేను వినకేమి? మీకే నామీద అనుగ్రహం రాకగాని - దయచేసి, తరించే మార్గం చూపండి!' అని జవాబిచ్చింది రాధాదాసి

'ఐతే, యిప్పుడే ప్రారంభిస్తాను ఆధ్యాత్మిక విచారంలో ఆలస్యం బొత్తిగా పనికిరాదు'-అని చెప్పి, అక్కడి విగ్రహాలను ఉయ్యాలమీదినుంచీ క్రిందికి దించినాడు ఆశ్చర్యకుతూహలాది భావకోలాహలంలో మునిగి తేలే రాధాదాసి చూస్తుండగానే, ఉయ్యాలమీద తాను ఆసీనుడైనాడు అతనిలో ఉండిన దాసత్వం పూర్తిగా నిష్క్రమించి, కృష్ణత్వం సంపూర్ణంగా ఆవహించింది


'ఎవరు నేను? రాధా! చెప్పుకో!' - అని శృంగారదృష్టితో అవలోకించినాడు.

రాధాదాసికి సహా దాసిత్వ మంతరించినట్టయింది ఆమె సిగ్గుతో శిరసు వంచి, ఒయ్యారంగా - "మీరు శ్రీకృష్ణభగవానులే! - కాని, నే నెవతెను?" - అని మారుపలికింది

"భేష్! నీ భక్తికి మెచ్చి నే నిక్కడకు వచ్చినాను నీవు రాధవు కదూ? ఏదీ! నాదగ్గరకు రా! - అని బాబాజీ బారసాచి ఆహ్వానించినాడు

కుతూహల మెక్కువైనందున, గునగున నడచి, ఆమె అతని చేతులలో ఆ పిమ్మట ప్రజ్ఞే లేకపోయింది ఏదో ఒక విధమైన అవ్యక్తమాధుర్యం! అపరిమిత సౌఖ్యం! -

'ఎవరు నే?' - నంటే, 'ఎవతెను నే?' ననుకుంటూ, యిద్దరూ ఆనందసాగరంలో తేలి, వైకుంఠానికి నిచ్చెన వేసినారు ★



రామనాధాయ

(18-వ పేజీ తరువాయి)

అని తాళం వేస్తాడు తమ్ముడు రామనాధయ!

ఈ విషయంలోమటుకు, రామనాధాయ రామనాధాయలా గాక లక్షింపతిఅయి కూచున్నాడు!

ఈ అర్డంకు తీర్చుకుందికి రామనాధాయకు ఏదయినా పని కల్పించాలని విశ్వ ప్రయత్నం చేశాను లాభం లేకపోయింది బ్రహ్మాండంపైని రెండు 'ట్యూషను'లు ఏర్పాటు చేశాను ఉదయాన కూరలకు పోయినప్పుడే ఆ రెండు ట్యూషనులు చెప్పేసి ఇంటికి చక్కా వచ్చేస్తున్నాడు

మంచిచిక్కే తెచ్చిపెట్టాడు రామనాధాయ బడివిడిచి వచ్చింతర్వాత యింటి వద్దనే కేమీ తోచకుండా వున్నది ఎక్కడికయినా పోయే అలవాటు మొదట్నుండీ లేదాయన

పరిస్థితు లెలా వున్నా రామనాధాయను పొమ్మనలేకపోయాను ఇంతకూ, రామనాధాయ మా ఇంట వుండటం ఏవిధమయిన ఇతర ఇబ్బందులూ లేవు నాకు కాలక్షేపం కాకుండా వుండటం తప్పిస్తే!- రామనాధాయతో ఈ విషయాన్ని కదిపాను దానికి రామనాధాయ "మీకు కాలక్షేపం అయేందుకు నేను ఏర్పాటులను చేస్తానులెండి" అని భరువసా ఇచ్చాడు

మరునాడు స్కూలునుండి తిరిగి వచ్చింతరువాత జేబులోనుండి 'పేక' తీసి పైన పెట్టాడు "రండి ఆడుకుందాం"—

"మన ఇద్దరమూనా ?"

"ఒక్క పదినిముషాలవరకు మన యిద్దరమూను"

"ఆ తరువాత ?"

"మాస్తారుకదూ !"

ఇద్దరమూ, ఆటకు కూచున్నాం పదినిముషాలన్నా కావడంలేదు ఇంటిప్రక్క గుమాస్తా, సోమసుందరముగారు వచ్చారు మరొక్క రెండు నిముషాల్లోనే ఆ ప్రక్కవీధిలో వుంటూన్న ప్లీడరు, వరాంకుశంగారు వేంచేశారు ఆ తరువాత పురోహితుడు, పాపన్నగారు వచ్చారు వచ్చిన వొక్కరినీ రామనాధాయ నాకు పరిచయంచేసి, ఆదరించి, చాపలు పరిచి వారిని కూచుండబెట్టినాడు మేము ఆట ప్రారంభించినాము రామనాధాయ ఆటలో పాల్గొనలేదు అవసరం వొచ్చినప్పుడు మంచి తీర్థం వగయిరాను ఇచ్చి తిరిగి వెళ్లిపోతున్నాడు

రాత్రి ఎనిమిదిగంటలకు ఆట ముగించాము ఎవరిమానాన వారు వెళ్లిపోయినారు రామనాధాయను పిల్చి అడిగాను వీ రెందుకు వచ్చారని "నిన్నను మీరు చెప్పారు కదూ కాలక్షేపం అవటంలేదని వీరందరూ ప్రతిదినమూ ఒకచోట కూచుని ఆడుతున్న వాళ్లే - మనింటికి ఆహ్వానించాను! మరో చెయ్యికూడ వాళ్లకు కలిసివచ్చింది

రామనాధాయ సంగతి నాకు మహా ఆశ్చర్యం కలిగించింది అతని కలుపుగోరుతనం, ఇతరుల్తో, స్నేహాన్ని అలవర్చుకోవటం నాకో విధమయిన మార్గదర్శకాలయినవి

ప్రతి దినమూ నేను స్కూలునుండి ఇంటికి వచ్చేయగానే చాపలు సిద్ధంగా పరిచి వుంటున్నై ఒక్కొక్కప్పుడు నేను వచ్చేసరికే పురోహితుడుగారు ఓ తెలుగు పేపరు, ఆంధ్రపత్రిక - ప్లీడరుగారు ఓ ఇంగ్లీషు పేపరూ పట్టుకుని వచ్చి మా అరుగుమీద కూచుని ప్రపంచ చరిత్రమీద తర్జనభర్జనలు చేస్తూంటారు

వీరివి రెండూ ఉత్తర దక్షిణ ముఖాలుగా పట్టిపోయే భిన్నమయిన దృక్పథాలు ఒకరు అమెరికా జాతీయతనూ, మరొకరు రష్యను జాతీయతనూ వకాల్తాలు పుచ్చుకుని వాదనలు సాగిస్తారు

పురోహితుడుగారు అనర్గళమయిన తెలుగుభాష, సంస్కృతపద సమ్మేళనతో వాడతారు ప్లీడరుగారు అంత తీవ్రతరంగా మాట్లాడలేరు గాని 'క్రాసింగ్సు' చేస్తూ పోతూంటారు

వారి దృక్పథాలు విదేశాంగ రాజనీతిలో ఎంత భిన్నాకృతి పొందినా అసలు వ్యవహారములో దిగబోయేసరికి ఏకత్వానికి వస్తారు పేకముక్కల్లో గల రాజనీతే అది!

ఏభైరెండు పేకముక్కలూ, ఏభైరెండు రాజ్యాల సమైక్యత అంటారు ప్లీడరు దీనికి ఔనండీ అని పురోహితుడుగారు తాళం వేస్తారు!

రాను, రాను పేకాట ముగించటం రాత్రి పదకొండు పన్నెండూ కావస్తోంది

ఇప్పుడు, యితర్ల ఇళ్లకు వెళ్లటం నాకు అభ్యాసమయ్యింది కూడ స్కూలు విడిచేసింతర్వాత దారిలోగల ప్లీడరుగారింటికి పోయి వారిని ఓ కేక వెయ్యటం - వారుగాని అప్పటికి మా యింటికి వెళ్లకుండా వుంటే - వారి ఇంట ఓ కప్పు కాఫీ సేవించి ఇద్దరమూ కలిసి మా యింటికి రావటం మామూలు కార్యక్రమం యథా తథంగా అమలు జరపటం రాను, రాను చేతులు హెచ్చుతున్నవి నలుగురమల్లా ఆరుగురం, తరువాత ఎనమండుగురమూ, ఆ తరువాత పది, పన్నెండు వరకూ సంఖ్య పెరిగింది అందువల్ల రెండు 'బ్యాచీలు' క్రింద విడిపోయినాము

నాకు స్నేహితులు హెచ్చయినారు ఎన్నడూ ఇదివరకు పొరుగుమనిషింటికయినా పోయి ఎరుగని నాకు ప్రతిదినమూ, ఏదో ఒక స్నేహితుని ఇంటినుండి విందుకు ఆహ్వానము!

ఇంతే కాదు నే నెంతో మంచివాడనని - సత్యహరిశ్చంద్రు డంతటివాడనని చాల గౌరవమయిన పెద్ద మనిషి నని పేరు పడిపోయింది ఏ విందుకయినా మొదటి తాంబూలం నాదే ఇది నాకు మొదట్లో చాల చిన్నతనంగా వుండేద

ఇంతకూ కారణం రామనాధాయ! రామనాధాయ నా గురించి ఇతర్లవద్ద పొగడ్తే దీనికి కారణం మాటల సందర్భ

మేలో ఓనాడు ప్లీడరుగారు "మీ తమ్ముడు రామనాధాయ ఎంత ఉత్తముడండీ అటువంటి తమ్ముడుండటం అదృష్టం మీదే!" అన్నారు

నేను నవ్వేసి ఊరుకున్నాను

"మీ తమ్ముని వయస్సు ముదురుతోంది కదా వివాహం తలపెట్టారా?" అని ప్రశ్నించారు

ఈ ప్రశ్న నన్ను కత్తితో పొడిచినంత పనయ్యింది నాకు రామనాధాయ మొదటి అన్నయ్య సూర్యప్రకాశరావు పంతులు గుర్తుకు వచ్చారు వారు ఇతనికి వివాహం తలపెట్టడం అతని ఇల్లాలు పోవడం!— తిరిగిఅదే పరిస్థితిలో నేనూచిక్కుపడ్డాను

ప్లీడరుగారితో, రామనాధాయ నాకు అసలు తమ్ముడు కాదనీ అసలు విషయాన్ని తెలియచేశాను "పోనివ్వండి దానికేం ఎన్నాళ్లని మీ ఇంట వుంచుకుంటారు బెండకాయ ముదిరినా, బ్రహ్మచారి ముదిరినా మంచిది కాదట ఏదో మీ పాదాలపడ్డ మనిషి ఓ ఇంటివాణ్ని చేసి మీ పూచీ తీర్చుకోండి" అన్నారు

"నాకేమీ తెలియదండీ ఏం చేయటం!" అని నసిగాను

మీకేమీ బాధలేదు మీచేతంట దమ్మిడీ పడకండా నేను ఆ భారం వహిస్తాను" అన్నారు ప్లీడరగారు!

అంతకన్నా ఏంకావాలి నాకు! రామనాధాయ ఓ యింటివాడవుతాడు పోతే సూర్యప్రకాశరావుగారు చేయలేని పని నేను పూర్తిచేశేననే గౌరవం నాకు నిలబడుతుంది!

వారంరోజులు చందాలు వసూలుచేసి అయిదువందల రూపాయిలు జమచేశారు ప్లీడరుగారు వధువు మినహా యేర్పాటులన్నీ జరిగినయ్

పురోహితుడుగారు ఆ పూచీ తనమీద వేసుకుని ఏరోజు కారోజు ఆడపిల్లలు గురించి, మాకు తెలియచేస్తూనే వున్నారు ఏ ఒక్కరూ పిల్లను యిస్తామని ముందుకు రావడంలేదు శాఖాభేదాలు విడిచిపెట్టి బ్రాహ్మణపిల్లవుతే చాలుచేసుకుందికే పురోహితుడుగారి ప్రయత్నాలన్నీనూ

రామనాధాయ పైన మగవాళ్లతో ఎంత చనువుగా తిరుగుతాడో, ఇళ్లల్లో ఆడవాళ్లతో కూడ అంత చనువుగా నేతిరుగుతాడు

అదే అతని మాటకారితనంలో వున్న చమత్కృతి! అందరిని వరుసవరుసన, వావి కలిపించుకుని పేరుపేరున పిలుస్తాడు అతనితో సమానమయిన వయస్సుకలవాళ్లూ అంతకన్న తగుమాత్రం చిన్నవాళ్లూ అతని మరదళ్లు! వయస్సు కాస్త హెచ్చిన వాళ్లు, ఒదినలూ, అక్కయ్యలూను. చిన్నపిల్లలు చెల్లెళ్లు!

ఒకే ఒక కుంటుంబంలో చిన్నపిల్ల అతని చెల్లి వయసొచ్చిన ఆ పిల్ల అక్కయ్య అతని మరదలు

అయినా రామనాధాయగురించి ఎవరూ ఒంచేగాని చెడుగు చెప్పుకోరు

గంటె తిప్పటంలో అతనిది అందవేసిన చెయ్యి అతను చేసిన వంటకాలన్నీ నలభీమపాకాలు! ఎవరింట్లో విందులన్నా రామనాధాయ వెళ్లిపడతాడు కానీ అయినా పుచ్చుకోని వంటబ్రాహ్మడు! ఆ ఇంటో నలుగురైదుగురు ఆడాళ్లనీ తీసుకుని, వారి చేతిసాయంతో పదికుంచాల బియ్యాన్ని ఎడంచేత్తో వారుస్తాడు

పురోహితుడుగారు తనపనిలో కృతకృత్యులయ్యారు ఓ గౌరవకుటుంబంలో, తండ్రి పోయిన ఓ పిల్లను కుదుర్చుకుని వచ్చాడు

రామనాధాయతో ఈ విషయము చెప్పి పిల్లను చూసుకుంటావా అని అడిగాను

రామనాధాయ రెండో తూరి నా పాదాలు పట్టుకున్నాడు మీరు నా అన్నయ్యలే కాదు నా ప్రత్యక్ష దైవస్వరూపులు మీరు కుదిర్చింది నే కాదంటానా అంతా మీ ఇష్టమే! అన్నాడు

వివాహం నిశ్చయమై పోయింది ముహూర్తం నాలుగు రోజుల్లోనే వుంది పెళ్లి ప్రయత్నాలు అంత అట్టహాసంగా లేకపోయినా, ఓమాదిరీగానే జరుగుతున్నవి

ప్లీడరుగారికి ఇద్దరే కుమాళ్లు కూతుళ్లు లేరు అందువల్ల కన్యాదాతగా ఆయన్నే ఒప్పించాము ప్లీడరుగారూ నేను వియ్యంకుళ్లము!

మరునాడు పెళ్లి!

తెల్లవారింది రామనాధాయ కనిపించలేదు! ఎక్కడ చూచినా, విన్నా ఇదే గొడవ! స్టేషనుకు మనుషులను పంపాము పోలీసురిపోర్టు యిచ్చాము అంతు చిక్కలేదు ఉదయం పదిగంటలు కూడ దాటింది ముహూర్తం టైము దాటిపోయింది రామనాధాయ కనిపించలేదు రామనాధాయతోపాటు, పూటకూళ్ల హోటలు వెంకుసుబ్బమ్మగారి పాతికేళ్ల విధవ కుమార్తెకూడ మాయమయ్యింది - పదిహేను తులాల బంగారంతో కూడ!

ప్లీడరు పరాంకుశం పంతులుగారు నా చెవిలో చెప్పారు కద - ఆ క్రితం సాయంత్రం రామనాధాయ మూడువందలు అడిగినాడట తన బట్టలు వగైరాల ఖర్చుకు చందావసూళ్ల సొమ్ములోది తీసి అతని కిచ్చినారట

"ఎంత 'లుచ్ఛా' అండి!"

"ఏమిటి చేస్తాం మనవాడు కనకనా మన పరువు దిగడిందని ఏడిపెందుకు ఎలా వచ్చాడో అలా పోయాడు!" అన్నారు ప్లీడరుగారు

"ఎక్కడకు పోయుంటాడండీ!"

"మరో, మీలాటి, అన్నయ్యను వెతుక్కనేందుకు!"

"ఎక్కడివాడండీ ఈ రామనాధాయ!" అని అడిగాడు పురోహితుడు

"వల్లకాట్లో వాడు!" అని గొణిగారు ప్లీడరు

★

గ్రంథ సమీక్ష

చక్ర [CHAKRA]

ఆంగ్ల త్రైమాసిక పత్రిక

సంపాదకురాలు మార్గరెట్ హార్డీ

Author's and Artists Association, 16, Brandson's Gardens st, Kilpal, Madras 10 వెల 12 అణాలు

ఇది భారతీయ సారస్వత వ్యాసంగం ఆంగ్లభాషాభిమానుల కందించాలనే ఉద్దేశంతో రచయితల పరస్పర సహకారంతో నడుపబడుతున్న ఆంగ్ల సారస్వత పత్రిక

దీనిలో డాక్టర్ పి వి పతి వ్రాసిన *An outline of Film Literature* అనే వ్యాసం ఫిల్ములపై ఆంగ్లంలో బయలుదేరిన సారస్వతంపై సమగ్రమయిన సమీక్ష. *Earl L Denman* వ్రాసిన *A Story of Mountain Philosophy* అనే వ్యాసంలో రచయిత తమ అభిప్రాయం ఇంకా విస్తరిస్తే బాగుండేది శ్రీ భాగేశ్వర శర్మగారు వ్రాసిన *Page from A Sketch Book* లో రచన కొత్తదారులు తొక్కుతూ చాలా హృద్యంగా నడిచింది

ఖండకావ్యాలలో తారా అలీ బేగ్, శ్రీనివాస రాయప్రోల్, పి లాల్ గార్ల రచనలు ప్రశంసనీయంగా ఉన్నాయి ఎల్ యస్ రామామృతం తమిళ భాషనించి అనువదించిన *The offering* అనే కథ ఒక నూత్న ఫణితిలో నడిచింది గాని, కథారచనలో కొంత అస్పష్టత వచ్చింది

పేజీల చివర రామగోపాల్, భాగేశ్వర శర్మగార్ల పుటాంత చిత్రణాలు చక్కగా ఉన్నాయి

క్రౌను సైజులో 28 పేజీలే ఉన్నా, చేతితో తయారుచేసిన కాగితాల పై చక్కగా ముద్రింపబడిన 'చక్ర' సారస్వతాభిమానులందరు తప్పక ఆదరింపవలిసిన ఆంగ్ల పత్రిక

★



"మానసం రా జ పరలక్ష్మి

స్వాతివారి "రూపవతి"

[తెలుగు జానపదచిత్రం]

★

శ్రీడి మాధవరావు

కేవలము కాశీమజిలీలలోని కథలను ఆధారముగా తీసికొని తీయబడిన జానపద చిత్రములవలె కాక స్వాతివారి "రూపవతి' జానపదచిత్ర మయినను, సాంఘిక చిత్రములోని సన్నివేశాలతో కూడియున్నది నూతన నటీనటులతో బ్రహ్మాండమయిన సెట్టింగులు లేకుండా, కొత్తరకపు కథతో చిత్రము ఆకర్షణీయంగా ఉన్నది చిత్రములోని కథలో నాయికా నాయకుల సమాగమమునకు అడ్డుగా మన గ్రామ పంచాయితీల న్యాయశాస్త్రము, బందిపోటు దొంగలు, మొదలగునవి ప్రవేశపెట్టిరి

ఒక గ్రామములో, కోతల సమయంలో, రూపవతి అను పల్లెపడుచు పొలంలో వడిసెలను యివ్వి ఎట్టలను తిరుముతూ ఉంటుంది కమల అనే ఎల్లను బలవంతం చేస్తున్న దుర్మార్గుడొకడు రూపవతి వడిసెలనుండి వచ్చిపడిన రాయి తగిలి మరణిస్తాడు మర్నాడు గ్రామ పంచాయితీలు రూపవతిని హంతకిగా తీర్మానించి, "ప్రాణానికి ప్రాణం ఇదే మా న్యాయశాస్త్రం" అని ఆమెకు ఉరి బిగిస్తారు ఇంతలో బందిపోటుదొంగల హడావిడి విని ఎంచగానే ఎక్కడివారు అక్కడ పారిపోతారు రూపవతిని దొంగల నాయకుడు తరుమబడిస్తుంటే, ఆ దారిని గుఱ్ఱపుబండిలో పోతున్న కుమారవర్మ అను నగల వ్యాపారి ఆమెను కాపాడతాడు కుమారవర్మ వైద్యం తెలిసినవాడు కాబట్టి ఆమె కాలి గాయం నయం చేస్తాడు ఇద్దరూ "నా చేతి మాత్ర వైకుంఠ యాత్ర' అని పరిహాసాలాడుతూ కుమారవర్మ ఇంటికి చేరుతారు ఎవతెనో తెచ్చి ఇంట్లో పెట్టుకున్నాడని గ్రామ పెద్దలు ఆందోళన చేస్తుంటే, వాళ్లు వచ్చేలోగా కుమారవర్మ వివాహసన్నాహాలు పూర్తిచేసి రూపవతిని పరిణయమాడాడు కొన్నాళ్లకు వ్యాపార నిమిత్తం కుమార్ ఆర్యాపురం బయలుదేరుతాడు అక్కడ మహారాజు గారి దర్శనం చేస్తాడు రాకుమార్తె హేమ ప్రథమ దర్శనములోనే కుమార్‌ను ప్రేమించి, నగలు బాగాలేవని చెప్పి అతనిని పంపివేసి, తిరిగి అంతఃపురానికి పిలిపించి తన ప్రేమను వెల్లడిస్తుంది కుమార్ తాను వివాహితుడని, భార్యకు ద్రోహం చేయలేనని చెప్పి వెళ్లిపోతాడు ఎట్లాగయినా కుమార్‌ని వశం చేసుకోవాలని హేమ కుమార్ దగరకు పురుషవేషంలో వెళ్ళి, చంద్రహారం చూపుతూ "దానితో ఏ స్త్రీనయినా జయించవచ్చు నీ భార్యనయినా లొంగదీస్తా"నంటూ" సవాల్ చేస్తుంది హేమ సాధారణ స్త్రీవేషంలో రూపవతి దగరకు పోయి తనను భర్త వదిలివేశాడని చెప్పి ఆమె ఇంటిలో ఆశ్రయము పొందుతుంది కుమార్ నౌకరును రూపవతిని మోసగించి కుమార్ రూపవతికి ఇచ్చిన ఉంగరమును తస్కరిస్తుంది హేమ తిరిగి పురుష వేషంలో వచ్చి ఉంగరమును నిదర్శనముగా చూపి, రూప తనతో చెప్పిన వివరాలను (కుమార్ రూపల ప్రణయరహస్యాలను) చెప్పుతుంది ఆమె మాటలు నమ్మి కుమార్ "స్త్రీ జాతిని నమ్మకూడదని' తీర్మానించుకుంటాడు ఆనంద్ అను స్నేహితునితో కలిసి వేశ్యాలోలుడవుతాడు గ్రామజనులు భర్త వదిలివేశాడని, రూపను వెలివేయగానే, రూప కుమార్‌ని వెతుక్కుంటూ బయలుదేరుతుంది త్రోవలో ఒక పసిపిల్లను చేరదీస్తుంది పసిపిల్లతో సహా ఆమె భర్తను ఒక వేశ్యాగృహంలో కలిసికొని నిరాకరింపబడుతుంది గతిలేక రూపవతి పసిపిల్లతో ఒక గ్రామం చేరుకుంటుంది ఆ ఊళ్లో పిల్లలను ఎత్తుకుపోతారనే భ్రమ ఉంది రూప పసిపిల్ల తనది కాదని చెప్పడంతో వారు ఆమె దొంగని భ్రమించి, ఆమె కంటిలో జిల్లేడుపాలు పోసి గ్రుడ్డిదానిని చేస్తారు రూపవతి పసిపిల్లతో తన గృహం చేరుతుంది అక్కడ రాకుమార్తె హేమకు మతి భ్రమిస్తుంది కుమార్ ఒక వైద్యునితో కలిసి ఆమెను కలుసుకుంటాడు ఆమె తాను చేసిన మోసం



పాంచోలీవారి 'నగీనా'లో నూతన్



ఫిల్మిస్తాన్‌వారి 'సాజన్' లో ఒక సన్నివేశం

చెప్పకుండ రూప "నిర్దోషి" అని తెలియగానే తిరిగి స్వగృహము చేరకుని రూపను కలిసికొని ఆమె కళ్ళను బాగుచేస్తాడు రూప, కుమార్‌ల కలయికతో చిత్రం ముగించబడుతుంది

చిత్రంలో కథ సాధారణముగాను క్రొత్తదిగాను ఉన్నది సంభాషణలు పాటలు వ్రాసిన శర్మగారు చిత్రానికి జీవంపోసినారు భారతీయస్త్రీల సంప్రదాయాలు హాస్యసంభాషణలు చాల బాగున్నవి కొన్ని పాటలలోని సాహిత్యము బాగుగా ఉన్నది కాని "నిర్దోషి" అన్న పదము ఉపయోగించుట ఇప్పుడు చిత్రములలో ఎక్కువగా నున్నది "తెలుసుకోవోయి తాయమేదో, 'నాడి చూడగలరా" పాటలను చాల బాగా వ్రాసినారు

చిత్రంలో ప్రభాకరరావుగారి దర్శకత్వము బాగుగా యున్నది కొన్ని సన్నివేశములను చాల అద్భుతముగా సృష్టించిరి జానపదచిత్రమయినను చూచుటకు ఒక సాంఘిక చిత్రమువలె నున్నది హేమ పాత్ర చిత్రములో సరిగా లేదు చిత్రము ఆఖరున కుమార్ పశ్చాత్తాపపడి తిరిగి రూపవతిని కలిసికొనటను చూపుటకు చాలా అడుగులు వృథా అగుటయేకాక విసుగు పుట్టించును కుమార్ భార్యను కలిసికొనుటకు నిశ్చయించుట కుమార్ పాత్రకు సహజముగానే యున్నది కాని ఇంత ఆలస్యము చేయుట బాగుగాలేదు కాని క్రొత్త నటులను సరిగా వినియోగించికొనినందులకు ఆయనను అభినందించవలసినదే

చిత్రములో అద్భుతముగా నటించినది బాలసరస్వతి ఆమె ముఖము సరిగా లేకపోయినను ఆ లోటు ఆమె నటనద్వారా తీర్చినది ప్రతి సన్నివేశములోను మిగిలిన నటీనటులను మించిపోయినది కుమార్‌గా నటించిన స్వామి క్రొత్త గనుక నటన మామూలుగానే యున్నది మొదటి శృంగార సన్నివేశములలో కన్న ఆఖరు సన్నివేశములలో అతని పాత్ర అద్భుతముగా యున్నది సూర్యప్రభ పురుషవేషములో బాగుగా యున్నది శివరావు పాత్ర చాల అసహ్యముగాను విసుగు కలిగించునట్లుగాను ఉన్నది కాని చిన్న పాత్రలు వారి పాత్రలు సరిగా నటించిరి

కళ నాట్యము గురించి ప్రత్యేకముగా చెప్పవలసినదేమియు లేదు కాని సుబ్బరామన్ గారిసంగీతముచిత్రమునకుఆయువుపట్టు హిందీ ట్యూనులను అనుకరించినట్లు తోచును "చిన్నారి బొజ్జాయి", [illegible]లసినదే "తెలుసుకోవోయి" పాటలలోని సంగీతము చాల బాగున్నది బ్యాక్‌గ్రౌండు మ్యూజిక్ బాగున్నది

సౌండ్ రికార్డింగ్ ఎడిటింగ్ మామూలుగానే యున్నవి గాని రెండుమూడు పాటలు సరిగా రికార్డుకాలేదు శ్రీధర్ ఛాయాగ్రహణము చాలా అద్భుతముగా నున్నది ముఖ్యముగా కుమార్ రూపవతి అవుట్‌డోర్‌లలో ఫొటోగ్రఫీ స్పష్టముగాను క్రొత్త విధానంగాను ఉన్నది

స్వల్పమయిన ఖర్చుతోను నూతన నటీనటులతోను, స్వల్పకాలములోనే రూపవతి వంటి వినోదకరమయిన చిత్రమును తీసినందుకు ప్రభాకరరావుగారిని అభినందించ ★

మేజిస్ట్రేటు: ఏమయ్యా, ఈ మనిషి నీవస్తువులు దొంగిలించాడంటున్నావుగదా వీటిలో ఏదన్నా పోల్చగలవా?

"ఇదుగోనండీ, నా చేతిరుమాలు ఈమూల బీ అన్న అక్షరం గుర్తు చూడండి"

"అదికూడా ఒక గుర్తేనాఏమిటి? నా జేబులో ఉన్న రుమాలు మీదకూడా బీ అన్న అక్షరం గుర్తుంది"

"చిత్తం, నావి రెండురుమాళ్లు పోయాయండి"

కుండపెంకులు

(1 వ పేజీ తరువాయి)

మాట అటుంచగా అదివరకటినించే నాలో ఉంటున్న భయం ఎక్కువైంది పోనీ ఏ సంగతి అయినా కనుక్కుందామంటే నాకు శకుంతల ఒంటరిగా కనిపించడం కూడా మానేసింది భరించలేనా అనిపించింది

నాకు డాబాకింది హాల్లో పక్క వేశారు చుట్టూ ఎవ్వరూ లేరు వాళ్లంతా వంటంటి అవతల వరాండాలో పడుకున్నారు నాకు నిద్రపట్టటం లేదు మనసంతా ఏవో గంభీరమైన ఆలోచనల్తో నిండివుంది శకుంతల నన్నెందుకు నిర్లక్ష్యం చేస్తూంది? ఒకవేళ వాళ్ళ పిన్నికూతుళ్ళు ఉండడం మూలాన్ని సిగ్గుపడుతూందేమో? - అలా అయివుండదు నెల రోజులకిందట ఒకసారి శకుంతలకోసం వొచ్చిన వాళ్లు మరి రాలేదని నమ్మక మేమిటి? వొచ్చే, శకుంతలని చేసుకోడాని కిష్టపడే వెళ్లిపోయివుంటారు అదయిన తర్వాత మరి నాతో మాట్లాడడం, అసలు నాకు ఒంటరిగా కనిపించడం తప్పుగా! అందుచేత రాలేదేమో!

లేకపోతే నిజంగా నామీద అభిమానమే ఉండీ, ఎవరూ కొత్తవాళ్ళు కొత్త సంగతుల్ని పుట్టించకుండా వుంటే తాను ఇప్పుడెందుకు ఇక్కడికి రాకూడదు? వొచ్చి క్షమించాలి నా ఈమధ్య ప్రవర్తనికి, అని ఎందుకు చెప్పకోకూడదు?

నిజంగా శకుంతలే నాకు కాకుండా పోతే ఏమౌతుంది? పెళ్లి చేసుకోవడం మానేస్తానా? మానెయ్యలిస్తారా? అది లాభంలేదు ఎవతెనో తెచ్చి అంటగడతారు అప్పుడు జీవితం దుర్భరమౌతుంది

ఇలా మిథ్యలోపడి మనస్థైర్యాన్ని పోగొట్టుకున్నాను మొదట అంతా, తరవాత ఏం జరుగుతుందీ అనే ఆలోచన నన్ను ఎక్కువగా ఆక్రమించుకున్నది అదే చాలసేపున్న కలత పెట్టింది అంగులో పడి రేపు ఏమిచెయ్యడం అనే విషయంగూర్చి అసలు ఆలోచించడం మానివేశాను

కాని అందుకు కూడా చోట్లు రాకపోలేదు ఉదయాన్నే లేవకుండా పడుకుంటే అత్త లేపినా, కాఫీ యిచ్చేది శకుంతలే అవుతుంది ఎందుకనంటే ఆవిడ వంటింట్లో ఉండాలి గాబట్ట కాని ఇప్పుడు ఆవిడ చెల్లెలికూతుళ్లు వచ్చారుగా మరి! వాళ్లలో ఒకరిచేత పంపనూవచ్చు లేదా అంటే వాళ్ల నేపాయ్యిదగ్గిరుంచి తనే తీసుకరానూవచ్చు ఒకవేళ నాకు అదృష్ట మనేది కాస్తనా్న ఉంటే శకుంతలే తీసుకురావచ్చు. అప్పుడయినా ఏమయినా మాట్లాడవచ్చు అయితే అప్పుడు మరి సరదాకి చోటివ్వక సంగతి అటో ఇటో తేల్చుకోవాలి

ఎప్పుడు నిద్రపట్టిందో నాకు తెలీదు కాని తెలివొచ్చేసరికి అత్త తలుపు తీసి బిందెతో నీళ్లు వీధిలో పెడుతోంది చీకటి ఇంకా పూర్తిగా పోలేదు లేవగానే కూచున్నాను

'ఏం, మీరు కదుకుతున్నారేం?' అన్నాను

'అఁ-? -ఏం లేదు దాసీది ఇవాళ రానని చెప్పకుంది అందుకని'

'నేను వెళ్తున్నానండి'

'అప్పుడేనా కాఫీ తాగి వెళ్లరాదూ?'

'అక్కర్లేదండీ, పోవాలి'

'రాత్రి భూషణం కూడా వొచ్చాడు - ఏం మించిపోయింది-ఎనిమిదయ్యేక వెళుదువుగాని ఉండరాదూ?'

'భూషణం ఒచ్చాడూ?'

'అవును రాత్రి రెండు గంటల పేసింజర్లో వొచ్చాడు అప్పుడు నిన్ను లేపడమెందుకని ఊరుకున్నాం'

'పోన్లెండి పొద్దుట ఎనిమిదింటికి వొస్తే వొస్తాను చెప్పండి భూషణంతో'

'అలాగే నాయినా'

'కోపమొచ్చి వెళ్లిపోయారని కూడా తిరిగిమాస్తునా చెప్తాను' అంది వెనకనించి ఓ గొంతుక శకుంతల!

ఆశ్చర్యంలో మునిగి తేలాను 'కోపమెందుకు?' అన్నాను ఎలాగో

'ను వ్వెప్పుడు లేచావే?' అంది అత్త

'ఇప్పుడే లేచేను వీధి తలుపు తీసున్నట్టుం టేను, ఏమిటో అని ఇటొచ్చేను'

'పోన్లే శకుంతలా, లోపల పళ్లుతోం పుల్ల ఒకట తెచ్చి ఇద్దూ, తోముకుంటూ పోతాను' అన్నాను

శకుంతల వెళ్లింది వెనకనే నేనూ మాట్లాడకండా వెళ్లాను వంటింటిదగ్గిర కిటికీలో బుట్టలోవున్న పుల్లల్లో ఒకటి తీసి ఇస్తూ 'ఇదుగో' అంది శకుంతల

'నిజంగానే నీ మీద కోపమొచ్చింది' అన్నాను

'మరేం చేస్తాం? తమకోపం వస్తే? భగ్గున భస్మంచేయండి ఇంకా చూస్తారేం?'

'అంత కోపమూవొచ్చింది చెప్పకేం?'

'అబ్బోయి! ఏమిటి బాబూ మా తప్పు? కాస్త చెప్పండీ, దిద్దుకుంటాం!' అంది శకుంతల నవ్వు మాటలోనే కనపడ్డది

'ఈమూరు విడిచిపెట్టి సరిగ్గా మూణ్ణెల్లయింతరవాత గదా మళ్లా వొచ్చాను! నాతో ఒక్కమాట మాట్లాడిన పాపాన పోయావూ?'

"మీతో మాట్లాడ్డం పాపమని ఎవరన్నారు?"

'ఇలా హంసపాదలు పెడితే ఒళ్లు మండుతుంది'

శకుంతల విరగబడి నవ్వింది, 'మిమ్మల్ని ఏమిటనాలో తెలీం లేదు మీ అంత వెర్రి నె నెక్కడా చూళ్లేగు'

'నేనంటేనే నీకు వెర్రి వెకిలీ నవ్వులూను'

అలా అని యివతలి కొచ్చేశాను

'వెళ్తానత్తా భూషణంతో ఎనిమిగింటికల్లా వొస్తానని చెప్పండి ఎక్కడికీ వెళ్ళొద్దనండి" అని రోడ్డుమీద అగుగు పెట్టాను 'అలాగే నాయనా' అన్న ఆవిడ మాట విని సాగాను

దార్లో నా సంతోషం - ఇంతా అంతా కాదు మళ్లా యిన్నాళ్లకి నాతో శకుంతల నవ్వుతూ మాట్లాడింది కొత్తశకుంతల కాదు కాని ఏమిటో గూరాన్ని ంచొచ్చి కలుసుకున్నగాని ఫలితమేమో కొత్తదనమే తట్టంది పైగా ఈ మూడు రోజులబట్టే మరేదో కొత్తవుత్సాహం కనపడుతోంది ఒక్కసారిగా రాత్రి పట్టుకున్న భయాలన్నీ వొదిలాయి

ఎనిమిదిగంటలకి తప్పకుండా రావాలి భూషణం కూడా వున్నాడా, పేకాట వేస్తే వెయ్యావచ్చు శకుంతల కూడా ఆడవచ్చు నాలుగోపార్టీ వాళ్లపిన్ని కూతురెవరో ఉండవచ్చు

* * *

మహా నవమినాటివరకూ రోజంటే మామూలు రోజు కాకుండా ఏదో ప్రత్యేకత వున్నట్టు గడిచిపోయాయి ప్రతీ సాయింకాలమూ అడవాళ్లూ హడావిడీ పగలుకూడా ఈ హడావిడి ఏంతగ్గలేగు శకుంతల రోజుకొక రీతిగా శుభ్రంగా తయారవుతూ, లోపల ఉన్న అందమంతా చిమ్మినట్టు చేసుకుంది నాకు పగలూ రాత్రీ ఆ సుందరరూపం కళ్లకు కట్టినట్టయి ఎంతో సుఖప్రదమైన ఆలోచనలు కలిగేవి నేను మిథ్యతో రాజీపడి ఏమో పోగొట్టుకుంటే అది నా తప్పా గాదు దాన్ని నేను నష్టం కింద జమాకట్టను ఎందుకనంటే గాలిమేడలు కట్టడంలో కూడా ఒక సంతోషాన్ని చూశాను నేను గాలిమేడలు కట్టడంలో ఒక అఖండమైన భావ దిగ్విజయం ఉంది శరీరానికి కాని మనసుకి కాని విజయం కలిగితే నాకు సంతోషమే

నవమినాడు వెంకటేశ్వర్లుమామయ్య

కూతుర్నీ అల్లుణ్ణీ తీసుకువచ్చాడు రాత్రి వస్తున్నామని ముందే టెలిగ్రామివ్వడంవల్ల అత్త కూతురూఅల్లుళ్ళ కోసమయితే నేం, పండగ ప్రాధాన్యంవల్లనయితే నేం – రెండు నమ్మకమైన పిండివంటలు చేసింది నే నక్కడ భోజనం చేయకపోయినా వాళ్లు చేస్తున్నప్పుడు పక్కనే ఉన్నాను. సంభాషణల్లో ఎంతో మాధుర్యం దొర్లింది తిరిగి వచ్చేసే టప్పుడు వెంకటేశ్వర్లు మామయ్యను ఆయన అల్లుడు నన్ను గురించి అడగటమూ, మామయ్య నన్ను 'వీడు మా అమ్మాయి ఫయాన్సు అంతా వాళ్ల ఇండి ఎమ్మ వాలిటేయే' అని చెప్పి బుజం తట్టే సరికి ఎంతో హాయి కలిగింది జీవితంలో ఇంతకన్న మధురమైన ఘట్టాలు రేపు ఉన్నాయని తెలియగానే వాటికోసం ఎంతో ఆశ, ఏమిటో తృప్తి పొందాను అప్పుడే తిరిగి, పునాది వేసిన నా శకుంతలతో వివాహంపై నమ్మకానికి సిమెంటు గోడ లేచింది ఎంత పెద్ద సౌధమో ఎన్ని గదులలో ఏరకపు సౌందర్యమో నాకే అప్పుడు తెలీదు

* * * *

దశమినాడు ఉదయాన్నే మా యింటి ముంగు జట్కా ఆగింది వెంకటేశ్వర్లు మామయ్య అల్లుడూ సరస్వతి, వాళ్ల చిన్న కూతుర్లిద్దరు, నాగభూషణమూ దిగారు నేను వీధిగదిలోంచి చూసి సావిట్లోకొచ్చి తలుపులు తీశాను నోటంట మాటమాత్రం రాలేదు

"ఏమిరా!" అన్నాడు వెంకటేశ్వర్లు మామయ్య అధికారంగా

"ఏం లేదు"

"ఉన్నారా, మీ అమ్మావాళ్లూ?"

లోపలికి ఒక్కొక్కరే వచ్చారు

"అత్తా యివాళ మాయింటికి భోజనానికి!" అంటూ సరస్వతి లోపలికొస్తూ, "అయ్యో అదెప్పుడు?" అంది దిగులుగా, నవ్వుతూ

"పొద్దుటే నమ్మా –" అంది అమ్మ

"సరిగ్గా పండుగపూటే వేళయిందీ అమ్మా?" అని లోపలికి వెళ్లింది సరస్వతి వెనకాలే ఆడపిల్ల లిద్దరూ వెళ్లారు

"ఇవాళ మీరూ పిల్లలూ మాయింటికి భోజనానికి!" అన్నాడు వెంకటేశ్వర్లు మామయ్య కూచుంటూ

అమ్మ నవ్వింది "మీదయ!" అంది

"తప్పకుండా రావాలి ఈ నియోగ్యం పనికిరాదు ఏమిరోయి బాబూ! బోధపడ్డాదా?" అన్నాడు మామయ్య మళ్ళీ

"మీ యింటో భోజనం మే మెన్నడూ ఎరగమా ఏమిటి?" అన్నది అమ్మ

"ఎప్పుడూ ఎరిగినదానికీ దీనికీ భేదం వుంది ఇవాళ పండగ మా ఆనవాయితీ ప్రకారం బోలెడుంది అంచేత ముఖ్యులు మీరుగాబట్టి ముందుగుండా మీ యింటి కొచ్చాం"

అమ్మ మళ్ళా ఓ పెదనవ్వు నవ్వింది "సరే బాగానే వుంది అదుగో మీ కాబోయే అల్లుడు – వాణ్ణి తీసుకుపోండి" అంది

"వాడెలాగా మా యింటివాడే ఇవాళ గాదు, పదేళ్లబట్టీ వాడు మావాడే వాడు రావడం లెక్కగాదు – మీరు రావాలి"

"మాస్తానే అడుగుతారేం అన్నగారూ!"

"దానికేం, ఫరవాలేదు!"

'అబ్బె, నేను రాలేను సుమండీ – కావలిస్తే పిల్లల్ని పంపిస్తాను"

"ఏరీ, వాళ్లందరూ ఏరీ, దాంకున్నట్టు– ఒసే లక్ష్మి, సూర్యకాంతమూ, బాబ్జీ, రండర్రా యిలా, అందరూను! దాంకున్నారా యేమి టందరూను?" అని కేక పెట్టాడు మామయ్య

సరస్వతీ, వాళ్ల చిన్నకూతుర్లూ, ఆ వెనక మా చెల్లెళ్లిద్దరూ తమ్ముడూ వొచ్చారు

"ఎక్కడున్నార్రా మీరంతా?" అన్నాడు మామయ్య

"ఇక్కడే" అని నవక్క చూపించింది సూర్యకాంతం

"రాంగానే మీ అత్తతో మాట్లాడకుండా అటు వెళిపోయావేమే నువ్వూ?– నిన్నే సరస్వతీ!"

"మాట్లాడేన్నాన్నా!"

"ఏం మాట్లాడావు? నువ్వెప్పుడొచ్చావో చెప్పావా ఆవిడకి?"

"చిన్న సాయంత్రంట మావాడు చెప్పాడు"

"సరి ఈ గూఢచారిళ్లెర్రా ఇక్కడున్నాడూ? అయినా వాడికి తెలీనివి కొన్ని వుంటాయి తెలిసినవి కొన్ని వుంటాయి కొత్త మంచీ చెడ్డా మాట్లాడాలి గాని అటు పోవాలా?"

"దానికేం తెలుస్తుంది ఇంకా పిల్లేగద!" అంది అమ్మ

"ఆఁ, పిల్ల! ఇంకా ఎప్పుడు తెలుస్తాయి?"

"బాగుంది" అంది అమ్మ

"ఒసే పిల్లలూ, లక్ష్మి, సూర్యకాంతం, ఒరే బాబూ, బాబ్జీ, మీ రన్నలుసరూ రావాలి భోజనానికి మీ అమ్మగారు రానంటున్నారు – ఆవిణ్ణికూడా తీసుకు రావాలి ఇవాళ విజయదశమి – గొప్ప పండుగ, తెలుసునా?"

"అవును" అన్నాడు బాబ్జీ

"ఆఁ అంచేత మీ అమ్మగారూ, మీరూ అందరూ రావాలి"

"చచ్చేను" అంది అమ్మ

"ఇంతట్లోనే?" అన్నాడు మామయ్య

"వాళ్లకి బొట్లు పెట్టావే?" అన్నాడు సరస్వతి భర్త

"పెట్టాను నాపిలు పక్కడే అయింది"

"ఒరే అబ్బాయిలూ, మళ్ళా చెప్తున్నాను మీకు బొట్లు పెట్టం – పోనీ అమ్మాయీ వాళ్లిద్దరికీకూడా పెట్టవే! లేకపోతే రారో యేమిటోను!"

సరస్వతి నా వేపు చూచి నవ్వింది నేనూ నవ్వాను అందరూ నవ్వారు

"వీళ్ళని చూశారా అమ్మా, మా మరదలుగారి పిల్లలు, రెండో అమ్మాయీ మూడో అమ్మాయినూ ఈమాటుకి వీళ్లని సొంతంగా మీ కోడలు ఉత్తరంరాసి తెప్పించుకుంది మరి ఇతను మా అల్లుడు ఆది నా కూతురూ మనవడున్నూ" అన్నాడు వెంకటేశ్వర్లు మామయ్య నవ్వి

'అంటే? ఓహోహో, బావుంది మంచి అదృష్టమే ఇంకేం, నేతిమీద రొట్టె రొట్టెమీద నెయ్యున్నూ!' అంది అమ్మ

నా కర్థమైంది కానట్టే వుండిపోయాను ఒక్క నిమిషం నిశ్శబ్దంగా గడిచింది

'పదండమ్మా యింక! ఇంకా సోమనాథం గారిల్లూ కృష్ణమూర్తిపంతులుగారిల్లూ చాలా దూరం పోవాలి" అన్నాడు మామయ్య

'అప్పుడేనా? కూచోండి, కాఫీ తాగి వెళుదురు గాని!' అంది లక్ష్మి

'తాగే వొచ్చాం ఇంకా అరగంటైనా కాలేదు'

'వాళ్లింటికెళ్తే ఇప్పుడే తాగొచ్చారన్నా ఊరుకోరు ఇవాళ నేనూ ఊరుకోను తాగవలసిందే'

'అలాగేలే' అని లేచాడు మామయ్య

అందరూ వెళ్లేందుకు ప్రయత్నంచేశారు

'నువ్వు మాతో రారా బాబూ, పనుంది'

'ఎందుకూ?' అన్నాను

'పనుంది పద అమ్మా, వీణ్ణి తీసికెళతాం'

'ఁ, మీ యిష్టం!'

అందరూ 'వెళ్తా'నని శ్యాలో చెప్పారు నేను సైకిలు తీసుకు వీధిలోకొచ్చేలోగా అందరూ జట్కాలో ఎక్కి కూచున్నారు అప్పుడు సాగిపోయాం

* * *

భోజనానికి మా యింట్లోంచి నే

నొక్కకన్నే వచ్చాను అమ్మ నేను రెండో సారి ఇంటికెళ్లేసరికి వాళ్లెవర్నీ పంపించను; నువ్వు కావలిస్తే వెళ్లిరా — అని చెప్పేసింది వెంకటేశ్వర్లు మామయ్య మిత్రులెవరో, వాళ్లు ఒకళ్లు ఊళ్లో లేరుట, మరొకళ్లు పండక్కి తమ అల్లుడూ కూతురూ పిల్లలూ నిండుగా ఉన్నందువల్ల నే అభ్యంతరం ఏదో చెప్పరావటం మానుకున్నారు మొత్తానికి నాకు తెలియని పరాయివాళ్లెవరూ లేరు, నన్ను బాగా తెలిసిన మా వాళ్లూ లేరు

పొద్దుట్నించీ గొప్ప ఉత్సాహంగా వుంది అతిసన్నిహితంగా మర్యాదలూ మంచిమాటలూ ఇంటిదగ్గిర అయినాయి ఎలవడాలు అయి ఇంటికి తిరిగొచ్చేక మగాళ్లం పలుగురం పేకాట వేశాం కాని పని బద్ధకం కలిగీ పనిలో అవసరంలేని ఆడవాళ్లు మా చుట్టూనే ఉన్నారు శకుంతల మామయ్యదగ్గిర కూచుంది అంటే నా పార్టీ అన్నమాట ఒకరికొకరం భరోసా యిచ్చుకుంటూ, గెలిచినప్పుడు సంతోషిస్తూ ఓడినప్పుడు కలిసి విచారిస్తూ అన్నిరకాల భావాలూ పంచుకున్నాం జీవితమంటే ఇలాగే ఉండాలికదా జీవితాంతం వరకూ ఇలాగే ఉండుగాక, అని ఆశించి తృప్తి పడ్డాను

భోజనాలకూ్కడా కూటం అంతా విడఖంగా అలాగే కూచున్నాం ఒక్క ముగ్గురు పెద ఆడవాళ్లు — అత్త సరస్వతి, వాళ్లెన్నిగారి పెదకూతురు సీతమ్మను, వాళ్లు తప్ప మిగిలినవాళ్లందరం కూచున్నాం భూషణం నా పక్కని కూచున్నాడు వొచ్చిన పదార్థాన్నల్లా 'ఇదుగో ఇక్కడ' అంటూ చెయ్యి నా విస్తట్లోకి చూపించడం దాంతో నానుంచో మావరిసుంచో ఒక నవ్వొచ్చే మాట పడడం అంతా గొల్లున నవ్వుకోడం ఇక్కడ నవ్వవలసిన తగత్యం లేకపోయినా లోపల అందరూ సరదాగా ఉన్నారు గాబట్టి అతి చిన్న హాస్యానికి కూడా అందరూ నవ్వేయడం పరిపాటి అయింది మొత్తంమీద పన్నెండింటికి కూచున్నవాళ్లం పూర్తిగా లేచేసరికి పావు తక్కువ వొంటిగంట అయింది

భోజనాలయ్యాక అందరం గంభీరమైన మాటల్లో పడ్డాం ఇందులో ఆడవాళ్లు లేరు ఆయాసంగా వుండి మామయ్య వాలు కుర్చీలోను, అల్లుడు మంచంమీద పరుపుకి చేరబడి సగం పడుకునీ భూషణం అరుగు మీదా నేను ఆ పక్కనున్న టేబిలు మీదా ఉన్నాం ఈ మాటలు మమ్మల్ని గురించే — చాలవరకు అప్పుడప్పుడు రాజకీయాల గురించీ సినిమాల గురించీ ఇంకా కొన్ని వింతవిషయాల గురించీ మాట్లాడక పోలేదు కాని చాలవరకూ మా గురించే ఇందులో చదువు గురించి నన్నూ, పెళ్లి గురించి భూషణాన్నీ, ఉద్యోగం గురించి వాళ్లి బావగార్నీ మిగతా ముగ్గురం అడిగాం, తెలుసుకున్నాం — కాసేపు నిశ్శబ్దంగా ఉన్న తరవాత మామయ్యా అల్లుడూ పలిస్తే పలకలేదు నిద్రపోయారని నిశ్చయించుకుని మేం అక్కణ్ణించి ఇంకో చోటికి పోయాం

వంటింటి అవతల వరండాలో అత్త మంచం వేసుకుని తలవాల్చింది శకుంతల కిందన ఉల్లిపాయలు ఒలుస్తోంది మేం వెళ్లేసరికి అత్త లేచి 'ఏమిటో! దీ నొక్కర్తి వల్లా ఏమిటౌతుంది? అన్నది కిందికి దిగి గదిలోకి వెళ్లి పొయ్యి అంటించి 'ఒసే శకుంతలా నా మానగదిలో కెళ్లి శనగపిండి డబ్బా, నేతిజాడీ పట్టుకురా' అంది

శకు తల లేచింది వెళ్తోంది

'ఏమిటండోయి మధ్యాన్నం ఫలహారాలు?' అన్నాను మంచంమీద కూచుని, పడుకుంటూ

భూషణం పక్కని కూచున్నాడు

'ఏం కావాలి నీకు?'

'నా కొక్కవల్సిని వెలా వొస్తాయి? మీ రిచ్చినవే పుచ్చుకుంటాం' అన్నాన కించిత్ సార్థకంగా నవ్వి

'మేమిచ్చినవి పుచ్చుకునేటంత నెమ్మదస్తులా నాయనా, అల్లుళ్ళు? వాళ్ళదే పైచెయ్యంటారు' అంది అత్త నవ్వుతూ

'ఇంతకీ ఏం చేస్తున్నారు? శనగపిండీ నెయ్యీ ఉల్లిపాయలూ చూస్తే పకోడీల్లా కనపడుతోంది కాని నేత్తో వేసుతే మామయ్య ఎప్పటంతా అమ్మకోవాల్సొస్తుందేమో!'

'అక్కర్లేదురా బాబూ నీ నేతిపకోడీల్ని నిన్నూ మింగినంత ఉందక్కడ' అన్నాడు నాగభూషణం

'అయితే మేం అదృష్టవంతులమే'

'మీకేం నాయినా, బంగారుపిచ్చుకలు!'

'శకుంతల వచ్చింది డబ్బా, జాడీ కిందపెట్టి 'ఊఁ' అంది

'మాడూ ఆ పంచదార పళ్ళెం కాస్త చీమలు పట్టినట్టుంది డాబామీదికి పట్టికెళ్ళి ఉంచు, ఎండ వేసేసరికి తయారౌతుంది'

'ఆఁ యిప్పుడు తెలిసింది ఏంచేస్తున్నారో!'

'ఏం చేస్తున్నాం?' అంది శకుంతల

'మైసూరుపాకు'

'కమలా ఈ పంచదార కాస్త ఎండలో పెట్టిరావే డాబామీద!' అంది శకుంతల అప్పుడే వొస్తున్న వాళ్ళ పిన్ని నాలుగో కూతురుతో

'అదుగో! నీకు నేన్చెప్తే మళ్ళింకో వాళ్ళకి చెప్తావ్రా? ఏమిటా పెంకితనం? ఇంత బద్ధకమైతే ఎలా పనికొస్తావ్రా?' అంది అత్త శకుంతల లేమీ మాట్లాడలేదు కమల పంచదార పట్టుకుని డాబావేపు వెళ్ళింది


'పిల్లలంతా చాలా మంచివాళ్లనుమా బాబూ! ఒక్కళ్ళకీ అతిశయం అన్నది లేదు వాళ్లమ్మమాత్రం? అంతా యింతా ఓర్పుగాదు' అన్నది అత్త

'పిళ్ళమ్మగారు మీ చెల్లెలంటారా, చూస్తే మీ సరస్వతికన్న వాళ్ళ సీతమ్మ పెద్దదిలా కనిపిస్తుంది!' అన్నాను

'నాకన్నా పిళ్ళమ్మ ఏణ్ణర్థమే చిన్న అదీగాక సరస్వతికన్నా ముందు పిల్ల పుట్టిపోయింది నాయనా!'

'ఓహో అలాగా!'

వివాహము



వరుడు

చి వేలూరి లక్ష్మీనరసింహ వెంకట్రామయ్య

(శ్రీ వేలూరి వెంకట్రామయ్యగారి పౌత్రుడు శ్రీ పూర్ణ సత్యనారాయణమూర్తిగారి జ్యేష్ఠపుత్రుడు)

వధువు

చి సౌ వేంకట నాగ ఆదిలక్ష్మీ కామేశ్వరి

(శ్రీ సోమిన కామేశ్వరరావుగారి దౌహిత్రి పురాణం శ్రీరామచంద్రమూర్తిగారి కుమార్తె)

వీరి వివాహము 1951 జూన్ 22వ తేదీ రాత్రి గం 2 28 లకు రాజమండ్రిలో జరిగెను

'అత్త లోపలికి శనగపిండి తెయ్యా పట్టుకుపోతూ' ఈ ఉల్లిపాయలు ఒలవడం అవగానే కత్తిపీట తెచ్చి చెక్కు తరగాలి చెయ్యగలవా?' అంది శకుంతలతో

'చెయ్యగలనమ్మ! అంత చాదస్తం దేనికి? పదిహేను రోట్లు చెప్పావు' అంది శకుంతల

'జీవితం జీవించగలిగినవాడికి ఎంతో సుఖంగా ఎళిపోతుందిసుమా!' అన్నాను లోపలి తృప్తి, తెచ్చుకున్న డంబమూ నన్నలా మాట్లాడించాయి

'ఏమో! నాకుమాత్రం దుర్భరంగా ఉంది' అన్నాడు భూషణం

'నువ్వప్పుడూ నిర్వేదంతో ఉండి వేదాంతం చెప్పే పెద్దమనిషివే!' అన్నాను

'వేదాంతం కాకపోతే మరేముంది రా, నిన్న ఉన్నది ఇవాళ లేకపోతేను! ఇలాంటి సంతోషసమయంలో అది ఉంటే ఎంత శోభాకరంగా ఉండును!' అన్నాడు భూషణం

'ఇదిగాకపోతే ఇంకో వంద శుభ సమయాలొస్తాయి పెద్దపండుగలోగా నీకు మళ్లా పెళ్లి చెయ్యకపోతామా, మేమందరం కలిసి!' అన్నాను

'నేను మరి పెళ్లాడదల్చుకోలేదులే' అని ఇంగ్లీషులో చెప్పాడు, వాళ్ళమ్మకి అర్థమైపోతుందని భయం వల్లనా అనిపించింది

శకుంతల అదోలా చూసింది

'విన్నారాండీ అత్తా?' అన్నాను.

'ఒరే-చెప్పొద్దు'

'ఏమిటి నాయనా?'

'భూషణం మరి పెళ్ళిచేసుకోట్ట!'

అత్త నవ్వింది 'అందరూ అలా అన్నవాళ్ళే నాయనా, మొదట్లో!' అంది

'బాగా చెప్పారు! కాని నే నెప్పుడూ అలా అన్లేదుసుమండీ!'

"నువ్వా అన్నావు చిన్నతనంలో జ్ఞాపకం తెచ్చుకో' అన్నాడు భూషణం

'చిన్నప్పుడంటే లెఖ్ఖేమిటి?'

'చిన్నప్పుడన్నవే లెఖ్ఖ' అంది శకుంతల

'నీదయ! నువ్వే అలా అంటే ఇంకేం చెప్పనూ?' అన్నాను

'చిన్నప్పుడో యెప్పుడో అసలన లేదని నువ్వన్నావు ఎప్పుడో ఓసారైనా అన్నావని రుజువుచేశాను' అన్నాడు భూషణం ముగ్గురం నవ్వుకున్నాం

కాసేపు గడిచేసరికి శకుంతల ఉల్లిపాయలు ఒలవడం అయింది 'అమ్మ, అయిందే!' అంది

"అయిందా? అయితే కుంపటి ఇలా తీసుకురా, నిప్పు వేస్తాను అంది మీద నూని పెట్టి నువ్వు ఉల్లిపాయల్ని చాకు పెట్టి తరగాలి ఈలోగా నూని మరుగుతూంటుంది పిండిలో ఉల్లిచెక్కుపోసి కలిపి వేసేగువుగాని ఏం? చెయ్యగలవా లేకపోతే సీతమ్మనో సరస్వతినో పిలవమన్నావా?'

'అక్కర్లేదమ్మ - చేస్తాను' అని లేచింది శకుంతల

'ప్రతీమాటూ వాళ్లే చేస్తే మరి ఇది నేర్చుకోవడమెలాగ?' అన్నాడు భూషణం

'అది కాదు తగలడతాయో ఏమిటో అని'

'ఎలాగా మొదటిమాటూ రెండోమాటూ తగలడాలి!' అన్నాను

'ఒకళ్లిద్దర్ని చంపితేనే గాని డాక్టరు కానట్టు' అన్నాడు భూషణం

శకుంతల బొగ్గుల కొట్లోంచి బొగ్గుల్ని పోసి కుంపటిని వంటింట్లోకి తెచ్చింది 'ఆ డాబామీద పంచదారతే ఈపాటికి చీమలు పోయుంటాయి!' అంది అత్త శకుంతల డాబావేపు వెళ్లింది

భూషణం లేచి వంటింటి దగ్గిరికెళ్లి 'అమ్మ నాకు ముందర కాఫీ కావాలే!' అన్నాడు

"ఎలా అవుతుంది నాయినా, పొయ్యిమీద మైసూరుపాకు అవాలి కుంపటమీద పకోడీలు కావాలి ఇంకెక్కడ చెయ్యమంటావు? నీకు ఓపికవుంటే వ్వువ్వు వెలిగించుకో లేదూ అంటే హోటేలు కెళ్లి తాగిరా'

'ఆలస్యమైపోతుందమ్మ!'

'మరి నేను మాత్రం ఏం చెయ్యగల్ను? ఇక్కడయినా సిద్ధంగా లేదుగద! నీళ్లు మరగబెట్టాలి ఈలోగా నువ్వు వెళ్లే రాగలవు'

'సైకిలుంది వెళ్లిరారా! అన్నాను

వాడు మొహం కడుక్కుందికని కాబోలు, పెరట్లోకి వెళ్లాడు

శకుంతల పంచదారపళ్లెం కుడిచేత్తో పట్టుకొని ఎడం చెయ్యి ఊపుకుంటూ వొస్తూంది నాదగ్గరకి రాగానే ఆ ఖాళీగా వున్న చెయ్యి పట్టుకున్నాను

'ఊఁహుఁ!' అంది. కోపమూ కాదు సిగ్గూ కాదు

పళ్లెంలో రెండో చెయ్యి పెట్టి కొస్త తీసుకుని దాని చెయ్యి వొదిలేశాను శకుంతల 'అబ్బబ్బా - మరీ చిన్నతనంగా వుందే!' అని వెళ్లిపోయింది

'ఏమిటే?' అంది అత

'పంచదార తెస్తుంటేనూ, తీసుకుంటున్నారు!'

'ఎందుకూ?'

'తిండానికి!'

'పోనీ తీసుకోనీ, తినడానికే గద!' ఇదుగో కుంపటి నిప్పయింది వేగం కానీ నూని మరిగేలోగా ఉల్లిపాయలు చెక్కు తరగాలి'

'నూని దేంతో పెట్టమన్నావు? మాకుడు పొయ్యెక్కింది!'

'చిన్నమూకుడదుగోతే, యిత్తడిదీ!'

'నూని నే నెయ్యను మూకుట్లో'

'మరేం తఖరా లేదు వేసీ'

గుసగుసల్లో నాకు వినిపించకుండా ఏమిటో అంది శకుంతల

'ఛీ మరీ యింత భయం భక్తి లేకుండా పోతోందేం?' అంది అత్త

'ఉత్తినే సరదాకన్నాను పోనీ నువ్వేసేయ్'

'ఏమంటుంది?' అన్నాను గది దగ్గరకొచ్చి

'నూని నీచేత వేయించమంటుంది!'

'ఏం, నే నలాంటివాణ్ణనకుందా?' అన్నాను

భూషణం వచ్చాడు

'పదరా బాబూ, కాఫీతాగి వొద్దాం!'

'నేను కూడా యెందుకు నువ్వెళ్లి రారా!'

'ఒక్కణ్ణీ వెళ్ళలేకే! పద మరేం భయం వాలేదులే మొహం కడుక్కుంటావా?'

'అక్కర్లేదు పద!' (ఇంకావుంది)

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

(7-వ పేజీ తరువాయి)

వేశాడు "ఇక్కడే" అని తనలో గొణుక్కున్నాడు "ఈ చెట్లు కిందనే గొయ్యి తవ్వబడింది అదే తోట వెనకద్వారం ఈ మూలనే లోపెట్టున్నాయి ఆపైన పడకగది అంతా సులువుగా జ్ఞాపకం ఉంటుంది

తరవాత మాంట్ క్రిస్టో తోటంతా చుట్టివచ్చాడు ఆపైన ఇంటిలోకి వెళ్లి చూశాడు తరవాత వీధిద్వారంగుండా వెళ్లి బగ్గీలో కూర్చున్నాడు బర్టుక్సియో అక్కడ సిద్ధంగా ఉన్నాడు బగ్గీ పారిస్ నగరానికి దారితీసింది

శాంప్ ఎలిషీలో ఇంటికి వెళ్లి మాంట్ క్రిస్టో చిరకాల పరిచయమున్నట్లు ఇల్లు నలుమూలలూ పరిశీలించాడు ఏ గది సెందుకు ఏర్పాటు చెయ్యాలో గుమాస్తాకి వివరంగా చెప్పాడు జేబులోనున్న గడియారం తీసి ఆలీతో ఇలా అన్నాడు: "ఇప్పుడు పదకొండున్నరయింది ఇంక హైదీ వచ్చే వేళయింది కాదూ? ఫ్రెంచి పరిచారకుల్ని కుదిర్చావా?"

ఆలీ స్వయంగా ఏర్పాటుచేసిన మూడు గదులవైపు చేతితో చూపాడు అక్కడ తెరచాటున గదులున్నాయని కనిపెట్టడానికి వీలులేనివిధంగా అంతా అమర్చబడింది ఆలీ మూడు వేళ్లు చూపి కణత కొన్చి తలవొంచి కళ్లు మూసుకున్నాడు

"ఓహో! అర్థమయిందిలే పడకగదిలో ముగ్గురు పరిచారికలున్నారా? ప్రయాణంవల్ల హైదీ చాలా హైరానుపడి ఉంటుంది రాగానే ఆమె విశ్రాంతి తీసుకుంటుంది ఆమె గ్రీక్ పరిచారికల్ని ఇక్కడి పరిచారికలతో మాట్లాడవద్దని చెప్పు"

★

"విధి అంటే మనం ప్రతిఘటించనిదే" —జస్టిస్ బ్రాండీస్

* * *

"మనం దేన్నైతే చూసి నవ్వుతామో అదే అన్నిటికన్నా బాగా మన నైజాన్ని వ్యక్తపరుస్తుంది" —గేథే.

డైరీ

([illegible]-వ పేజీ తరువాయి)

—రైల్వే సమ్మె చేస్తామని బెదిరిస్తున్న అఖిలభారత రైల్వే కార్మిక ఫెడరేషన్ యొక్క ప్రస్తుతనాయకులు రైల్వే కార్మికులను రాజకీయ ప్రయోజనాలకోసం ఉపయోగించుకుంటున్నారని భారత కార్మిక మంత్రి జగ్జీవన్‌రాం ఆరోపించారు

—ఇండియా పాకిస్థానుల కాశ్మీర్ వివాద విషయంలో మధ్యవర్తిత్వం నెరపడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు ఆస్ట్రేలియా ప్రధాని రాబర్టు మెంజీస్ పండిట్ నెహ్రూకు లేఖవ్రాశారు

భారత ప్రధాని నెహ్రూ పంపిన లేఖ అసంతృప్తిగా ఉన్నట్లు పరిగణిస్తూ పాకిస్థాన్ ప్రభుత్వం న్యూఢిల్లీకి సమాధానం పంపింది యీ పరిస్థితిని చర్చించేందుకు కరాచీకి రావలసిందని నెహ్రూకు ఆహ్వానం కూడా పంపబడింది

—జీతాలు ఎక్కువ చేయబడినందుకు సమ్మెచేస్తున్న కటక్ విద్యార్థులకు, మిలిటరీ పోలీసులకు ఘర్షణ జరిగి 151 మంది గాయపడ్డారు నగరమంతటా ఘర్షణ వ్యాపించి సాయంత్రం ఆరుగంటలదాకా తగ్గలేదు

—ఈజిప్టు కోస్తా జలాలకు సంబంధించి వంతెవరకూ ఇస్రాయిల్‌ను దిగ్బంధించడానిక ఈజిప్టు కధికారం ఉందనీ, అయితే 'ఎంపైర్ రోచ్' నౌక విషయంలో జరిగిన ఆలస్యం చింతించదగినదేనని ఈజిప్టు బ్రిటన్‌కు తెలియజేసింది

—టెహరాన్‌లోని ఆంగ్లో-ఇరానియన్ కంపెనీ ముఖ్యుడు రిచర్డ్ సెడ్డాన్ పర్షియాను విడిచిపోవాలని పర్షియన్ పోలీసులు ఉత్తర్వు చేశారు ఈచర్యను గూర్చి తమకేమీ తెలియదని పర్షియన్ విదేశాంగశాఖ బ్రిటిష్ ఆక్షేపణలకు సమాధానమిచ్చింది

—స్పెయిన్ పట్ల అమెరికా వైఖరి కొంతవరకూ మారిందని ట్రూమన్ ప్రకటించాడు

—జనరల్ ఫ్రాంకో క్రొత్త స్పానిష్ మంత్రివర్గాన్ని స్థాపించాడు ఉత్తర అట్లాంటిక్ దేశాలతో స్నేహసంబంధాలేర్పరచుకొనే సందర్భంలోనే ఈ మార్పు జరిగి ఉండవచ్చునని అభిజ్ఞులభావన

—పర్షియాను 24 గంటల్లో వదలిపోవలసిందని మరి ఇద్దరు ఆంగ్లో-ఇరానియన్ కంపెనీ ఉద్యోగులకు ఆజ్ఞ లివ్వబడినవి

—మత ప్రాతిపదికపై ఏర్పడే రాజకీయ పక్షాలు రద్దయిపోవాలని, లేకుంటే మనం అభివృద్ధిని సాధించలేమనీ మద్రాసు గవర్నరు కర్నూలులో ఉద్బోధించారు.

శుక్రవారం, జూలై 20 •

—జోర్డన్ రాజు అబ్దుల్లాను పాత జెరూసలెంలో ఒక అరబ్ హత్య చేశాడు జోర్డన్ అంతటా 'అసాధారణ పరిస్థితి' ఏర్పడినట్లు ప్రకటింపబడింది

—జపానీస్ సంధి ఒప్పందపు ముసాయిదాపై రష్యన్ అభిప్రాయము తెలుపవలసిందని, సెప్టెంబరులో శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగే జపాన్ సంధి సమావేశానికి హాజరు కావలసిందని కోరుతూ బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలు సోవియెట్ ప్రభుత్వానికి సందేశం పంపాయి

—ఆస్ట్రేలియా ప్రధాని మెంజీస్ తను మధ్యవర్తిత్వం నెరపగలనని చేసిన సూచనను నెహ్రూ తిరస్కరించారు ఇండియాకు పాకిస్థాన్‌పై దురాక్రమణ వాంఛ లేదని, అందువల్ల ఇప్పుడు ఆస్ట్రేలియా చేయగలిగిందేమీ లేదని ఆయన అన్నారు

—కిద్వాయ్ రాజీనామా పైవ్యాఖ్యానిస్తూ, భారత ప్రధాని నెహ్రూ ప్రస్తుత క్లిష్టపరిస్థితుల్లో కాంగ్రెసువాదులు ఏకమై పనిచేయాలేగాని, వ్యక్తిగత అభిప్రాయభేదాలమూలంగా దేశాన్ని బలహీన పరచరాదని ఉద్బోధించారు

—నిజమైన శాంతిఏర్పడేదాకా ఐక్యరాజ్య సేనలు కొరియాలోనే ఉండాలని, విదేశసైన్యాలను కొరియానుండి ఉపసంహరించాలని కమ్యూనిస్టులు చేసిన ప్రతిపాదనను తామంగీకరించేది లేదని అమెరికా విదేశాంగమంత్రి ఎచిసన్ స్పష్టంచేశారు

—స్పానిష్ రైల్వేల అభివృద్ధికోసం అమెరికన్ ఎగుమతి దిగుమతి బ్యాంకి స్పెయినుకు 75 కోట్ల డాలర్ల ఋణమిచ్చింది దీనితో ఈ ఏడాది స్పెయినుకివ్వబడిన ఋణం 305 కోట్ల డాలర్లయింది

—దూరప్రాచ్య యుద్ధంలో పాల్గొన్న దేశాలన్నీ శాన్‌ఫ్రాన్సిస్కోలో సెప్టెంబరు 4వ తేదీన జరిగే జపానీస్ సంధి సమావేశానికి రావలసిందని అమెరికా ఆహ్వానం పంపింది రష్యాకు ఆహ్వానం వెళ్లిందిగాని చైనాకు వెళ్లలేదు

—తమ ప్రజాపార్టీ అధికారంలోకివస్తే వ్యవసాయదారులకు గాని, పారిశ్రామిక కార్మిక, మాధ్యమిక వర్గాలలో ఎవరికిగాని అన్యాయం చెయ్యమని, ముందు జరగవలసింది ప్రభుత్వంలో మనుషులమార్పేగాని సంస్కరణలు కావనీ ప్రజాపార్టీనాయకుడు కృపలానీ చెప్పారు

—మద్రాసు మంత్రివర్గంలో ఆంధ్రుల స్థానాలు భర్తీ చేసే విషయమై అ భా కాం. కార్యదర్శి కళావెంకట్రావుగారితో నీలం సంజీవరెడ్డి, కల్లూరి చంద్రమౌళిగార్లు సంప్రదించారు ఖాళీలు భర్తీచేసే విషయమై ఆంధ్ర, తమిళనాయకులకు ఏకాభిప్రాయం కుదిరిందని తెలిసింది

—మలయాలో ప్రముఖ దౌర్జన్యవాదియని చెప్పబడే రాజగోపాల్ అనే భారతీయుని మలయన్ పోలీసులు చంపివేశారు

—సకాలవర్షాభావం వల్ల ఆంధ్రప్రాంతంలో పంటలు తృప్తికరంగా లేవని రాష్ట్ర ఆహారమంత్రి గోష్ విక్టోరియా చెప్పారు

శనివారం, జూలై 1 •

—నెహ్రూ కోరిమీదట తంతి తపాలాలమంత్రి కిద్వాయ్, ర[illegible]శాఖ స్టేట్ మంత్రి అజిత ప్రసా[illegible]న్ గార్లు కేంద్రప్రభుత్వాని[illegible] రాజీనామాలు ఉపసంహరించుకున్నారు

—రైల్వే కార్మిక[illegible] పరిష్కారము చేయటానికి తిరిగి సంప్రదింపులు జరిపేందుకై రైల్వే మంత్రి గోపాలస్వామి అయ్యంగార్ అ భా రైల్వే కార్మిక ఫెడరేషన్ ప్రతినిధులను ఆహ్వానించారు

—ఐక్యరాజ్య "యుద్ధవిరమణ" ప్రతినిధులు జనరల్ రిడ్జివేతో కేసాంగ్ చర్చలను గూర్చి మాట్లాడేందుకై టోక్యోవచ్చారు

—అట్లాంటిక్ రక్షణలో జర్మనీ నిర్వహించే పాత్రను గూర్చి వాషింగ్టన్‌లో బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు చర్చించాలని అమెరికా చేసిన ప్రతిపాదనను బ్రిటన్ అంగీకరించింది

—పెట్రోలు తగాదాను పరిష్కరించే ఉద్దేశ్యంతో ట్రూమన్ ప్రతినిధి హారిమన్ పర్షియన్ పెట్రోలు సంఘం వారికి వరసగా కొన్ని ప్రతిపాదనలు చేశారు

—పాకిస్థాన్‌పై ఇండియాకు దురాక్రమణ వాంఛ ఉన్నట్లు తనకు నమ్మకం లేదని అరబ్ లీగ్ కార్యదర్శి అజ్జంపాషా చెప్పారు

—జోర్డన్ రాజు హత్యచేయబడినందుకు భారతాధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ గారు జోర్డన్ రీజెంటయిన ప్రిన్స్ఎమిర్ తలాల్‌కు సాను[illegible] సందేశం పంపారు

—కటక్‌లో అల్లరు తగ్గి యథాస్థితి నెలకొన్న విద్యార్థులసమ్మె ఇంకా సాగుతూనే వుంది జూలై 23వ తేదీనుండి హైస్కూళ్ళను వారంరోజుల పాటు మూసివేయవలసిందని ఒరిస్సాప్రభుత్వం ఉత్తర్వుచేసింది ★

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St Madras



RAJA SNOW
RAJA HAIR OIL
RAJA Kasturi Soap
RAJA MANYAM & CO
రాజా
స్నో, హేర్ఆయిల్
కస్తూరిసోపు, హేర్ ఫిక్సర్
Use RAJA Face Powder & RAJA TOOTH Paste
RAJA (TRADE MARK)
AGARBATHI
2 TOLAS
MANUFACTURERS:
MANYAM & CO.,
BANGALORE.3.